PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 248 | విజయవాడ, శనివారం 13 ఏప్రిల్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 13 April 2024 | Rs



లక్నోకు ఢిల్లీ ఝలక్

- ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం
- కుల్దీప్‌కు మూడు వికెట్లు

8



కార్మికోద్యమ నేత నీలిమ మైత్రా కన్నుమూత

- సిఐటియు సంతాపం

10

భళా..బాలికా!

- ఇంటర్ ఫలితాల్లో హవా
- మొదటి స్థానంలో కృష్ణా జిల్లా

మే 24 నుంచి సప్లిమెంటరీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో వారిదే హవా! ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి సౌరబ్ గౌర్ తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో శుక్రవారం ఇంటర్ ఫలితాలు విడుదల చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో బాలికలు 71శాతం, ద్వితీయ సంవత్సరంలో 81శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సుల మొదటి సంవత్సరంలో 70శాతం, ద్వితీయ సంవత్సరంలో 80శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. జనరల్ విభాగంలో బాలురు మొదటి సంవత్సరంలో 64శాతం, ద్వితీయ సంవత్సరంలో 75శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ విభాగం ప్రథమ సంవత్సరంలో 47శాతం, ద్వితీయ సంవత్సరంలో 59శాతం మంది ఉత్తీర్ణులయారు. మొదటి సంవత్సరం పరీక్షలు 4,61,273 మంది రాయగా 3,10,875 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలు 3,93,757మంది రాయగా 3,10,875 మంది పాస్ అయ్యారు. ఒకేషనల్ కోర్సుల్లో మొదటి సంవత్సరం 38,483 మంది పరీక్షకు హాజరయితే 23,181(60శాతం) మంది అర్హత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 32,339 మందిలో 23,000(71శాతం) మంది పాస్ అయ్యారు. ప్రథమ సంవత్సరంలో 84శాతం, ద్వితీయ సంవత్సరంలో 90శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం నిలిచింది. మొదటి సంవత్సరంలో 81 శాతంతో, ద్వితీయ సంవత్సరంలో 87శాతంతో గుంటూరు జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. 48శాతంతో మొదటి సంవత్సరంలో అల్లూరి సీతరామరాజు జిల్లా, 63శాతంతో ద్వితీయ సంవత్సరంలో చిత్తూరు జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ఫలితాలను resultsbie.ap.gov.in వెబ్‌సైట్‌లో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు పొందుపరిచారు.



ఫలితాలు విడుదల చేస్తున్న సౌరబ్ గౌర్

మే 24 నుంచి సప్లమెంటరీ

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాలను మే 24వ తేది నుంచి నిర్వహిస్తామని కార్యదర్శి సౌరబ్ గౌర వెల్లడించారు. రోజుకు రెండు పూటల పరీక్ష ఉంటుందని, జూన్ 1వ తేది వరకు సప్లమెంటరీ జరుగుతాయని చెప్పారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటలకు వరకు ఉంటాయని చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 1 నుంచి 4వ తేది వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్ష ఫీజును ఈ నెల 18 నుంచి 24వ తేది లోపు విద్యార్థులు చెల్లించాలని చెప్పారు. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్లకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24వ తేదివరకు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు.

జనరల్ విద్యార్థులు

సంవత్సరం	హాజరైన వారు	ఉత్తీర్ణత సాధించిన వారు	శాతం
మొదటి	4,61,273	3,10,875	67
ద్వితీయ	3,93,757	3,06,528	78

వొకేషనల్ విద్యార్థులు

సంవత్సరం	హాజరైన వారు	ఉత్తీర్ణత సాధించిన వారు	శాతం
మొదటి	38,483	23,181	60
ద్వితీయ	32,339	23,000	71

నేటి నుంచి పలుచోట్ల జల్లులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. శనివారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. యానాంలో దిగు ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయని, దీని ప్రభావంతో రాయలసీమ జిల్లాలో ఈ నెల 13, 14 తేదీల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనుండగా, దక్షిణ కోస్తాలో శని, ఆదివారాల్లో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

57 మండలాల్లో వడగాడ్పులు

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం 57 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ఏపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ నెల 14న 9 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, మరో 111 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 13న వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళం జిల్లా 15, విజయనగరం 16, పార్వతీపురం మన్యం 10, అల్లూరి సీతారామరాజు 1, అనకాపల్లి 3, కాకినాడ 5, తూర్పుగోదావరి 6, విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నట్లు సంస్థ పేర్కొంది. శుక్రవారం విజయనగరం జిల్లా జామిలో 41.2, నంద్యాల జిల్లా చాగలమర్రిలో 40.8, కోనసీమ జిల్లా అయినవిల్లి, వైఎస్ఆర్ జిల్లా ఖాజీపేట, అన్నమయ్య జిల్లా పెద్ద మండ్యంలో 40.5, తిరుపతి జిల్లా రేణిగుంటలో 40.1, కర్నూలు జిల్లా కామవరంలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సంస్థ సూచించింది.

సిపిఎం, కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు

ఒక ఎంపీ సీటుతో పాటు ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో సిపిఎం పోటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో సిపిఎం-కాంగ్రెస్ పార్టీల సీట్ల సర్దుబాటు కుదిరింది. సర్దుబాటులో భాగంగా ఒక పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో సిపిఎం పోటీ చేయబోతోంది. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం ఆన్‌లైన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హాజరయ్యారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి, దాని మిత్రపక్షాలైన టిడిపి. జనసేనలను, బిజెపికి కొమ్ముకాస్తున్న నిరంకుశ వైసిపిని ఓడించడానికి ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చేసుకుని ఉమ్మడిగా పోటీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ గతంలోనే నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆ మేరకు సిపిఐ, కాంగ్రెస్ పార్టీలతో జరిగిన ఒప్పందం ప్రకారం ఒక పార్లమెంటు, ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 'రాష్ట్రంలో ప్రధానమైన రెండు శిబిరాలు బిజెపికి లొంగిపోయిన విషయాన్ని ప్రకటనలో గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో 'ప్రధానమైన ఆ రాజకీయ కర్తవ్య నిర్వహణలో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా సర్దుబాటు చేసుకుని పోవల్సిన ఆవశ్యకత ఏర్పడింది. గతంలో సిపిఎం పది అసెంబ్లీ స్థానాలు ప్రకటించినప్పటికీ రాజకీయ ఆవశ్యకత రీత్యా కాంగ్రెస్‌తో ఒప్పందం చేసుకోవటం జరిగింది.' అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం శ్రేణులు ఇండియా వేదిక పార్టీలైన సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రజానీకం ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సీట్ల సర్దుబాటుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఇదే విధమైన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని స్థానాల్లో ఇండియా వేదిక గెలుపే లక్ష్యంగా సీట్ల సర్దుబాటు జరిగిందని ఆ ప్రకటనలో తెలిపారు.

సిపిఎం స్థానాలు

పార్లమెంట్
1. అరకు

అసెంబ్లీ స్థానాలు
1. రంపచోడవరం
2. కురుపాం
3. గాజువాక
4. విజయవాడ సెంట్రల్
5. గన్నవరం
6. మంగళగిరి
7. నెల్లూరు టౌన్
8. పాణ్యం



వేంపల్లెలో మాట్లాడుతున్న షర్మిల

సొంత చిన్నాన్నకే న్యాయం చేయనివారు

ప్రజలకు ఏం న్యాయం చేస్తారు?

- వివేక హంతకులను కాపాడుతున్న సిఎం జగన్
- బస్సుయాత్రలో వైఎస్ షర్మిల

2

తెలంగాణకు 8.5, ఆంధ్రప్రదేశ్‌కు 5.5 టిఎంసిలు

- నాగార్జున సాగర్ నుంచి నీటి కేటాయింపులు
- కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్‌లో అందుబాటులో ఉన్న జలాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా బోర్డు పంపకాలు చేసింది. నాగార్జున సాగర్ జలాశయంలో 500 అడుగులపైన ఉన్న 14 టిఎంసిలలో తెలంగాణకు 8.5, ఆంధ్రప్రదేశ్‌కు 5.5 టిఎంసిల నీటిని కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ కేటాయించింది. కెఆర్ఎంబి సభ్య కార్యదర్శి డిఎం రాయిపురే నేతృత్వంలో శుక్రవారం హైదరాబాద్ జలసౌధలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఇఎన్‌సి అనిల్ కుమార్, ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి, పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తాగునీటి సమస్య, కృష్ణా జలాల కేటాయింపులు, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ప్రస్తుత అవసరాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు 45, తెలంగాణకు 35 టిఎంసిలు కేటాయించగా.. అందులో తమకు మరో ఐదు టిఎంసిల మిగులు ఉందని, తెలంగాణ అదనంగా ఏడు టిఎంసిలు వినియోగించుకుందని ఆంధ్రప్రదేశ్ ఇఎన్‌సి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సాగర్ నుంచి వెంటనే తమకు ఐదు టిఎంసిల నీరు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ మొత్తాన్నే వినియోగించుకుంది, అంతా లెక్కలోకి రాలేదని తెలంగాణ ఇఎన్‌సి అనిల్ పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి ఎలాంటి అవసరాలకైనా ఆంధ్రప్రదేశ్ నీరు తీసుకోకుండా చూడాలని ఆయన కోరారు. హైదరాబాద్‌తో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎక్కువ శాతం ప్రజలు తాగునీటి కోసం సాగర్‌పై ఆధారపడ్డారనివివరించారు. హైదరాబాద్ జనాభాను పరిగణనలోకి తీసుకొని తాగునీటి కోసం ఎక్కువ మొత్తం కేటాయించాలని కోరారు. దీంతో నాగార్జునసాగర్‌లో 500 అడుగులపైన ఉన్న 14 టిఎంసిల నీటిని రెండు రాష్ట్రాలకు కేటాయిస్తూ త్రిసభ్య కమిటీ నిర్ణయం ప్రకటించింది. మే మాసంలో మరోమారు సమావేశమై తాజా పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కెఆర్ఎంబి సభ్య కార్యదర్శి డిఎం రాయిపురే తెలిపారు.





తమిళనాడులోని పాళయంకుట్టిలో శుక్రవారం నిర్వహించిన మొదటి ఎన్నికల సభకు అశేషంగా తరలివచ్చిన ప్రజానీకం, అభివాదం చేస్తున్న స్టాలిన్, రాహుల్

ఇది సైద్ధాంతిక పోరాటం!

- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, బహుళత్వ పరిరక్షణే లక్ష్యం
- తమిళనాడు ఎన్నికల సభలో రాహుల్ గాంధీ

తిరునల్వేలి : భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, బహుళత్వాన్ని పరిరక్షించేందుకు ఇండియా బ్లాక్, బిజెపి మధ్య జరిగే సైద్ధాంతిక పోరాటమే ఈసారి లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ పోరులో ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడులోని పాళయంకుట్టిలో శుక్రవారం నిర్వహించిన మొదటి ఎన్నికల సభలో రాహుల్ ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఇండియా బ్లాక్ పోరాడుతోందని, బిజెపి కూటమి, ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలకు మద్దతునిస్తోందన్నారు. వివిధ భాషలు, సంస్కృతులతో వైవిధ్యభరితమైన దేశంగా భారత్‌ను ఇండియా బ్లాక్ భావిస్తుంటే, బిజెపి మాత్రం ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే నేత అన్న నినాదాన్ని ప్రచారం చేస్తోందన్నారు. ఇండియా బ్లాక్‌కు సంబంధించి అందరూ సమానమేనన్నారు. దానికోసమే సైద్ధాంతిక పోరాటం కొనసాగుతోందన్నారు.

ఈ తరహాలోనే, తమిళ భాషపై, తమిళ సంస్కృతిపై, వారి ఆచారాలు, సాంప్రదాయాలపై నిరంతరంగా దాడులు జరుగుతున్నాయన్నారు. తమిళం, బెంగాలీ, ఇలా అన్ని భారతీయ భాషలు కలిస్తేనే మన భారతదేశమన్నారు. మన ఆచారాలు, సంస్కృతులు, సాంప్రదాయాలు, చరిత్ర అన్నీ పవిత్రమైనవేనన్నారు.

కేవలం 21మంది భారతీయులకు 16లక్షల కోట్ల రుణాలు ఇచ్చారని, వాటన్నింటినీ ప్రధాని మోడీ సంతోషంగా రద్దు చేసేశారని రాహుల్ విమర్శించారు. దేశ రైతాంగానికి ఇచ్చిన పంట రుణాలను మాఫీ చేయడానికి

మిగతా 2లో

పేదరికం లేని రాష్ట్రంగా నిలుపుతా

- అభివృద్ధి పథంలో నడిపిస్తా!
- విధ్వంస పాలన కావాలా?
- అభివృద్ధితో కూడిన పాలన కావాలా? : చంద్రబాబు

ప్రజాశక్తి- కొల్లూరు, రేపల్లి (బాపట్ల జిల్లా)

తమ కూటమి అధికారంలోకొస్తే పేదరికంలేని రాష్ట్రంగా నిలుపుతానని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో విధ్వంస పాలన కావాలో, అభివృద్ధితో కూడిన పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాల్సి సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపిని ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం డిఎస్‌సిపైనే పెడతానని హామీ ఇచ్చారు. ఆదర్శ డ్రైవర్‌గా మారి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతానని, ఈ ఏప్రిల్ నుంచే రూ.4 వేలు పింఛను అమలు చేస్తామని అన్నారు. ప్రజాగళంలో భాగంగా శుక్రవారం ఆయన బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు, రేపల్లె నియోజకవర్గాల్లో జరిగిన ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. వైసిపిలో కూడా కొందరు మంచివారు ఉన్నారని, రాష్ట్రాభివృద్ధి కోసం వారు టిడిపిలోకి వస్తున్నారని అన్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ పెడుతున్న ఒక్కొక్క సభకు రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నారని, 1,500 ఆర్‌టిసి బస్సులు వాడుతున్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలస్ వదిలి బయటకు రాని జగన్ మరోమారు పరదాల చాటు నుంచి బయటకు వచ్చారని, ఈసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. రైతులు కరువు, తుపానులతో నష్టపోయారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాలువల్లో పూడికలు తీయక పంటలు నీట మునిగి రైతులు నష్టాల పాలయ్యారని, రైతుల నుంచి ధాన్యం కొనే దిక్కు లేదని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ద్వారా సాగు నీరందించామని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న చంద్రబాబు

వైసిపి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచిందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు 2020కి పూర్తి కావలసి ఉండగా, దాన్ని వరదలో ముంచిందని అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా మారిందని, దీనిపై గడిచిన ఐదేళ్లలో ఒకసారి కూడా ప్రభుత్వం సమీక్షించలేదని విమర్శించారు. టిడిపి బాపట్ల పార్లమెంటు అభ్యర్థి కష్ణప్రసాద్ పనితీరు తాను వ్యక్తిగతంగా చూశానని, తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొమ్మిదేళ్లుగా ఐపిఎస్ అధికారిగా తన దగ్గర పని చేశారని, మంచి వ్యక్తిని, నీతి, నిజాయితీగా బతికి పదిమందికీ ఉపయోగపడ్డారని వివరించారు. వైసిపి పాలనలో అన్ని తరగతుల ప్రజలూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనివిమర్శించారు. ప్రభుత్వోద్యోగులు రోడ్డెక్కారని, అంగన్‌వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు హామీలను అమలు చేయాలని ఆందోళన చేపట్టారని, ప్రభుత్వ చేతగాని పాలనకు ఇది నిదర్శమని అన్నారు. జగన్ పాలనలో వివిధ తరగతుల ప్రజలు ఎంతో అణచివేతకు గురయ్యారని, ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎంతో విసుగు చెందారని విమర్శించారు. అన్ని తరగతుల ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందనడానికి ప్రజాగళం సభకు పోటెత్తిన ప్రజలే నిదర్శనమన్నారు.

ఎన్‌డిఎ హామీలు నమ్మొద్దు

- ఆ కూటమి అబద్దాలు చెబుతుంది
- గుంటూరులో సిఎం జగన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌డిఎ కూటమి ఇచ్చే హామీలను నమ్మవద్దని ప్రజానీకానికి వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన 'మేమంతా సిద్ధం' ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన, మాట్లాడుతూ 2014 నుంచి2019 వరకు రాష్ట్రంలో ఎన్‌డిఎ పాలన జరిగిందని చెప్పారు. అప్పట్లో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదన్నారు. 2019 ఎన్నికల్లో ఇదే విషయమై మూడు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకున్నాయని చెప్పారు. ఇప్పుడు విడివిడిగా పోటీ చేస్తే గెలవలేమని మళ్లీ కూటమిగా వస్తున్నారన్నారు. ఎన్‌డిఎ కూటమి అబద్ధాలను ప్రచారం చేస్తోందని, చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరీ మాటలు నమ్మి, వారికి ఓటు వేయవద్దని కోరారు. ఎన్‌డిఎ కూటమి 2014లో రైతుల రుణమాఫీ, ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25వేల బ్యాంకులో డిపాజిట్, నిరుద్యోగ భతి, రాష్ట్రాన్ని సింగపూర్‌కి మించి చేస్తామంటూ చెప్పాయని, వాటిలో వేటిని అమలు చేశారో ఆలోచించాలని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలను గత ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఐదేళ్లలో రూ.2.70 లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజల ఖాతాలకు జమ చేశామన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగుతాయని హెచ్చరించారు. అంతకు ముందు పల్నాడు జిల్లా దూళిపాళ్ల నుంచి గుంటూరు జిల్లా ఏటుకూరు వరకు ఆయన బస్సు యాత్ర కొనసాగించారు. యాత్రలో పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. సత్తెనపల్లి, మేడికొండూరు, పేరేచర్ల, నల్లపాడు, హౌసింగ్ బోర్డు కాలనీ, చుట్టుగుంట మీదుగా ఏటుకూరు చేరుకున్నారు.



ప్రసంగిస్తున్న జగన్

సిద్ధం సభకు వర్షం దెబ్బ

సభ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అయితే వర్షం కారణంగా సిఎం సభ మూడు గంటలకు పైగా ఆలస్యంగా జరిగింది. రాత్రి 6.50 గంటలకు సిఎం సభా వేదికపైకి వచ్చారు. భారీ వర్షంతో సభా ప్రాంగణం మొత్తం చిత్తడిగా మారింది.వచ్చిన ప్రజలు సగానికిపైగా వెళ్లిపోయారు. హోర్డింగ్‌లు, బ్యానర్లు, కటౌట్‌లు కప్పకూలాయి. సభా ప్రాంగణంలో నీరు నిలిచింది. దీంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు చాలా మంది బస్సుల్లోనే ఉండిపోయారు. అనంతరం ప్రసంగించిన సిఎం 20 నిమిషాలలోనే ముగించారు.


ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు

సిపిఎం అభిమాని ధూళిపాళ్ల కన్నుమూత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సిపిఎం అభిమాని ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు (92) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. విజయవాడ కస్తూరిబాయిపేటలోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సిపిఎం అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, లావు బాల గంగాధరరావుకు ఆయన ప్రియ శిష్యులుగా ఉన్నారు. ఎమర్జెన్సీ సమయంలో రహస్య జీవితం గడిపారు. లావు గంగాధరరావుకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నగరంలోని రామలింగేశ్వరనగర్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సందర్శించి నివాళులర్పించారు. ధూళిపాళ్ల మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. భౌతికకాయాన్ని సిపిఎం నాయకులు కాజ సరోజ, వి.గురుమూర్తి, పి.శ్రీనివాస్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఎన్నికల పరిశీలనకు రాష్ట్రస్థాయి కమిటీ

- చంద్రబాబు, పవన్, పురందేశ్వరి భేటీలో నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల్లో ప్రచారం, ఎన్నికల వ్యవహారాల పరిశీలన, అవసరమైన వ్యూహాలను సిద్ధం చేసేందుకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని కూటమి నేతలు నిర్ణయం తీసుకున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నివాసంలో కూటమి నేతల సమావేశం శుక్రవారం జరిగింది. చంద్రబాబుతోపాటు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, మాజీ మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్ సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం బూత్, అసెంబ్లీ, పార్లమెంటు స్థాయి వరకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని భావించారు. కొన్నిచోట్ల నేతల మధ్య సమన్వయం ఉండటం లేదని అభిప్రాయపడ్డారు. సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించాలని నిర్ణయించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూటమి తరపున ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోపాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొనేలా ప్రణాళిక రూపొందించాలని చర్చించారు.

లోకేష్ ఫోన్ ట్యాప్ చేశారంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్‌ను ట్యాప్ చేశారని ఎన్నికల సంఘానికి టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర అదనపు ఎన్నికల ప్రధాన అధికారి హరేంద్ర ప్రసాద్‌ను సచివాలయంలో శుక్రవారం కలిసి ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్‌పై దాడిపైనా ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల విలేకరులతో మాట్లాడుతూ.. లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురవుతుందని ఆపిల్ సంస్థ సెక్యూరిటీ అలెర్ట్ నోటిఫికేషన్ పంపిందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను పెగాసిస్ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని గతంలో ఫిర్యాదు చేశామని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లాలోని సిఐలు లక్ష్మణ్, భక్తవత్సల రెడ్డి అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. వైసిపి మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, రామచంద్రారెడ్డి, మరికొంత మంది ఎమ్మెల్యేలు తమ ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని దేవినేని అన్నారు. ఫోన్ ట్యాంపరింగ్‌పై టిడిపి మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. అలాగే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ మైనార్టీల్లో వైసిపి సోషల్ మీడియా భయాన్ని రెచ్చగొడుతుందని వర్ల రామయ్య మరో ఫిర్యాదు చేశారు.

బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ

ప్రజాశక్తి - విజయవాడ

కార్పొరేట్ శక్తులతో జతకట్టిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ అన్నారు. ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్లు కుంభకోణానికి పాల్పడిన బిజెపి.... ఈ విషయాలను ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. చివరికి మీడియాను సైతం బెదిరించి తన గుప్పిట్లో పెట్టుకుందని, ఇది ప్రజాస్వామ్యానికి అంత్యంత ప్రమాదకరమని తెలిపారు. మార్క్సిస్టు సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధులు మాకినేని బసవపున్నయ్య 32వ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని బాలోత్సవ్ భవనల్లో 'ప్రజాస్వామ్యం - కార్పొరేట్లు- ఎన్నికల బాండ్లు' అన్న అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఎంబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో శర్మ మాట్లాడుతూ.. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సమాఖ్య వ్యవస్థలకు పెనుప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన రూ.36 వేల కోట్ల యుద్ధ విమానాల కుంభకోణం, బ్యాంకులకు రుణాలు ఎగవేసిన కార్పొరేట్ సంస్థల యజమానులకు రూ.11 లక్షల కోట్ల రుణాల మాఫీ, రూ.64 కోట్ల బోఫోర్స్ కుంభకోణం, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ద్వారా రూ.12 లక్షల కోట్ల దోపిడీ... ఇలా అనేక రూపాల్లో ప్రజల డబ్బును ప్రభుత్వాల అండతో దేశ, విదేశీ బడా కార్పొరేట్లు కొల్లగొట్టారన్నారు. గత పదేళ్లలో అంతకు పదిరేట్ల వరకు ఎన్నికల బాండ్లు తదితర రూపాల్లో కుంభకోణాలు చోటుచేసుకున్నాయన్నారు. దేశానికి



సదస్సులో మాట్లాడుతున్న ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎం.వి.ఎస్.శర్మ

ప్రజాస్వామ్యం పనికి రాదని, నియంతృత్వ పాలన బాగుటుందేమో అనే స్థాయికి కొందరు మేధావులు, మధ్య తరగతి ప్రజలు రావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. పదేళ్ల మోడీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీని, నయా ఫాసిజాన్ని తలపిస్తోందన్నారు. పీకల్లోతు అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన బిజెపి ప్రభుత్వం.. తన పాపాలను మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా పంచేలా వ్యవహరిస్తోందని తెలిపారు. ఎన్నికల బాండ్ల కుంభకోణమే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఎన్నికల బాండ్లను మొదటి నుంచీ సిపిఎం, ఇతర కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకిస్తూనే ఉన్నాయన్నారు. సిపిఎం చెప్పినట్లుగానే సుప్రీంకోర్టు స్పందించిందని తెలిపారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యానికి ఎన్నికల బాండ్లు విఘాతం కలిగిస్తాయని కోర్టు ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల కేంద్రం వ్యవహరిస్తోన్న తీరు, మతోన్మాద ప్రమాదం, ధరలు, నిరుద్యోగం, ప్రజల స్థితిగతుల గురించి వైసిపి, టిడిపి, జనసేన పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబివికె బాధ్యులు యువి రామరాజు పాల్గొన్నారు. పిఎన్ఎం కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు.


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. శుక్రవారం వెలువడిన జూనియర్ ఎంపిసి విభాగంలో భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ విద్యార్థులు ఎం.హేమప్రియ హాసిని, జి.సాయిమనోజ్ఞలు 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో 230 మంది విద్యార్థులు 460కిపైగా మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో జి.చంద్రలేఖ్య 1000 మార్కులకుగాను 990, ఎం.లహరి, పి.సాయిమనోజ్ఞ, కె.వినోదిని 988 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ విభాగంలో మొత్తం 97 మంది విద్యార్థులు 980కిపైగా మార్కులు పొందారని తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఎల్.నవ్య, షేక్.వసీమాలు 440 మార్కులకుగాను 436 మార్కులు సాధించారని, మొత్తం 68 మంది 430కిపైగా మార్కులు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో ఎం.హంసిని లాలిత్య, ఐ.యోషిత వెయ్యి మార్కులకుగాను 985, ఎన్.శ్రీషా 984 మార్కులు పొందారన్నారు. ఇంతటి ఘన విజయాలు సాధించటానికి అత్యుత్తమ విద్యాప్రణాళికలతోపాటు, అధ్యాపకులు, సిబ్బంది కృషి ఎంతో ఉందని తెలిపారు. ఆయా విద్యార్థులను రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విజయ పరంపర కొనసాగింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను 467తో నారాయణ విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. 466 మార్కులు ఆపైన 35 మంది, 465 ఆ పైన 177, 460 ఆ పైన 1954 మంది సాధించారు. జూనియర్ బైపిసిలో 14మంది 435 టాప్ మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో వెయ్యి మార్కులకు గాను 991తో పాటు 990 ఆ పైన ఆరుగురు, 989 ఆ పైన 20 మంది, 988 మార్కులతో 29 మంది, 987 మార్కులు 58 మంది సాధించారు. ఈ సందర్భంగా నారాయణ డైరెక్టర్స్ డా. పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ మాట్లాడుతూ..

నారాయణ తప్ప మరే విద్యాసంస్థ ఇంతటి గొప్ప ఫలితాలు సాధించలేదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే పటిష్టమైన ఓరియంటేషన్ విద్యాబోధన వల్లే అద్భుత ఫలితాలు వచ్చాయని చెప్పారు. జెఇఇ, నీట్‌లో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు, సిబ్బందికి వారు అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య హవా

ప్రజాశక్తి - హైదరాబాద్

ఎపి ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు హవా కొనసాగింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 467మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకుతో పాటు బైపిసిలో 436 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 992 మార్కులతో స్టేట్ ఫస్ట్, బైపిసిలో 991 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకులను శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను 466 మార్కులకుపైన 17మంది, 465 ఆ పైన 116 మంది, 460 ఆ పైన 1763 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.

సీనియర్ ఇంటర్‌లో వెయ్యి మార్కులకు గాను 990 పైన 12 మంది, 985 ఆపైన 301 మంది, 980 ఆపైన 1061 మంది, 900 ఆపైన 20569 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ శ్రీ బొప్పన మాట్లాడుతూ.. పటిష్టమైన ప్రణాళిక, శిక్షణతో ఈ విజయం సాధ్యమైందన్నారు. రాబోయే జెఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్‌లో తమ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది బృందాన్ని డైరెక్టర్ అభినందించారు.

సొంత చిన్నాన్నకే న్యాయం చేయనివారు ప్రజలకు ఏం న్యాయం చేస్తారు?

- వివేక హంతకులను కాపాడుతున్న సిఎం జగన్
- బస్సుయాత్రలో వైఎస్ షర్మిల

ప్రజాశక్తి- వేంపల్లె/లింగాల (వైఎస్ఆర్ జిల్లా)

సొంత చిన్నాన్నకే న్యాయం చేయనివారు ప్రజలకు న్యాయం చేస్తారని ఎలా అనుకోగలమని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. చిన్నాన్న వివేకానందరెడ్డిని అతి కిరాతకంగా నరికి చంపిన హంతకులను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కాపాడుతున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా పులివెందుల నియోజవకర్గంలోని వేంపల్లె, వేముల, లింగాల, సింహాద్రిపురం, పులివెందుల మండలాల్లో శుక్రవారం ఐదో రోజు షర్మిల బస్సుయాత్రను పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మం ఒకవైపు.. అధర్మం మరొక వైపు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయన్నారు. న్యాయం కోసం పోరాడే షర్మిలను గెలిపిస్తారా? లేక వివేకాను చంపిన హంతకుడు అవినాష్‌రెడ్డిని గెలిపిస్తారో ప్రజలు తేల్చుకోవాలన్నారు. హంతకులను జగన్ వెంట పెట్టుకొని వస్తుండడంతో వైఎస్ఆర్, వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయని అన్నారు. హంతకులకే మళ్లీ ఎంపి సీటు ఇవ్వడంతోనే తాను ఎంపిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్‌కి ఈ గడ్డ అంటే ఎంతో ప్రేమని చెప్పారు.

వివేకా సైతం ప్రజలకు సేవ చేశారని తెలిపారు. వివేకా చనిపోయి ఐదేళ్లు దాటిందని ఇప్పటి వరకు హంతకులకు శిక్ష పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.


వేంపల్లెలో మాట్లాడుతున్న షర్మిల

కార్యక్రమంలో వివేకా కుమార్తె వైఎస్.సునీత, పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు పాల్గొన్నారు.

లింగాలలో ఉద్రిక్తత

షర్మిల పర్యటనను లింగాలలో అడ్డుకునేందుకు వైసిపి శ్రేణులు ప్రయత్నించడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అల్లరి మూకలను పోలీసులు చెదగొట్టారు. అవినాష్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే తమ పర్యటనను అడ్డుకుంటున్నారని షర్మిల అన్నారు. అల్లరి చేసే వాళ్లు పులివెందులకు రండి పూల అంగళ్ల వద్ద పంచాయితీ పెడదామన్నారు. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందామని సవాల్ ఇసిరారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -యంత్రాంగం


రజిత

ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నారు. మరో ముగ్గురు బలవన్మరణానికి యత్నించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాలకు చెందిన రజిత (17) పట్టణంలోని ఓ ప్రయివేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం మఠం గ్రామానికి చెందిన గంగోత్రి, రామకుప్పం మండలం సింగసముద్రానికి చెందిన మిత్ర, విశాఖ జిల్లా ఆనందపురానికి చెందిన ముడసల జ్యోతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు వారిని ఆస్పత్రులకు తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

ఇది సైద్ధాంతిక పోరాటం!

మొదటిపేజి తరువాయి

తిరస్కరిస్తున్నారని విమర్శించారు. రైతులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన జరుపుతున్నారని, పంట నష్టాలను భరించలేక ప్రతి రోజూ 30మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు. అయినా మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కేవలం ఇద్దరు ముగ్గురు బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రభుత్వ కాంట్రాక్టులు, ఇతర ప్రయోజనాలను కట్టబెడుతున్నారని విమర్శించారు.

ఇడి, సిబిఐ, ఐటిలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగిస్తూ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారని రాహుల్ విమర్శించారు. కేవలం ఎన్నికలు రెండు మాసాల్లో జరగనుండగా కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేశారన్నారు. భారత రాజ్యాంగాన్నే మార్చేస్తామని బిజెపి ఎంపీలు బహిరంగంగానే బెదిరిస్తున్నారన్నారు. ఒకప్పుడు ప్రజాస్వామ్యానికి దిక్సూచీలా యావత్ ప్రపంచం కీర్తించిన భారతదేశంలో ఇప్పుడు ప్రజాస్వామ్యం ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్రం నుండి వరద సాయం కోసం తమిళనాడు పదే పదే అభ్యర్థించినా కేంద్రం తిరస్కరిస్తూ వస్తోందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోపై బిజెపి



చేసిన విమర్శలను రాహుల్ తీవ్రంగా నిరసించారు. తమ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వస్తే పూర్తిగా అమలు చేసేందుకు కట్టుబడి వున్నామన్నారు. తూత్తుకుడి ఎంపి, నియోజకవర్గ అభ్యర్థి కనిమొళి మాట్లాడుతూ, అందరినీ కలుపుకునిపోయే, ప్రజాస్వామ్యం, సమానత్వం కలిగిన సమాజాన్ని డిఎంకె విశ్వసిస్తుందని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దాన్నే తాము చూడగలిగామన్నారు. ఎన్నికల ప్రచార గీతాలు కలిగిన సిడిని రాహుల్ ఆవిష్కరించగా, కనిమొళి దాన్ని అందుకున్నారు.



అభ్యర్థుల పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బిజెపిని, ఆ పార్టీ తొత్తులను ఓడించాలి

- ఇండియా బ్లాక్ అభ్యర్థుల పరిచయ సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీకి వంతపాడుతున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ కోరారు. ఇండియా బ్లాక్ మద్దతుతో గుంటూరు పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పరిచయ కార్యక్రమం శుక్రవారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగింది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడటానికి, రాజధాని లేకపోవటానికి బిజెపి, ఆ పార్టీకి వంతపాడుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలే కారణమన్నారు.


ఈ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే తర్వాత ఇక ఎన్నికలు ఉండవని ఇప్పటికే మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా పోరాడుతున్న కార్మికులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గాని, చంద్రబాబుగాని స్వయంగా వెళ్లి భరోసా ఇవ్వలేదని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. ఒక్క శాతం కూడా ఓట్లు లేని బిజెపితో టిడిపి, జనసేన ఎందుకు పొత్తు పెట్టుకున్నాయని ప్రశ్నించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్.మస్తాన్‌వలి మాట్లాడుతూ.. దేశాన్ని మతం సంకెళ్ల నుంచి బయటకు తీసుకురావడం ఇండియా బ్లాక్‌తో సాధ్యమన్నారు. గుంటూరు జిల్లా నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు కాంగ్రెస్ నుంచి నలుగురు, సిపిఎం నుంచి ఒకరు, సిపిఐ ఎంపి అభ్యర్థిని పరిచయం చేశారు. సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఉక్కు' పరిరక్షణకు ఐక్య పోరాటాలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పైనా, కార్మికులపైనా జరుగుతున్న కుట్రలను అడ్డుకోవడానికి ఐక్య పోరాటాలే శరణ్యమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1156వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, క్యుఎటిడి, ఆర్‌అండ్‌డి, కన్‌స్ట్రక్షన్ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అన్ని వైపుల నుంచీ విశాఖ ఉక్కుపై దాడిని మొదలుపెట్టిందని, దీన్ని అడ్డుకుని పోరాటాలు చేయడానికి కార్మికులు సిద్ధం కావాల్సి ఉందన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడేళ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఫలితంగానే ఉక్కు ప్రయివేటీకరణపై కేంద్రం ఒక్క అడుగూ ముందుకు వేయలేకపోయిందని తెలిపారు. ప్లాంట్ ప్రయివేటీకరణపై మోడీ సర్కారు వెనక్కు తగ్గేవరకూ పోరాటం కొనసాగుతుందన్నారు.


ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో రాజీనామా పత్రాలను ఎంపిడిఒకు అందజేస్తున్న వలంటీర్లు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నాయని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 2950 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ, ఎంపిడిఒ కార్యాలయాల్లో, సచి వాలయాల్లో అందజేశారు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో 22 మంది, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలో 17 మంది, టెక్కలి మండలంలో 30 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం శభాష్‌పురంలో ఆరుగురు, ఆదోని మండలంలో 15 మంది, నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలంలో 18, ఆత్మకూరు మండలంలో 98 మంది తమ వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒలకు అందజేశారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొంకసింగి గ్రామానికి చెందిన తొమ్మిది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యాలయంలో ఇచ్చారు. మునగపాక మండలంలో 80 మంది, అల్లూరి జిల్లా చింతూరు మండల కేంద్రంలోని 42 మంది రాజీనామా చేశారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలంలో నలుగురు, చాట్రాయి మండలంలో 112 మంది, టి.నరసాపురం మండలంలో తొమ్మిది మంది, ఉంగుటూరు మండలంలో 54 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో 98 మంది స్వచ్ఛందంగా రాజీనామా చేసి చేశారు. వారి రాజీనామాలను మండల అభివద్ధి అధికారి రమేష్‌కు అందించారు. మైలవరం మండలంలో వంద మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపిడిఒ శ్రీనివాసరావుకు అందజేశారు. వత్సవాయి మండలంలో 49 మంది రాజీనామా చేశారు.

16లోపు అభ్యర్థులకు కేసుల వివరాలివ్వండి

- జాప్యంపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కేసుల వివరాలను ఈ నెల 16లోపు అందజేయాలని హైకోర్టు ఆదేశించింది. తమపై ఉన్న కేసుల వివరాలివ్వాలని ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులు కోరితే ఇవ్వకుండా ఏం చేస్తున్నారని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పలువురు అభ్యర్థులిచ్చిన వినతిపత్రాలపై ఎందుకు స్పందించలేదని డిజిపిని ప్రశ్నించింది. కేసుల వివరాలివ్వడానికి ఎంత సమయం కావాలని అడిగింది. పోలీసుల దగ్గర ఉన్న కేసుల వివరాల సమాచారం ఇవ్వడానికే సమయం కావాలని ప్రశ్నించింది. పిటిషనర్లకు తెలియకుండా కేసులు నమోదు కావచ్చునని, అన్ని కేసుల్లోనూ 41ఎ నోటీసు ఇవ్వరని నిబంధనలను గుర్తు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించి కేసుల సమాచారాన్ని పిటిషనర్లు ఇచ్చి ఉండేవారని అభిప్రాయపడింది. నామినేషన్లు వేసే సమయంలో పిటిషనర్లు తమపై నమోదైన క్రిమినల్ కేసులు వివరాలను అందులో ప్రస్తావించాల్సి ఉంటుందని, అలా సమర్పించకపోతే వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని గుర్తు చేసింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసిన అభ్యర్థుల కేసుల వివరాలివ్వాలని డిజిపికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. విచారణను ఈ నెల 16కు వాయిదా వేశారు.

తమపై ఉన్న కేసుల వివరాలు పోలీసులు అందజేసేలా ఆదేశాలివ్వాలంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, నాయకులు అయ్యన్నపాత్రుడు, నారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర, వంగలపూడి అనిత, పల్లా శ్రీనివాసరావు, బొండా ఉమామహేశ్వరరావు, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. వీటి తరఫున శుక్రవారం సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్, వివి లక్ష్మీనారాయణ, న్యాయవాదులు వివి సతీష్, పివిజి ఉమేశ్ చంద్ర తదితరులు వాదించారు.

ధాన్యం కొనుగోలుపై శ్రద్ధేదీ?

- ఆశాజనకంగా రబీ దిగుబడులు
- ఏటా రైతులను వెంటాడుతున్న గోనె సంచులు, రవాణా సమస్య



అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

ఎన్నికల వేళ ధాన్యం కొనుగోలుపై అధికారులు దృష్టి సారించకపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. ఎన్నికల బిజీలో అధికారులు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. గత సీజన్లలో ధాన్యం అమ్మకాల్లో ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకుంటున్నారు. వాటిని ఈసారి నివారించాలని కోరుతున్నారు. రబీలో ఏలూరు జిల్లాలో 80 వేల ఎకరాల్లో, పశ్చిమగోదావరి జిల్లాలో 2.25 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఏలూరు జిల్లాలో 3.12 లక్షల టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 7.20 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఎకరాకు 50 నుంచి 60 బస్తాల వరకూ దిగుబడి వస్తోంది. దిగుబడి ఆశాజనకంగా ఉన్నా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడం లేదు. ఈ రెండు జిల్లాల్లో ఈ నెల ఆరు నుంచి కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయి. ఇప్పటి వరకూ ఈ జిల్లాల్లో రెండు వేల టన్నుల చొప్పున మాత్రమే కొనుగోలు చేసినట్లు సమాచారం. దీంతో, దళారులకు అమ్ముకోవాల్సి వస్తోంది. మద్దతు ధర దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏలూరు జిల్లాలో 239 ఆర్‌బికెలు, పశ్చిమలో 306 ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. రబీ మాసూళ్లు ముమ్మరంగా ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ చాలాచోట్ల సక్రమంగా కొనుగోళ్లు జరగడం లేదు. ఇందుకు సాంకేతిక సమస్యలే కారణమని అధికారులు చెపుతున్నారు. ప్రస్తుతం వాతావరణలో మార్పు రావడంతో ధాన్యాన్ని దళారులను తెగనమ్ముకోవాల్సి వస్తోంది. గతేడాది రబీలో అకాల వర్షం ముంచెత్తింది. దీంతో, ధాన్యాన్ని రక్షించుకోవడానికి, తడిచిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ దృష్ట్యా ఈ రబీలో మాసూళ్లు పూర్తయిన వెంటనే ధాన్యాన్ని విక్రయించేస్తున్నారు. దీన్ని దళారులు తమకు అనుకూలంగా మార్చుకొని రైతులను దోపిడీ చేస్తున్నారు. దీంతో, 75 కిలోల బస్తాకు రూ.400 వరకూ రైతులు నష్టపోతున్నారు.

గోనె సంచులు, రవాణా సమస్యలే కీలకం

ధాన్యం కొనుగోలులో రైతులకు ప్రధానంగా గోనె సంచులు, రవాణా సమస్యలు ఇబ్బందికరంగా మారాయి. గత మూడు సీజన్లలోనూ ఇవే సమస్యలు వచ్చినా పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారు. ఏలూరు జిల్లాలో లారీల కోసం రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. గోనె సంచుల కోసం పడిగాపులు పడాల్సి వస్తోంది. ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నా, ఆచరణ అందుకు భిన్నంగా ఉంటోంది. ఏలూరు జిల్లాలో 2.40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అధికారులు పెట్టుకున్నారు. గోనె సంచుల కొరత, రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

మిల్లర్లకు ఎదురు సొమ్ములిచ్చే దుష్ట సంస్కృతికి చెక్ పడేనా?

తేమ శాతం 17కు మించితే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తీసుకోవడం లేదు. ఆర్‌బికెలో అధికారులు తేమ శాతం నిర్ధారించిన తర్వాత కూడా తేమ శాతం ఎక్కువగా ఉందంటూ రైతుల నుంచి డబ్బులను మిల్లర్లు వసూలు చేస్తుండడం గత మూడు సీజన్లలో కొనసాగింది. ఎక్కువగా ఉందని మిల్లర్లు చెప్పిన తేమ శాతానికి సంబంధించిన డబ్బులను రైతుల నుంచి వసూలు చేసిన తర్వాతే ధాన్యం తీసుకుంటున్నారు. దీంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆర్‌బికె అధికారులు నిర్ధారించిన తేమ శాతానికి, మిల్లర్లు చూపుతున్న తేమ శాతానికి ఎందుకు తేడా వస్తుందో అధికారులు చెప్పడం లేదు. అదేమని అడిగితే మరో రెండు రోజులు ఆరబెట్టాలంటూ ఉచిత సలహా ఇస్తున్నారు. మిల్లర్లకు ఎదురు సొమ్ములు ఇచ్చే పరిస్థితి లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



పలువురికి 'దాసరి' ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి- సీతమధార (విశాఖ జిల్లా)

దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖరత్న సంయుక్త నిర్వహణలో క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. నటభూషణ్ శోభన్‌బాబుకు అంకితమిస్తూ పలువురికి పురస్కారాలను సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య జిఎస్ఎన్.రాజు అందజేశారని నిర్వాహకులు పిఎ. భాస్కరరావు తెలిపారు. సంఘ సేవకుడు కాకినాడ రాయపల్లి శ్రీనివాస్, తప్పెటగుళ్ల కళాకారుడు నేల బోనుసత్యం, కోనసీమ కూచిపూడి కళాకారిణి సత్యవాణి రావి, రచయిత కిల్లాన శ్రీనివాసరావు, న్యాయవాది ఆకుల గణేష్, గాయని మామిడి మాధురి, రంగస్థల టీవీ నటులు ఈమంది ఈశ్వరరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి బి చిన్ని యాదవ్, శోభనబాబు నట ప్రావీణ్యుడు ఈ.గంగరాజు, పశ్చిమగోదావరి జిల్లా నర్తకుడు కోపల్లె వెంకట శ్రీనివాసరావు తదితరులు ఉగాది పురస్కారాలను పొందారు. ఈ సందర్భంగా దాసరి కల్చరల్ అకాడమీ సేవలను అతిధులుగా ప్రొఫెసర్ కె.చంద్రమౌళి, సినీ నటుడు ప్రసన్న కుమార్, దర్శకుడు దుగ్గివలస దివాకర్, 'ఫా' డైరెక్టర్ సన్ మూర్తి, కళానిర్వాహకుడు బొమ్మిడి సత్యనారాయణ, రాయపల్లి శ్రీనివాస్, తొగర సూర్యారావు, తిలక్ పట్నాయక్ తదితరులు కొనియాడారు. మల్లిక, చింతా ప్రభాకర్, బంగార్రాజు, అడవి రాజు , రవి నాగ్ పాల్గొన్నారు. స్థానిక కళాకారుల ప్రదర్శనన ఆకట్టుకుంది.

22న సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్‌ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సిదార్ధ కౌశల్‌తో కలిసి శుక్రవారం ఇఒ ఏర్పాట్లను పరిశీలించారు. బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టిటిడి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టిటిడి, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే యాత్రికులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు.కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ.. ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాత్రికుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్‌టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

టిడిపి, జనసేన శ్రేణులతో పవన్ మంతనాలు

- తిరుపతి చేరుకున్న జనసేన అధినేత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరపతి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం ఎట్టకేలకు జనసేన అధిపతి పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. అధికార పార్టీ ప్రస్తుత చిత్తూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆరణి శ్రీనివాసులును తిరపతి జనసేన అభ్యర్థిగా ప్రకటించిన విషయం విదితమే. అప్పటి నుంచి అటు టిడిపి ఇటు జనసేన పార్టీ స్థానిక నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా తిరుపతి మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మ తన అసంతృప్తిని వెళ్లగక్కుతో కన్నీటి పర్యంతమయ్యారు. అప్పటి నుంచి ఎన్నికల ప్రచారానికి ఆమె దూరంగా ఉన్నారు. జనసేన పార్టీలో పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్ రాయల్ మొదట్నుంచి ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటూ, పవన్ కల్యాణ్ స్వయంగా ఆదేశిస్తే తప్ప తాను ఏమి చేయనని భీష్మించుకుని కూర్చున్నారు. ఓ పక్క ఎన్నికల సమయం దగ్గర పడుతుండడం, మరోపక్క అసంతృప్తి నేతలు పట్టు వీడకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో జనసేన అధిపతి పవన్ కల్యాణ్ నే స్వయంగా రంగంలోకి దిగారు. తిరుపతి పంచాయితీని సెట్ చేస్తానని ఆగ మేఘాల మీద విజయవాడ నుంచి తిరుపతికి వచ్చారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న పవన్ కల్యాణ్, అటు నుంచి నేరుగా తిరుచానూరు సమీపంలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌కు చేరుకున్నారు. రాత్రి 8 గంటల నుంచి పది గంటల వరకు టిడిపి నాయకులతో చర్చలు నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చొరవ, సూచనతో సమావేశానికి హాజరైన 28 మంది టిడిపి సీనియర్ నాయకులు జనసేన పార్టీకి సహకరిస్తామని పవన్ కల్యాణ్ కు హామీ ఇచ్చారు. రాత్రి 10 గంటలకు జనసేన పార్టీ నాయకులకు పిలుపు రావడంతో చర్చలకు వెళ్లారు. తమను పిలవలేదని స్థానిక బిజెపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అప్పటికే అక్కడకు చేరుకున్న మీడియా... ఏమి జరిగిందనిబిజెపి నాయకులను ప్రశ్నించడంతో, ఏమీ లేదు భోజనం చేసుకుని వస్తామని చెప్పి వెళ్లిపోయారు.

నేటి నుండి 16 వరకు మావోయిస్టుల నిరసనలు

- అప్రమత్తమైన పోలీసులు
- నైట్ సర్వీసు బస్సులు రద్దు



ప్రజాశక్తి -సీలేరు

ఛతీష్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్లో సుమారు 20 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందడం, భారీ పేలుడు సామాగ్రి పోలీసులు స్వాధీనం స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో పోలీసు చర్యలకు నిరసనగా ఈ నెల 12 నుండి 16 వరకు నిరసన దినాలు పాటించాలని మావోయిస్టుల పార్టీ అగ్ర నేతలు పిలుపునిచ్చారు. దీంతో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టు నుంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికల వాతావరణం నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా మావోయిస్టు కదిలికలపై నిఘా పెడుతూ స్పెషల్ పార్టీ బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు మావోయిస్టు నుంచి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా చర్యల చేపట్టారు. మావోయిస్టులు నిరసన దినాలకు పిలుపునివ్వడంతో పోలీసుల ఆదేశాలు మేరకు ఆర్టీసీ అధికారులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖపట్నం నుంచి వయా సీలేరు మీదుగా భద్రాచలం వెళ్లే నైట్ సర్వీస్ బస్సులతో పాటు రాత్రివేళ తిరిగే అన్ని ఆర్టీసీ బస్సులు రద్దు చేశారు. నిరసన దినాలు నేపథ్యంలో మారుమూల గ్రామల గిరిజనుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది.

ఎస్ఐ ఆధ్వర్యాన తనిఖీలు

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన సీలేరు తదితర ప్రదేశాల్లో శుక్రవారం ఎస్సై రామకృష్ణ ఏరియా డామినేషన్, కుమింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మావోయిస్టుల కదిలికలపై ప్రత్యేక దష్టి సారించామని, సిఆర్‌పిఎఫ్, పోలీస్ బలగాలతో విస్తృత తనిఖీలు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

తల్లీ బిడ్డ అంబులెన్స్ కోసం బాలింతరాలు ఎదురుచూపు

ప్రజాశక్తి-అనంతగిరి (అల్లూరి సీతారామరాజు జిల్లా)



ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలు ప్రసవం అనంతరం ఇంటికి చేర్చేందుకు ఏర్పాటు చేసిన తల్లి బిడ్డ అంబులెన్స్ పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడంతో రోజంతా తల్లీ బిడ్డ అరుబయటే వేసి ఉండవలసిన పరిస్థితి చోటు చేసుకుంది. అనంతగిరి మండలం పెద్దకోట పంచాయతీ పరిధి చీడీవలస గ్రామానికి చెందిన కిల్లో, వసంతను ఈనెల 8న గ్రామం నుండి కొండ కోనల నడుమ నుండి తరలిస్తుండగా మార్గం మధ్య లో బిడ్డ ను ప్రసవం జరిగిన విషయం తెలిసిందే. హుకుంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాడేరు ఆసుపత్రికి తరలించారు. వారం రోజులుగా వైద్యం అందించిన ఆస్పత్రి సిబ్బంది శుక్రవారం డిస్‌చార్జి చేవారు. తల్లి బిడ్డ అంబులెన్స్ ఆసుపత్రి నుండి గ్రామ వరకు ఏర్పాటు చేయలేదు. దీంతో బాలింత వసంత భర్తతోపాటు రోజంతా ఆసుపత్రి ఆరుబయటే అంబులెన్స్ కోసం వేసి ఉన్నారు.ఈ విషయం విశాఖ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు కె. గోవిందరావుకు తెలియడంతో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫోను ద్వారా కోరినా ఫలితం లేదు. ఐటిడిఎ పిఒకు ఫోను ద్వారా ఫిర్యాదు చేయగా స్పందించిన ఆయన సాయంత్రం 6 గంటలకు అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు గోవిందరావు పేర్కొన్నారు.

గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఉద్యోగాలు

రూ. 14.25 లక్షల వార్షిక వేతనంతో అవకాశం

ప్రజాశక్తి- మధురవాడ (విశాఖ)

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రాంగణ నియామకాలలో మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు సత్తా చాటారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ కోర్సులు అభ్యసిస్తున్న మొత్తం 103 మంది గీతం విద్యార్థులకు అధిక వేతనంతో ప్రముఖ సంస్థలు ఉద్యోగాకాశాలు కల్పించాయని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ ఎస్.వంశీకిరణ్ సోమయాజుల తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులకు ప్రముఖ కంపెనీలు ఫెడరల్ బ్యాంక్, డెలాయిట్, ఎసెంచూర్, ఆక్సెన్ పాట్నర్స్, జైడూస్ వెల్‌నెస్, బెర్జర్ పేయింట్స్, ఏసియన్ పేయింట్స్, విప్రో, కన్స్యూమర్ కొర్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, కోల్గేట్ అండ్ పామోలివ్, పిడబ్లుసి పెర్‌పెట్టినాన్, గోద్రేజ్ సంస్థలు ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలిచ్చాయి. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబిఎ తదితర కోర్సుల ఆఖరి సంవత్సరం విద్యార్థులకు రూ.14.25 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు లభించాయన్నారు. మరికొన్ని బహుళజాతి సంస్థలు గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఆసక్తి కనబరిచాయని కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ డిప్యూటీ డైరక్టర్ వి.రవికుమార్ తెలిపారు.

విద్యార్థులకు కార్పోరేట్ సంస్థల అవసరాలకు తగిన విధంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ఈ ఎంపికలకు దోహదపడిందన్నారుఎంపికైన విద్యార్థులను గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.ఫణి పప్పు అభినందించారు.

ఎన్నికలు 'ప్రియం'

- ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో పెరుగుతున్న వ్యయం
- మొదటి జనరల్ ఎలక్షన్‌లో రూ.10 కోట్లకు పైగా ఖర్చు
- 2014 నాటికి రూ.3,800 కోట్లకు పైనే
- వెల్లడిస్తున్న గణాంకాలు

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతోన్నది. దేశవ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు ఎన్నికల రణక్షేత్రంలో తమ అదృష్టాన్ని పరీక్షించు కోనున్నాయి. తమ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తున్నాయి. బహిరంగ సభలు, ఇంటింటి ప్రచారాలు, పత్రికా ప్రకటనలు, టీవీ అడ్వర్టయిజ్‌మెంట్లు.. ఇలా పలు మార్గాల్లో ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల ఖర్చుపై పరిమితి ఉన్నప్పటికీ.. ఇందుకోసం కొన్ని పార్టీలు, వారి అభ్యర్థులు మాత్రం ఎంత ఖర్చుకైనా వెనుకాడటం లేదు. ఈ లెక్క రూ. వందల కోట్లలో ఉంటుందనేది ఒక అంచనా. అయితే, ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం అధికారికంగా చేసే ఖర్చు కూడా అదే స్థాయిలో ఉంటున్నది. ఏటికేడు ఈ వ్యయం పెరుగుతున్నది.

1947లో భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1951-52లో తొలిసారిగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అయితే, ఆ సమయంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం దాదాపూ రూ.10.45 కోట్లు ఖర్చు చేసింది. అంటే, ప్రభుత్వం ఆ సమయంలో ఒక్కో ఓటరుపై రూ.0.60 ఖర్చు చేసింది. ఈ ఖర్చు ప్రతి సార్వత్రిక ఎన్నికలకూ పెరిగిపోతున్నది. 2014లో 16వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.3800 కోట్లకు పైగా ఖర్చు చేసింది. అంటే ప్రతి ఓటరుపై రూ.46 ఖర్చు అయిందన్నమాట.

మొదటి ఆరు సార్వత్రిక ఎన్నికలకు ఒక్కో ఓటరుపై చేసిన ఖర్చు రూ.1 కంటే తక్కువగా ఉన్నది. అయితే, ఇది ఏడు నుంచి 10వ ఎన్నికలకు ఒక్కో ఓటరుపై రూ.10 కంటే తక్కువగా ఉన్నది. 11 నుంచి 15వ సాధారణ ఎన్నికలకు ఒక ఎలక్టోర్‌పై రూ.10 నుంచి రూ.15.54 మధ్య అప్పటి ప్రభుత్వాలు ఖర్చు చేశాయి. అది 2014 సాధారణ ఎన్నికలలో ఒక్కో ఎలక్టర్‌కు రూ.46.40 వరకు పెరగటం గమనార్హం. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన డేటా మాత్రం అందుబాటులో లేదు.

2015లో పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్‌పై పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన అధ్యయనాన్ని ఉటంకిస్తూ.. ఏకకాల ఎన్నికల నిర్వహణకయ్యే భారీ వ్యయం తగ్గుతుందని భారత్‌లో ఏకకాల ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీ నివేదిక-2024 వివరించింది. "ప్రస్తుతం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు(యూటీ) లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికల నిర్వహణ వ్యయం రూ.4,500 కోట్లుగా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ద్వారా నిర్ణయించబడింది" అని 2015 నివేదిక పేర్కొన్నది.

2019లో రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో అప్పటి న్యాయ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వివరిస్తూ.. లోక్‌సభకు అసలు ఎన్నికల నిర్వహణకయ్యే ఖర్చు మొత్తం భారత ప్రభుత్వమే భరిస్తుందనీ, రాష్ట్ర శాసనసభలకు స్వతంత్రంగా ఎన్నికలు జరిగినప్పుడు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చును భరిస్తాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఏకకాలంలో జరిగితే, ఖర్చును సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం 50:50 ప్రాతిపదికన భరిస్తాయని వివరించారు. శాంతి భద్రతల నిర్వహణకయ్యే ఖర్చును సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేస్తూ.. గరిష్ఠంగా రవాణా (21 శాతం), సిబ్బందికి (15 శాతం), ఎన్నికల సామగ్రికి (11 శాతం) భత్యాలు ఖర్చు చేసినట్టు నివేదిక పేర్కొన్నది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1) స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **23.08.2023** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. పలెపోగు సావిత్రి, 2. పలెగోపు చిన్నబ్బాయి,** పేర్కొన్న నోటీసులో చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.4,96,261.17/-** (నాలుగు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) 22.08.2023 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **06 ఏప్రిల్, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.4,96,261.17/-** (నాలుగు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ఆంధ్రప్రదేశ్-522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మండలం, నరసరావుపేట డిఆర్‌ఓ మరియు ఎస్ఆర్ఓ పరిధిలోని అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న డాక్.నం.372/2007, సర్వే నం.47-2ఎ, మూల్యాంకనం నం.1027001757, మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.1-1-140/1, సైట్ మరియు ఇంటి విస్తీర్ణం 242.00 చ.గ.లు. లేదా 202.34 చ.మీ.లు. మరియు హద్దులు : తూర్పు : ఎనిగండ్ల నాగేశ్వరరావు ప్లాట్ నం.170, పడమర : వంగర నాగేశ్వరరావు ప్లాట్ నం.168, ఉత్తరం : ఈ వైపు ప్లాట్ నం.124, దక్షిణం : ఈ వైపు బజారు

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

తేది: 06 ఏప్రిల్, 2024
ప్రదేశం: గుంటూరు
రుణ ఖాతా నం: 35787550

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
గుడివాడ బ్రాంచ్ (0895)
ఎన్‌టిఆర్ స్టేడియం కాంప్లెక్స్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. ఫోన్: 8331015683

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1) శ్రీ వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు పాలేటి, తండ్రి: లక్ష్మణరావు, డి.నెం 18-234, పెద్దఎరుకపాడు, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521301 (ఋణగ్రహీత).
(2). శ్రీమతి అరుణ కుమారి పాలేటి, భర్త: వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాలేటి, డి.నెం 18-234, పెద్దఎరుకపాడు, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (0895) నుండి **శ్రీ వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు పాలేటి, తండ్రి: లక్ష్మణరావు** పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేదీ 11.03.2024 నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
KCCs అకౌంట్ నెం. 0895840006584	రూ. 75,00,000/- తేది: 26.03.2014	రూ. 1,06,78,838.80	10.10% (ROI) + 2% (Penal Int.)

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 09.03.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.1,06,78,838.80/- (అక్షరాల ఒక కోటి ఆరు లక్షల డబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఆస్తి నెం-1: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, 347.7 చ॥గ॥ విస్తీర్ణంగల స్థలం రెండు ఐటమ్‌లుగా మరియు అందులో గల బిల్డింగ్. **ఐటమ్ నెం-1:** గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, ఆర్.ఎస్. నెం. 22 నందు మొత్తం 51.1 చ॥గ॥ భూమి. **హద్దులు:** ఉత్తరం: యర్రంశెట్టి ధనలక్ష్మీ స్థలం, దక్షిణం: స్వంత స్థలం, తూర్పు: మున్సిపల్ బజారు, పడమర: మున్సిపల్ బజారు. **ఐటమ్ నెం-2:** గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, ఆర్.ఎస్. నెం. 22 నందు మొత్తం 296.6/9 చ॥గ॥ భూమి. **హద్దులు:** ఉత్తరం: స్థలం, దక్షిణం: మున్సిపల్ బజారు, తూర్పు: మున్సిపల్ బజారు, పడమరః మున్సిపల్ బజారు. **డాక్యుమెంట్ నెం. 470/2003 తేది. 14.02.2003. టైటిల్ హోల్డర్:** శ్రీ పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు.

ఆస్తి నెం-2: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, మండపాడు గ్రామం, 17వ వార్డు, సమీప డి.నెం. 17/248, ఆర్.ఎస్. నెం. 23/1 నందు మొత్తం ఎ. 1-18 సెంట్లులో **250 చ॥గ॥ విస్తీర్ణంగల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: అడుసుమిల్లి సూర్యనారాయణ మరియు పరస సత్యనారాయణ మొ. వారు బజారు కొరకు విడిచిపెట్టినది, దక్షిణం: తీట్ల సుబ్బారావు స్థలం, తూర్పు: 33 అ॥ వెడల్పు బజారు, పడమర: లింగం వెంకట సత్యవతి స్థలం. **డాక్యుమెంట్ నెం. 702/1993, తేది. 05.03.1993. టైటిల్ హోల్డర్:** శ్రీ పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు.

ఆస్తి నెం-3: ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, 10వ వార్డు, రాజేంద్రనగర్, 2వ లైన్, అసెస్‌మెంట్ నెం. 1609, మొత్తం 989.5/9 చ॥గ॥ విస్తీర్ణంగల ఇంటి స్థలం. **హద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. ఎ6 జాస్తి సుబ్బారావు స్థలం, దక్షిణంః ప్లాట్ నెం. ఎ18 లింగం సరోజిని స్థలం, తూర్పుః ప్లాట్ నెం. ఎ15 సూరపనేని బాలరామకృష్ణయ్య స్థలం, పడమరః మున్సిపల్ బజారు. **ఐటమ్ నెం. II:** ఐటమ్ నెం.1 నందు నిర్మించిన "ప్రశాంతి అపార్ట్‌మెంట్స్", 1వ అంతస్తు 1200 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 15. హద్దులు: ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: అక్కినేని వెంకటరత్నం ఫ్లాట్ నెం. 14, తూర్పు: శూన్యాకాశం, పడమర: మెట్లు. డాక్యుమెంట్ నెం. 4555/1992 తేది. 28.09.1992. **టైటిల్ హోల్డర్:** శ్రీమతి పాలేటి అరుణ కుమారి.

ఆస్తి నెం.4: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ రూరల్, రమణపూడి గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్. నెం. 194/2, మొత్తం ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥ లేదా 404.61 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి గోడౌన్. **హద్దులు:** ఉత్తరం: కాట్రగడ్డ వెంకటరామయ్య భూమి, దక్షిణం: మైనేని మధుసూదనరావు భూమి, తూర్పు: లంక కాలువ, పడమర: పామర్రు నుండి గుడివాడ రోడ్డు. **డాక్యుమెంట్ నెం. 3305/1999 తేది. 07.08.1999. టైటిల్ హోల్డర్:** M/s నిహారిక ఐస్ & కోల్డ్ స్టోరేజ్, రమణపూడి మేనేజింగ్ పార్టనర్ శ్రీమతి పాలేటి అరుణ కుమారి.

తేది: 11.03.2024,
ప్రదేశం: గుడివాడ
సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
ఆప్కీ ఉమ్మీద్ కా ఖాటా
(ఎ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)
జోనల్ కార్యాలయం : 07-01-58, కన్‌కోర్స్ హౌస్, లాలబంగ్లో, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500 012.
నమోదిత కార్యాలయం : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31, (ఎయిర్‌పోర్ట్ రోడ్డు),సెహ్మల్‌పూర్, ఖాజీ సరై, హర్హువా, వారణాసి, యుపి-221 105.

స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ (సెక్యూరిటీ) ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికృత అధికారి అతనికి అదించిన అధికారాలను వినియోగించుకుంటూ ప్రతీ ఎకౌంట్‌కు వ్యతిరేకంగా పేర్కొన్న తేదిలపై సదరు నోటీసుల రసీదు తేది నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైందని ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ప్రతి ఎకౌంట్స్‌కు వ్యతిరేకంగా పేర్కొన్న తేదిలపై సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు స్వాధీనం చేసుకోవడమైనది.

రుణగ్రహతలు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లిమిటెడ్, ఎకౌంట్స్‌కు వ్యతిరేకంగా పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం	శాఖ పేరు	ఎకౌంట్ పేరు	రుణగ్రహీత/తనఖాదారు పేరు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం
1	హైదరాబాద్	154214000 0006435	మట్టా సుమ, భర్త. మట్టా జాన్ (తనఖాదారు/ రుణగ్రహీత) 2. మట్టా హేమంత, తండ్రి. మట్టా జాన్ (సహ రుణగ్రహీత)	08/01/2024	10/04/2024	₹ 2,14,487/-
ఆస్తుల వివరణ : ఆంధ్రప్రదేశ్-521165, కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు నగర పంచాయతీ లో డో.నం.14-118 ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.707/12 సైట్ కలిగి ఉన్న 78 చ.గ.లు. ఆస్తి హద్దులు : తూర్పు : నగర పంచాయతీ రోడ్డు, పడమర : వల్లూరు నారాయణ ఆస్తి, ఉత్తరం : గోలంకి శోభన్‌బాబు ఆస్తి, దక్షిణం : మట్టా కోటేశ్వరరావు.						
2	హైదరాబాద్	154214000 0006213	కుంభ దుర్గా, భర్త. కుంభ శ్రీనివాసరావు (తనఖాదారు/రుణగ్రహీత) మరియు కుంభ శ్రీనివాసరావు, తండ్రి. సి.వెంకటేశ్వరరావు (సహ రుణగ్రహీత)	01/12/2023	10/04/2024	₹ 3,85,560/-
ఆస్తుల వివరణ : ఎ.పి.-521 132, కృష్ణాజిల్లా, ఘంటసాల మండలం, తాడేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ పాత డో.నం.1-12 మరియు కొత్త డో.నం.2-100 వద్ద ఉన్న మూల్యాంకనం నం.400, ఆర్.ఎస్.నం.53/5 కలిగి ఉన్న 100 చ.గ.లు. తేది 07.01.2022న కృష్ణాజిల్లా, గుడివాడ ఉమ్మడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్టర్ చేయబడిన పార్టీషన్ డీడ్ బేరింగ్ నం.323/2022, ఆస్తి హద్దులు : తూర్పు : బి.సాంబయ్య ఆస్తి, పడమర : పంచాయతీ రోడ్డు, ఉత్తరం : పంచాయతీ రోడ్డు, దక్షిణం : గవర్నమెంట్ ఆస్తి.						

తేది: 13.04.2024
ప్రదేశం: హైదరాబాద్
సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

R.P. No.186 of 2020 in OA No.950 of 2017

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ కాంపౌండ్, గుంటూరు జిల్లా (ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా)
వర్సెస్
మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ & ఇతరులు

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 02.02.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 22.03.2024వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం బిడ్లు రానందున, సర్టిఫికేట్ హోల్డర్ బ్యాంక్ యొక్క అభ్యర్థన మేరకు, తేది 21.03.2024 నాటి వాయిదా ఉత్తర్వులు ప్రకారం ఇ-వేలం 15.04.2024నకు వాయిదా వేయడమైనది. తదుపరి ఇ-వేలం అమ్మకం **తేది 04.05.2024 నకు వాయిదా వేయడమైనది. ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది 02.05.2024** మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను సమర్పించుటకు **ఆఖరు తేది 03.05.2024.** తేది 02.02.2024తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 10.04.2024 న జారీచేయడమైనది)
(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు) రికవరీ ఆఫీసర్

త్రిపురలో ద్విముఖ పోటీ


- ఇండియా వర్సెస్ ఎన్‌డిఎ
- సిపిఎం, కాంగ్రెస్ చెరొక చోట
- రెండు చోట్లా బిజెపి

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

ఈశాన్య రాష్ట్రం త్రిపురలో రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. గిరిజన ప్రజలు అత్యధికంగా ఉన్న రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ త్రిపుర లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న తొలిదశలో, తూర్పు త్రిపుర స్థానానికి ఏప్రిల్ 26న రెండవ దశలో ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ప్రచారం హోరెత్తుతోంది. సిపిఎం సారథ్యంలోని ఇండియా ఫోరం, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ పోటీ చేస్తున్నాయి. ఇక్కడ ద్విముఖ పోటీ ఉంది. నెగ్గడం కోసం అన్ని పార్టీలు శ్రమిస్తున్నాయి.

'రాచరికం' వైపు బిజెపి

ఎస్‌టి రిజర్వ్‌డ్ సీటు తూర్పు త్రిపురలో రాజకుటుంబానికి చెందిన వారసురాలు కీర్తి సింగ్ దేవ్ వర్మను బిజెపి పోటీలోకి దింపడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో నివసిస్తున్నారు. అక్కడ ఆమె మరొక రాజకుటుంబానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకున్నారు. బిజెపి నిర్ణయం గిరిజన ప్రయోజనాలకు ద్రోహమని, రాజవంశ రాజకీయాలకు అవకాశం ఇస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి బిజెపి చర్యను గిరిజన హక్కులను "అమ్మేసుకోవడం" అని ఖండించారు. బిజెపి–తిప్ర మోత పొత్తు అపవిత్రమైనదని, అవకాశవాదమని కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన ప్రతిపక్షాలు విమర్శించాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదీప్ రాయ్ బర్మాన్ రాష్ట్రానికి కీర్తి సింగ్ నిబద్ధతపై సందేహాలను పేర్కొంటూ ఎన్డిఎ కూటమిని బహిష్కరించాలని పిలుపునిచ్చారు.



సిపిఎం, కాంగ్రెస్... చెరొకటి

త్రిపురలో ఇండియా ఫోరం తరపున సిపిఎం, కాంగ్రెస్ చెరొక్క స్థానానికి పోటీ చేస్తున్నాయి. బిజెపి, ఐపిఎఫ్‌టి, తిప్ర మోతా పార్టీలతో కూడిన ఎన్‌డిఎ నుంచి బిజెపి రెండు స్థానాల్లో పోటీ చేస్తోంది. ఎస్‌టి రిజర్వ్‌డ్ తూర్పు త్రిపుర నియోజకవర్గం అభ్యర్థిగా సిపిఎం నేత రాజేంద్ర రియాంగ్ పోటీ చేస్తున్నారు. మరోవైపు పశ్చిమ త్రిపుర నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షుడు ఆశిష్ కుమార్ సాహా పోటీ చేస్తున్నారు. త్రిపుర తూర్పు లోక్‌సభ స్థానం నుండి సిట్టింగ్ ఎంపి రేవతికి టికెట్ నిరాకరించిన బిజెపి, ఆ స్థానంలో కీర్తి సింగ్ దేవ్ వర్మను అభ్యర్థిగా ప్రకటించింది. మాణిక్యం రాజ కుటుంబానికి చెందిన కీర్తిసింగ్ దేవ్, తిప్ర మోతా పార్టీ నేత ప్రద్యోత్ దేవ్ వర్మకు అక్క. తిప్ర మోత పార్టీ ఇటీవల ఎన్‌డిఎ కూటమిలో చేరి రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. పశ్చిమ త్రిపుర నియోజకవర్గం నుంచి రాజ్యసభ ఎంపి విప్లవ్ కుమార్ దేవ్ ను బరిలోకి దింపింది.

హింసే సమస్య

రాష్ట్రంలో నిరుద్యోగం ప్రధాన అంశంగా ఉంది. ధరలు పెరుగుదల వంటి అనేక సమస్యలను సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగ నియామకాల్లో వైఫల్యాలను లేవనెత్తుతున్నారు. అలాగే రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెచ్చరిల్లుతున్నాయి. రాజకీయ హింస, దౌర్జన్యాలు పెరిగాయి. సిపిఎం, వామపక్ష కార్యకర్తలపై దాడులు, హత్యలు, సిపిఎం, ప్రజా సంఘాల కార్యాలయాలపై దాడులు వంటివి నిత్యం జరుగుతున్నాయి. ప్రతిపక్షాలను బలహీనం చేసేందుకు బిజెపి అనేక రాకాల దాడులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలను సజావుగా స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి వామపక్ష కూటమి విజ్ఞప్తి చేసింది.

సామాజిక పరిస్థితి

త్రిపురలో అత్యధికంగా గిరిజనులున్నారు. రాష్ట్ర రాజకీయలను గిరిజనులే నిర్ణయిస్తారు. రాష్ట్రంలో ఎస్టి 31.76 శాతం, ఒబిసి 24.48 శాతం, ఒసి 25 శాతం, ఎస్సి 17.83 శాతం ఉన్నారు. హిందువులు 83.40 శాతం, ముస్లిం 8 . 6 0 శాతం, క్రైస్తవులు 4.35 శాతం, బౌద్ధులు 3.41 శాతం ఉన్నారు.

గిరిజనులలో త్రిపురి లేదా 'దెబ్బర్‌మాన్' కమ్యూనిటీ దాదాపు యాభై శాతం ఉంటారు. అయితే గిరిజనేతర జనాభా బెంగాలీలు, చాలా తక్కువ సంఖ్యలో మెయిథీ, విష్ణుప్రియ మణిపురిలు వివిధ కులాలు, ఉప కులాలకు చెందినవారిగ ఉన్నారు.

అసెంబ్లీ ఉప ఎన్నికల్లో సిపిఎం పోటీ

రాంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికకు సిపిఎం అభ్యర్థి రతన్ దాస్ పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 19న మొదటి దశ లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా జరగనుంది. గత ఏడాది డిసెంబర్‌లో బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే సూరజిత్ దత్తా మరణించడంతో రాంనగర్ స్థానం ఖాళీ అయింది.

దిండిగల్‌లో ఎర్ర జెండా

సిపిఎం అభ్యర్థి ఆర్. సచ్చిదానందం

చెన్నయ్ నుంచి ప్రత్యేక ప్రతినిధి

తమిళనాడులోని దిండిగల్ లోక్‌సభ నియోజకవర్గంలో ఈసారి ఎర్ర జెండా ఎగరనున్నది. సిపిఎం తరపున ఆర్.సచ్చిదానందం బరిలో దిగారు. ఇప్పటికే ప్రచారం హోరెత్తిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపుతూ రాష్ట్రాలపై దాడిని, ప్రజాస్వామ్య, లౌకికవాదం, రాజ్యాంగం, సమాఖ్యావాదంపై దాడిని ఖండిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఆయన తరపున సినీనటి రోహిణి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, రాష్ట్ర నేతలు ప్రచారం చేస్తున్నారు.

పర్యాటక కొడైకెనాల్ ఇక్కడే

దిండిగల్ లోక్‌సభ నియోజకవర్గంలో మలయాళీలకు ఆ మాటకొస్తే తెలుగు రాష్ట్రాలకు, దేశ, విదేశీ పర్యటలకులకు సుపరిచితమైన పళని, కొడైకెనాల్ ఉన్నాయి. 2019లో డిఎంకెకు చెందిన పి వేలుసామి ఐదు లక్షల ఓట్ల మెజారిటీతో దిండిగల్ నుంచి గెలుపొందారు. ఈసారి డిఎంకె సారథ్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌లో భాగంగా సిపిఎం పోటీ చేస్తోంది. అభ్యర్థిగా జిల్లా కార్యదర్శి ఆర్.సచ్చిదానంద్ ఉన్నారు. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో అమ్ము స్వామినాథన్‌ను లోక్‌సభకు పంపిన దిండిగల్‌లో ఇప్పుడు 18,66,403 మంది ఓటర్లు ఉన్నారు.

సిపిఎంకు బలమైన పునాది

2019లో ఎన్డిఎ ప్రధాన మిత్రపక్షంగా ఉన్న అన్నాడిఎంకె ఈసారి విడిగా పోటీ చేస్తోంది. సచ్చిదానంద్ గెలుపు ఖాయమని అంటున్నారు. ఎస్డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెల్లయి ముబారక్ అన్నాడిఎంకె తరపున రెండు ఆకుల గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఈ సీటును బిజెపి మిత్రపక్షమైన పిఎంకెకి కేటాయించారు. పిఎంకె అభ్యర్థి తిలక్ భామ. వ్యవసాయ, పారిశ్రామిక కేంద్రమైన దిండిగల్‌లో సిపిఎంకు బలమైన పునాది ఉంది. పళని, ఒట్టెంఛత్రం, ఏత్తూరు, నిలకోట, నట్టం, దిండిగల్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం డిఎంకె, అన్నాడిఎంకెకి ఎమ్మెల్యేలు ముగ్గురు చొప్పున ఉన్నారు. దిండిగల్‌లో 1967, 1977, 1989, 2001, 2006, 2011 ఎన్నికల్లో సిపిఎం ప్రతినిధులు విజయం సాధించారు. 1977, 1980, 1989 అసెంబ్లీ ఎన్నికలలో కూడా పళని లో సిపిఎం ప్రాతినిధ్యం వహించింది.



తొలి దశలో కేవలం 8 శాతం

మహిళా అభ్యర్థులు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న జరగనుంది. మొదటి దశలో 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 లోక్‌సభ స్థానాల్లో 1,625 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో 134 మంది (8 శాతం) అభ్యర్థులు మాత్రమే మహిళలు ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం అభ్యర్థుల్లో దాదాపు 9 శాతం (726) మంది మహిళలు ఉన్నారు. వీరిలో 78 మంది మాత్రమే 17వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మొదటి దశలో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మిజోరం, అండమాన్ నికోబార్ దీవుల్లో ఒకరు, ఇద్దరు మహిళా అభ్యర్థులను నిలబెట్టాయి. మరోవైపు, మణిపూర్, నాగాలాండ్, లక్షద్వీప్, ఛత్తీస్‌గఢ్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్‌తో సహా ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఒక్క మహిళా అభ్యర్థి కూడా బరిలో లేరు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఒక మహిళా అభ్యర్థిని మాత్రమే నిలబెట్టారు. బీహార్ 3, మధ్యప్రదేశ్ 7, మహారాష్ట్ర 7, మేఘాలయ 2, పుదుచ్చేరి 3, రాజస్థాన్ 12, సిక్కిం 1, ఉత్తరప్రదేశ్ 7, ఉత్తరాఖండ్ 4, పశ్చిమ బెంగాల్ 4 మహిళా అభ్యర్థులు బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల మొదటి దశలో తమిళనాడులో అత్యధిక సంఖ్యలో మహిళా అభ్యర్థులను నిలబెట్టారు. అంటే 950 మంది అభ్యర్థుల్లో 76 మంది మహిళలు ఉన్నారని ఈసి డేటా స్పష్టం చేసింది.

ఎన్నికల ప్రచారంలో ములాయం మనుమరాలు



లక్నో : సమాజ్‌వాదీ నేత ములాయంసింగ్ యాదవ్ కుటుంబం నుంచి కొత్త నాయకురాలు ఎన్నికల ప్రచారంలో పాల్గొని అందరినీ ఆకర్షిస్తున్నారు. ములాయం కుమారుడు, యుపి మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ కుమార్తె అదితి తన ప్రచారంలో అందరినీ ఆకట్టుకుంటోంది. ఆమె తన తల్లి డింపుల్‌తో కలిసి బీవర్ ప్రాంతంలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుంటోంది. చిన్నవయస్సు నుంచే రాజకీయ పాఠాలు నేర్చుకుంటోందని ఆమెను చూసిన వారు భావిస్తున్నారు. ములాయంసింగ్ యాదవ్ మరణానంతరం మెయిన్‌పురి లోక్‌సభ నుంచి డింపుల్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.. 1996 నుంచి ఈ స్థానంలో ములాయం కుటుంబానికి ఓటమి లేదు. తొలితరం ములాయం సింగ్‌తో పాటు ఆయన సోదరులు శివపాల్ సింగ్, రామ్ గోపాల్‌సింగ్ యాదవ్‌లు రాజకీయాల్లో ఉండగా, రెండో తరం ములాయం సింగ్ కుమారుడు అఖిలేష్ యాదవ్ కోడలు డింపుల్, మేనల్లుడు ధర్మేంద్ర యాదవ్ రాజకీయాల్లోనే ఉన్నారు. మూడోతరం మనువడు తేజ్ ప్రతాప్ సింగ్ యాదవ్ 2014 ఉప ఎన్నికల్లో మెయిన్‌పురి నియోజకవర్గంలో పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు తాజాగా మనవరాలు అదితి కూడా రాజకీయ పాఠాలు నేర్చుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది.

తొలి దశ ఎన్నికల్లో అత్యంత ధనిక అభ్యర్థి నకుల్‌నాథ్




న్యూఢిల్లీ : ఏప్రిల్ 19న జరగబోయే లోక్‌సభ తొలిదశ ఎన్నికల అభ్యర్థుల్లో నకుల్‌నాథే అత్యంత ధనిక అభ్యర్థని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) వెల్లడించింది. సుమారు రూ.717 కోట్ల ఆస్తులున్న ఈయన మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్‌నాథ్ కుమారుడు. ఈ జాబితాలో నకుల్ తర్వాత రూ.662 కోట్ల ఆస్తులతో తమిళనాడు ఎఐఎడిఎంకె అభ్యర్థి అశోక్ కుమార్ నిలిచారు. బిజెపి అభ్యర్థి టి. దేవనాథన్ యాదవ్‌కు రూ.304 కోట్ల ఆస్తులున్నాయని ఎడిఆర్ వెల్లడించింది.

మూడవ దశ ఎన్నికల నోటిఫికేషన్ జారీ

ఈ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మూడోదశ పోలింగ్ నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం జారీ చేసింది. మొత్తం 12 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 94 లోక్‌సభ నియోజకవర్గాలకు మే 7న పోలింగ్ నిర్వహించనుంది. ఈ నెల 12 నుంచి 19 వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోడానికి గడువు నిచ్చింది. అసోం–4, బీహార్–5, చత్తీస్‌గడ్–7, గోవా–2, గుజరాత్–26, కర్ణాటక–14, మధ్యప్రదేశ్–8, మహారాష్ట్ర–11, ఉత్తర ప్రదేశ్–10, పశ్చిమబెంగాల్–4, దాద్రానగర్ హవేలీ అండ్ డామన్ డయ్యూ–2, జమ్ముకాశ్మీర్–1 స్థానాలకు మూడవ దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదలే ప్రధాన సమస్యలు!

- ముస్లింలు, దళితులు, ఆదివాసీలపై మరింత ప్రభావం
- పెచ్చరిల్లిన అవినీతి, తగ్గిన అభివృద్ధి
- దేశ ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న అంశాలివే
- ఎన్నికల ముందు సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : నిరుద్యోగం, ధరల పెరుగుదల దేశంలో దాదాపు సగం మంది ఓటర్లను తీవ్రంగా ఆందోళన పడేలా చేస్తున్న అంశాలుగా వున్నాయని సిఎస్‌డిఎస్–లోక్‌నీతి ఎన్నికల ముందు సర్వేలో వెల్లడైంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందుగా ఈ సర్వేను నిర్వహించారు. సర్వే చేసిన వారిలో దాదాపు మూడింట రెండు వంతుల మంది ఓటర్లు ఉద్యోగాలు దొరకడం తీవ్రమైన సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా సర్వే చేసిన వారి సంఖ్య 62శాతంగా వుండగా, ఇలా ఆందోళన వెలిబుచ్చిన వారి సంఖ్య నగరాల్లో 65శాతంగా వుంది. గ్రామాల్లో, పట్టణాల్లో ఈ సంఖ్య వరుసగా 62, 59శాతంగా వున్నాయి. అలాగే 65శాతం మంది పురుషులు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, మహిళలు 59శాతం మంది వున్నారు. ఉద్యోగాలు రావడం సులభంగానే వుందని చెప్పినవారు కేవలం 12శాతం మందే వున్నారు.

ఈ ఆందోళన ముస్లింల్లో మరీ ఎక్కువగా వుంది. ఉద్యోగాలు రావడం చాలా కష్టంగా వుందని 67శాతం మంది ముస్లింలు వాపోయారు. హిందువుల్లో ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్న ఇతర వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన వారు కూడా దాదాపు ఇదే సంఖ్యలో వున్నారు. ఒబిసిలు, ఎస్‌సిల్లో 63శాతం మంది, ఎస్‌టిల్లో 59శాతం మంది ఉద్యోగం సంపాదించడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. హిందువుల్లో అగ్ర వర్ణాల వారు 17శాతం మంది తాము ఉద్యోగాలు సులభంగా సంపాదిస్తున్నామని అభిప్రాయపడ్డారు. కాగా మొత్తంగా హిందువుల్లో 57శాతం మంది ఉద్యోగాలు రావడం మరీ కష్టంగా వుందని వ్యాఖ్యానించారు.

ఆకాశన్నంటుతున్న ధరలు

ఇక ధరల పెరుగుదలపై వ్యక్తమైన అభిప్రాయాలు నిరుద్యోగానికి అద్దం పడుతున్నాయి. ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయని ఏకంగా 71శాతం మంది అభిప్రాయపడ్డారు. పేదల్లో ఈ సంఖ్య 76శాతంగా వుండగా, ముస్లింలు, ఎస్‌సిల్లో ఈ సంఖ్య వరుసగా 76, 75శాతాలుగా వున్నాయి.

ఈ రెండు కీలకాంశాలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు, ఆందోళనలు చూస్తుంటే మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా ఓటర్లు ఆందోళన పడుతున్నారని స్పష్టమవుతోంది. ఉద్యోగావకాశాలు కుంచించుకుపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కారణమని చెబుతున్న వారిసంఖ్య దాదాపు సమానంగా వుందని సర్వేలో వెల్లడైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని పేర్కొంటున్నవారు వరుసగా 17, 21 శాతంగా వుండగా, రెండు ప్రభుత్వాలు కారణమని చెప్పేవారు 57శాతం మంది వున్నారు. అలాగే ధరల పెరుగుదల విషయంలో కూడా కేంద్రానిదే బాధ్యత అన్నవారు 26శాతం మంది వుండగాద, రాష్ట్రాలదే తప్పన్న వారు 12శాతం మంది వున్నారు. రెండు ప్రభుత్వాలదీ బాధ్యత వుందన్నవారు 56శాతం మంది వున్నారు.

నాణ్యత గల జీవితం

తాము చాలా లేదా కొంత మెరుగైన జీవితాన్నే అనుభవిస్తున్నామని దాదాపు 48శాతం మంది చెప్పగా, ఎలాంటి మార్పు లేకుండా జీవితం సాగుతోందని 14శాతం మంది చెప్పారు. గత ఐదేళ్ళలో పరిస్థితులు అధ్వాన్నంగా మారాయని దాదాపు 35శాతం మంది తెలిపారు. తమ అవసరాలు తీర్చుకోగలుగుతున్నామని, తమ ఇంటి అవసరాల కోసం కేటాయించిన మొత్తంలో నుండి కొంత పొదుపు చేసుకోగలుగుతున్నామని కేవలం 22శాతం మందే చెప్పారు.

కాగా అవసరాలు తీర్చుకోగలిగినా, పొదుపు చేయలేకపోతున్నామని 36శాతం మంది చెప్పారు. అవసరాలు తీర్చుకోవడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిఇ 23శాతం మంది చెప్పగా, తమ అవసరాలేమీ తీర్చుకోలేకపోతున్నామని చెప్పినవారు 12శాతం మంది వున్నారు.

అభివృద్ధి శూన్యం

అసలు ఈ ఆందోళనలతో సంబంధమేమీ లేకుండా సర్వే చేసినవారిలో దాదాపు సగం మంది గత ఐదేళ్లలో అభివృద్ధి అసంపూర్తిగానే వుందని అభిప్రాయపడ్డారు.

పెచ్చరిల్లిన అవినీతి

అవినీతి బాగా పెరిగిపోయిందని మెజారిటీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 55శాతం మంది ప్రజలు అవినీతి పెచ్చరిల్లిందని ఫిర్యాదు చేయగా, 2019లో ఎన్నికల ముందు జరిగిన సర్వేలో అవినీతి గురించి ఆందోళన చెందినవారు 40శాతం మందే వున్నారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 15శాతం పెరగడం గమనార్హం. అదే సమయంలో 2019 సర్వేలో 37శాతం మంది అవినీతి తగ్గిందని చెప్పారు. ఆ సంఖ్య ఇప్పుడు కేవలం 19శాతంగానే వుంది. అలాగే ఈ విశృంఖల అవినీతికి కారణం కేంద్రమేనన్నవారు 25శాతం మంది వుండగా, రాష్ట్రాలదే బాధ్యతన్నవారు 16శాతం మంది వున్నారు. రెండు ప్రభుత్వాలు కారణమేనని చెప్పినవారు 56శాతం మంది వున్నారు.




కలం బాణాలు

చంద్రబాబు నివాసంలో ఎన్డీఎ భేటీ

అసలే అంతంత సీను
మళ్ళీ సీట్ల మార్పు
అతుకుల పొత్తును
నడిపే చంద్రబాబు నేర్పు

ఎట్టకేలకెలాగొలా
రాజు కొక్క టికెటు
ఎంపి పోయి ఎమ్మెల్యే
నిలబడింది వికెటు



బిజెపి ముందు మమ్మల్నే అడిగింది

రాష్ట్రానికి దేశానికి
చెప్పలేని కీడు
మోడీ గారితో మాకూ
చుట్టరికం చూడు

మేమంటే మేమంటూ
టీడీపీ వైసీపీ
మేనాలో మేలముగా
ఏలుతోంది బిజెపి

మార్గదర్శి తీర్పు పై ఉండవల్లి సంతోషం



ఎన్నాళ్ళో ఉండవల్లి
వెంటాడిన కేసు
చివరాఖరికిటే మొగ్గె
న్యాయదేవి తాసు

ఇదిగిదిగో మీకేలే
లైఫ్ టైము అవార్డు
రామోజీ చిత్రంతో
అందుకోండి రివార్డు

- తె.ర



టిడిపి కంచుకోటపై వైసిపి పాగా వేసేనా?

- 2019లో తూర్పు గోదావరి జిల్లాలో రెండు సీట్లకే పరిమితమైన టిడిపి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి కంచుకోటపై వైసిపి పాగా వేసేందుకు పావులుకదుపుతోంది. 2014 ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లాలో క్లీన్‌స్వీప్ చేసిన టిడిపికి అడ్డుకట్ట వేసేందుకు వైసిపి శతవిధాలా ప్రయత్నించి విఫలమైంది. 2019లో ఐదుచోట్ల వైసిపి జెండాను ఎగురవేసింది. ఈసారి ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు మార్పులు చేర్పులతో ముందుకు సాగుతోంది. ఇదే సమయంలో పూర్వవైభవాన్ని తిరిగి పొందేందుకు పొత్తులతో టిడిపి ముందుకెళ్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో 7 నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు స్థానం ఉంది. ప్రస్తుతం ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానంలో వైసిపి పోటీ చేస్తుండగా, టిడిపి నాలుగు స్థానాలు, బిజెపి 1, జనసేన రెండు అసెంబ్లీ స్థానాల్లో, పార్లమెంటుకు బిజెపి పోటీ పడుతుంది.

2019లో ఐదు స్థానాల్లో వైసిపి, రెండు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. పార్లమెంటు స్థానాన్ని వైసిపి చేజిక్కించుకుంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం పార్లమెంటు స్థానానికి వైసిపి నుంచి గూడూరు శ్రీనివాస్, బిజెపి నుంచి పురందేశ్వరి, కాంగ్రెస్ నుంచి పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గిడుకు రుద్రరాజు పోటీలో ఉన్నారు. వైసిపి అభ్యర్థి గూడూరు శ్రీనివాస్ మొదటి సారి ఎన్నికల బరిలో నిల్చున్నారు.

రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా ఎంపి మార్గాని భరత్‌రామ్, టిడిపి నుంచి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బోడా వెంకట్ బరిలో ఉన్నారు. ఎంపి భరత్‌పై అవినీతి ఆరోపణలు, ప్రజల్లో వ్యతిరేకత ఉంది. వీటినే టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు ప్రచారాస్త్రాలుగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. ఎలాగైనా టిడిపి కంచుకోటపై వైసిపి జెండాను ఎగురవేయాలని అధికార పార్టీ పావులు కదుపుతోంది. టిడిపి, వైసిపి గాలిలోనూ కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. అననుకూల సమయంలోనూ గత ఎన్నికల్లో 14 వేలకు పైగా ఓట్లు సాధించారు.

రాజమహేంద్రవరం రూరల్‌లో వైసిపి నుంచి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిడిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి బరిలో ఉన్నారు. ఇక్కడ జనసేనకు సీటు కేటాయించకపోవడంతో జనసేనలో



నేతల్లో కొంత అసంతృప్తి ఉంది. మంత్రి వేణు స్థానికేతరుడు, నియోజకవర్గంలో అంత పట్టు లేదు.

రాజానగరం నుంచి వైసిపి అభ్యర్థిగా సిట్టింగు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జనసేన నుంచి బత్తుల బలరామకృష్ణ పోటీలో ఉన్నారు. ఇక్కడ టికెట్‌ను జనసేనకు కేటాయించడంపై టిడిపి శ్రేణులు అసంతృప్తితో ఉన్నాయి. జనసేనకు సహకరించబోమని ప్రకటించారు. అనంతరం అధిష్టానం నిర్ణయంతో పైకి కలిసి పనిచేస్తున్నా అక్కడక్కడా అసంతృప్తులు భగ్గుమంటున్నాయి. జక్కంపూడి రాజా, అతని సోదరునిపై నియోజకవర్గంలో వ్యతిరేకత ఉంది. అవినీతి ఆరోపణలతోపాటు బ్లేడ్ బ్యాచ్‌లను పెంచిపోషిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

అనపర్తి నుంచి వైసిపి అభ్యర్థిగి సిట్టింగు ఎమ్మెల్యే సత్తిసూర్యనారాయణరెడ్డి, బిజెపి నుంచి మాజీ సైనికుడు ములగపాటి శివరామకృష్ణరాజు బరిలో ఉన్నారు. ఇక్కడ మొదటిగా టిడిపి టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కేటాయించారు. అనంతరం ఆయన్ను కాదని బిజెపికి సీటు ఇచ్చారు. దీంతో నల్లమిల్లి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కార్యకర్తలు, ప్రజల సూచనల మేరకు స్వతంత్రంగా పోటీలో ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో బిజెపి కేడర్ చాలా తక్కువ. టిడిపి ఓట్లు బదిలీ అయ్యే అవకాశం కూడా కనిపించట్లేదు.

కొవ్వూరు నుంచి వైసిపి అభ్యర్థిగా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పోటీలో ఉన్నారు. వీరిద్దరూ స్థానికేతరులు. టిడిపి కేడర్‌లో గ్రూపుల పోరు నాయకులకు తలనొప్పిగా మారింది. నిడదవోలు నుంచి వైసిపి అభ్యర్థిగా సిట్టింగు ఎమ్మెల్యే జి శ్రీనివాసనాయుడు, జనసేన నుంచి కందుల దుర్గేష్ బరిలో ఉన్నారు. కందుల దుర్గేష్ స్థానికేతరుడు, జనసేన కేడర్ కూడా తక్కువగా ఉంది. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు టికెట్‌ను ఆశించి భంగపడ్డారు. అధిష్టానం సూచనల మేరకు జనసేన అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. గోపాలపురం నుంచి వైసిపి అభ్యర్థిగా హోంమంత్రి తానేటి వనిత, టిడిపి నుంచి మద్దిపాటి వెంకటరాజు పోటీలో ఉన్నారు. మద్దిపాటి స్థానికేతరుడు. అతని అభ్యర్థిత్వాన్ని జడ్‌పి మాజీ ఛైర్మన్ బాపిరాజు గ్రూపు వ్యతిరేకిస్తుంది. గ్రూపుల పోరు రోజురోజుకూ పెరగడంతో టిడిపిలో ముసలం ఏర్పడింది. వైసిపి అభ్యర్థి తానేటి వనిత గతంలో ఇక్కడ టిడిపి నుంచి పోటీ చేసి గెలిచారు. ఆమె తండ్రి కూడా ఇక్కడ్నుంచే పోటీ చేసి ఎమ్మెల్యేగా పనిచేశారు.

కూటమిలో కుమ్ములాటలు

జిల్లాలో కూటమిలో కుమ్ములాటలు చోటుచేసుకుంటున్నాయి. రాజానగరం, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురంలో కూటమి అభ్యర్థుల మధ్య సఖ్యత లోపించింది. రాజానగరం నియోజకవర్గం కోరుకొండలో ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కూటమి పార్టీల పొరపొచ్చాలు మరోమారు రచ్చకెక్కాయి. ఈ వేదికపై ఏర్పాటుచేసిన బేనర్‌పై టిడిపి ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి ఫొటో లేకపోవడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదే వేదికపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఉండగానే టిడిపి నాయకులు ఫ్లెక్సీని చించి నిరసన తెలిపారు. దీంతో సమావేశం అర్ధాంతరంగా రద్దయ్యింది. అనపర్తిలో బిజెపికి సీటు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. స్వతంత్రంగా పోటీకి సై అన్నారు. తల్లిని రిక్షాలో లాగుతూ నియోజకవర్గంలో తిరిగారు. దీంతో ఈ సీటుపై కూటమి మరో నిర్ణయం చేసే అవకాశం ఉంది. గోపాలపురంలో టిడిపి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు అభ్యర్థిత్వాన్ని అక్కడ జడ్‌పి మాజీ ఛైర్మన్ బాపిరాజు వర్గీయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల రోడ్‌షోలో పాల్గొన్న టిడిపి అధినేత చంద్రబాబు కాన్వాయ్‌ను సైతం వారు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ ఘటనపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిడదవోలులో స్థానికేతరుడైన జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్‌కు టికెట్ కేటాయించడంతో టిడిపి కేడర్ అసంతృప్తితో ఉంది. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి వర్గీయులు టిడిపి ఫ్లెక్సీలు, జెండాలను దహనం చేసి నిరసన తెలిపారు.

సత్యసాయి జిల్లాలో

నువ్వా..నేనా..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సత్యసాయి జిల్లాలో రాజకీయాలు నువ్వా.. నేనా.. అన్నట్టుగా సాగుతున్నాయి. ఈ జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానముంది. ఇక్కడ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం మినహా తక్కిన ఆరింటిలోనూ వైసిపియే గెలుపొందింది. పార్లమెంటు స్థానంలో సైతం వైసిపినే గెలుపొందింది. బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం నుంచి వరుసగా 2014, 2019లో రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ గెలిస్తే హ్యాట్రిక్ విజయం కానుంది. హిందూపురం అసెంబ్లీ పరిధిలో వైసిపిలో ఇప్పటికీ గ్రూపు తగాదాలు నడుస్తూనే ఉన్నాయి. అంతకు మునుపు మహమ్మద్ ఇక్బాల్ పోటీ చేశారు. ఆయన్ను గతేడాదిలో మార్చి దీపికను తీసుకొచ్చారు. ఆమె ఇప్పుడు హిందూపురం వైసిపి అభ్యర్థిగా బరిలో ఉంది. ఆమెకు స్థానిక నాయకుల మధ్య దూరం తగ్గించేందుకు రాయలసీమ పార్టీ ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా ప్రయత్నాలు చేశారు. ఇవి కొలిక్కి వచ్చాయి. ఈసారి వైసిపి విజయం సాధిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. టిడిపి నాయకులు మాత్రమే హిందూపురం టిడిపి కంచుకోట అని చెబుతున్నారు. ఏది ఏమైనా ఇద్దరి మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లుగానే నడుస్తోంది. ఇక ధర్మవరం నియోజకవర్గం టిడిపి, బిజెపి పొత్తుల్లో భాగంగా బిజెపికి కేటాయించారు. మాజీ ఎమ్మెల్యే జి.సూర్యనారాయణకు టిక్కెట్టు ఉంటుందని ముందుగా భావించారు. అయితే



చివరి నిమిషంలో ఆయనకు కాకుండా సత్యకుమార్‌కు టిక్కెట్టు కేటాయించారు. దీంతో స్థానిక నాయకుడైన జి.సూర్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే జరిగితే బిజెపి నామ మాత్రపు పోటీకి పరిమితం అవుతుంది. సూర్యనారాయణ, వైసిపి మధ్యనే పోటీ కొనసాగే అకవాశముంది. కదిరి అసెంబ్లీ టిక్కెట్టును వైసిపి మైనార్టీ నాయకుడు మక్బుల్‌కు కేటాయించింది. సిట్టింగు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి వైసిపికి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికల్లో సహకరించడం అనుమానంగానే ఉంది. టిడిపి ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు కేటాయించింది. దీంతో వైసిపి నుంచి టిడిపికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తిరిగి వైసిపిలోకే చేరారు. ఇది టిడిపికి కొంత వరకు నష్టం చేకూర్చే అవకాశముంది. మడకశిర టిడిపిలో అసమ్మతి తీవ్ర స్థాయిలో ఉంది. టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్‌ను మార్చాలని ఆ పార్టీలో కొంత మంది నాయకులు పట్టుబడుతున్నారు. వైసిపి ఇక్కడ కూడా సామాన్యమైన వ్యవసాయ కూలీ లక్కప్పకు టిక్కెట్టును కేటాయించింది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్ కూడా గట్టిపోనే ఇచ్చే అవకాశముంది. పెనుకొండలో మాజీ మంత్రి ఉషచరణ్ శ్రీ బరిలోనున్నారు. కళ్యాణదుర్గం నుంచి ఇక్కడికి మార్పులో భాగంగా ఆమె వచ్చారు. ఆమె తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తూ పోతున్నారు. టిడిపి ముందున్న మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథిని హిందూపురం పార్లమెంటుకు పంపించి, సవితమ్మను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దింపింది. రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో పరిటాల సునీత టిడిపి తరపున బరిలో ఉండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వైసిపి నుంచి బరిలోనున్నారు. ఇద్దరి మధ్య పోటీ నువ్వా...నేనా అన్నట్టుగా ఉంది. పుట్టపర్తిలో సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మరోసారి వైసిపి తరుపున బరిలో ఉండగా, టిడిపి తరుపున మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోడలు సింధూరరెడ్డి బరిలోనున్నారు. ఇక్కడ కూడా ఇద్దరి మధ్య పోటీ నువ్వానేనా అన్నట్లు ఉంది.

నెల్లూరులో సైరా!

- టిడిపి, వైసిపి నువ్వా నేనా
- రసవత్తంగా సింహపురి రాజకీయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాలో హోరాహోరీ ఎన్నికల వేడి సాగుతోంది. టిడిపి, వైసిపి నువ్వా నేనా అన్నట్లు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. జిల్లాలో ఒక పార్లమెంటు, 8 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి టిడిపి తరపున వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి తరపున విజయసాయిరెడ్డి పోటీ పడుతున్నారు. ఇద్దరు ఎంపిలు నెల్లూరు జిల్లా వాసులే. ఇద్దరు నెల్లూరు పెద్దారెడ్లు, ఆర్థికంగా బలమైన వ్యక్తులు రావడంతో రాష్ట్ర రాజకీయాలు మొత్తం సింహపురి వైపు చూస్తున్నాయి. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా వ్యక్తులు పోటీపడుతున్నారు. నగదు వరదల్లా పారుతుంది. కందుకూరు టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి అభ్యర్థిగా బుర్రా మధుసూదన్‌యాదవ్, ఇండియా ఫోరం అభ్యర్థిగా గౌస్‌మొహిద్దీన్ రంగంలో ఉన్నారు. టిడిపి



అభ్యర్థి కొత్తవారు కావడంతో సీనియర్లు వ్యతిరేకిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్, పోతుల రామారావు ఆయనను వ్యతిరేకిస్తున్నారు. ఇంటూరి సోదరుడు ఇంటూరి రాజేష్ కూడా వ్యతిరేకిస్తున్నారు. టిడిపికి అనుకూల పరిస్థితులున్నప్పటికీ గ్రూపులతో ఇబ్బందులు పడుతున్నారు.

వైసిపి అభ్యర్థిగా కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ కందుకూరు నుంచి పోటీలో ఉన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వ్యతిరేకిస్తున్నా మౌనంగా ఉన్నారు. కావలి నుంచి వైసిపి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, టిడిపి నుంచి కొత్త అభ్యర్థి కావ్యకృష్ణారెడ్డి పోటీ పడుతున్నారు. నిన్నటి వరకు వైసిపికి దూరమైన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లెమాల సుకుమార్‌రెడ్డి వైసిపిలో చేరారు. దీంతో ఆ పార్టీకి కొంత కలిసి వచ్చింది.

టిడిపి కొత్త అభ్యర్థికి టికెట్ ఇవ్వడంతో కొందరు నాయకులు కావ్యకృష్ణారెడ్డికి అనుకూలంగా పనిచేయడం లేదని తెలుస్తోంది. ఉదయగిరి నుంచి టిడిపి తరపున ఎన్‌ఆర్‌ఐ కాకర్ల సురేష్, వైసిపి తరపున మేకపాటి రాజారెడ్డి పోటీ పడుతున్నారు. ఇద్దరు కొత్త అభ్యర్థులే. టిడిపిలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు గ్రూపు కాకర్ల సురేష్‌కు సహకరించడం లేదు. స్థానికంగా సమన్వయ లోపం కనిపిస్తుంది. వైసిపి అభ్యర్థి విషయంలో మేకపాటి కుటుంబంలో విభేదాలున్నాయి. ఇండియా ఫోరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఆత్మకూరు నుంచి మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి టిడిపి తరపున రంగంలో ఉన్నారు. ప్రస్తుతం వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీలో ఉన్నారు. విక్రమ్‌రెడ్డి గత కొంత కాలంగా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆనం రామనారాయణరెడ్డి ప్రస్తుతం వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్నారు. నిన్నమొన్నటి వరకు వెంకటగిరి నుంచి పోటీ చేస్తారని భావించారు. అందువల్ల ఆనం రామనారాయణరెడ్డి పెద్దగా నియోజకవర్గంలో తిరగలేదు. ఇటీవల ఆత్మకూరు అభ్యర్థిగా ప్రకటించడంతో ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటున్నారు. వీరిద్దరి మధ్య గట్టి పోటీ నెలకొంది.

ఇండియా ఫోరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కోవూరు వైసిపి నుంచి ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కొత్త అభ్యర్థిగా టిడిపి నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రావడంతో ప్రసన్నతోపాటు నడిచిన అనేకమంది నేతలు టిడిపిలో చేరారు. నెల్లూరు టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి పి నారాయణ పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి కొత్త అభ్యర్థి ఖలీల్ అహ్మద్ పోటీ చేస్తున్నారు. ఈయన మాజీ మంత్రి అనిల్‌కుమార్ అనుచరుడు. నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థిగా ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. సర్వేపల్లి టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైసిపి అభ్యర్థిగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఇరుపార్టీలు నువ్వానేనా అన్నట్లు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం నువ్వానేనా అన్నట్లు సింహపురి రాజకీయం సాగుతోంది.

వైసిపికి హెనీ క్రిస్టినా దంపతులు రాజీనామా

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్‌పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా ఆమె భర్త సురేష్ కుమార్ వైసిపి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. 2014లో క్రిస్టీనా తాడికొండ అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌పై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో 7564 ఓట్లు తేడాతో ఆమె ఓటమి చెందారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి హెనీ క్రిస్టీనాకు ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్‌పి ఛైర్‌పర్సన్ పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆమె ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్తగా ఉన్న ఆమె భర్త సురేష్ కుమార్ తాడికొండ అసెంబ్లీ సీటు దక్కుతుందని ఆశించారు. కానీ వైసిపి ఆయనను తప్పించి ఆ స్థానం ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి మేక తోటి సుచరితకు కేటాయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో కత్తెర దంపతులు వైసిపి క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేశారు. హార్వెస్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా




కార్యక్రమాలు నిర్వహిస్తూ వైసిపిలో చేరిన క్రిస్టినా దంపతులు పార్టీని వీడడం తాడికొండ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

ప్రజాశాంతి పార్టీకి కుండ గుర్తు కేటాయింపు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఎన్నికల సంఘం ప్రజాశాంతి పార్టీకి కుండ గుర్తు కేటాయించినట్టు ఆ పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్ తెలిపారు. విశాఖ రైల్వే న్యూకాలనీలోగల ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి కుండ గుర్తు కేటాయించిన ఎన్నికల సంఘం అధికారులకు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ గెలిస్తే విద్య, వైద్య సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు అనుబంధంగా కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ భూములను అమ్మేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తమకూ ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.




1972 ఎన్నికలు - వేర్పాటు ఉద్యమాలు - రాష్ట్రపతి పాలన

1967 ఎన్నికల అనంతరం.. దాదాపు పన్నెండేళ్లకే 1956నాటి పెద్ద మనుషుల ఒప్పందం (హైదరాబాద్ స్టేట్ ఆంధ్రలో విలీనం చేసే సందర్భంలో ఏర్పాటైంది) ఉల్లంఘించబడుతోందని తెలంగాణా ప్రాంత వాసులు, ఉద్యోగుల్లో అసంతృప్తి బయలుదేరింది. ఖమ్మం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ (కెటిపిఎస్)లో ఈ ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. 1969 జనవరి 5న నాన్ ముల్కీ ఉద్యోగులందరినీ తొలగించి స్థానిక ముల్కీలను ఉద్యోగాల్లో నియమించాలని ఉద్యమం ప్రారంభమైంది. తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కొన్ని విద్యార్థి సంఘాలు ఒకటై ఉద్యమాన్ని ప్రారంభించాయి. తెలంగాణా ప్రాంత మంత్రులు రాజీనామా చేయాలని పట్టుపట్టారు. పలుచోట్ల నిరాహారదీక్షలు మొదలయ్యాయి.

ఉద్యమ తీవ్రతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 1969 జనవరి 21న ప్రత్యేక జీవో జారీ చేసింది. పెద్ద మనుషుల ఒప్పందంలోని కొన్ని అంశాలు ఉల్లంఘనలకు గురయ్యాయని ఆ జీవోలో ప్రభుత్వం అంగీకరించింది.

ముల్కీ, బోగస్ ముల్కీలు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరున్నారో గుర్తించి వారిని ఆంధ్రప్రాంతానికి బదిలీ చేస్తామని పేర్కొంది. దీంతో ఆంధ్రప్రాంతానికి చెందిన వారు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో కోర్టు ఆ జీవోను నిలిపివేసింది. దీంతో క్రమంగా తెలంగాణా ప్రాంతంలో ఉద్యమం సమసింది. వ్యూహ ప్రతివ్యూహాల్లో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికల నాటికి తెలంగాణా ప్రాంత నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయదలిచింది. సరిగ్గా ఎన్నికలకు ఆరు నెలల ముందు తెలంగాణాకు చెందిన పి.వి.నరసింహారావును ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. ఇదీ 1972 ఎన్నికలకు పూర్వ రంగం.



వేములపల్లి శ్రీకృష్ణ | జలగం వెంగళరావు | పి.వి నరసింహారావు

కాంగ్రెస్‌కు లాభించిన ఇందిర "గరీబీ హఠావో" నినాదం

1972లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మార్చి 15న జరిగాయి. మొత్తం స్థానాలు 287. ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం అన్ని సీట్లకూ పోటీ చేసింది. 219 సీట్లు తెచ్చుకుని 52.29 శాతం ఓట్లు సాధించింది. ఇది స్వాతంత్ర్యానంతరం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సాధించిన పెద్ద ఎన్నికల రికార్డు. కేంద్రంలో ప్రధానిగా ఇందిరాగాంధీ మళ్లీ ఎన్నికయ్యారు. 1971 ఎన్నికల్లో ఆమె ఇచ్చిన "గరీబీ హఠావో" (పేదరిక నిర్మూలన) నినాదం ప్రజలను ఆకర్షించింది. పేదరికం ఎంత నిర్మూలన అయ్యిందనే విషయం పక్కన పెడితే.. ప్రజలు ఆ నినాదానికి ఆకర్షితులై 1972 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్‌కు పెద్ద మెజారిటీ ఇచ్చారు. రాజకీయ పార్టీల నుంచి గుర్తించబడిన ప్రతి పక్షం ఎంపిక కాలేదు. కానీ ఇండిపెండెంట్లు 1969 మాదిరిగా ఫలితాలు సాధిం చారు. ఈసారి 51 మంది ఇండిపెం డెంట్లు గెలుపొందారు. మొత్తం పోలయిన ఓట్లలో 32.22 శాతం సాధించారు. ఇది రాష్ట్ర చరిత్రలో ఒక రికార్డుగా చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ 74,74,225 (52.20) ఓట్లు సంపాదించింది. సిపిఐ 7 స్థానాల్లో మాత్రమే గెలిచింది. 8,54,742 (5.98 శాతం) ఓట్లు లభించాయి. సిపిఐ(ఎం) ఒక స్థానం గెలుచుకొని 4,54,036 (3.18 శాతం) ఓట్లు తెచ్చుకుంది. స్వతంత్ర పార్టీ రెండు స్థానాలను గెలుచుకొని 2,82,949 (1.98శాతం) ఓట్లు తెచ్చుకుంది.

1972లో వివిధ పార్టీల బలాబలాలు

పార్టీ	పోటీ	గెలుపు	ఓట్లు	శాతం
కాంగ్రెస్	287	219	74,74,255	52.29
సిపిఐ	59	07	8,54,742	5.98
సిపిఐ(ఎం)	32	01	4,54,036	3.18
స్వతంత్ర పార్టీ	20	02	2,82,949	1.98
ఎస్‌టిఎస్	40	01	2,37,934	1.66
ఇండిపెండెంట్లు	488	57	46,04,943	32.22

ఇండిపెండెంట్లు 57స్థానాల్లో గెలుపొందడం ద్వారా 46,04,943 (32.22 శాతం) ఓట్లు సాధించారు. ముఖ్యమంత్రిగా కాంగ్రెస్‌కు చెందిన పి.వి. నరసింహారావు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రతిపక్ష నేత బాధ్యతకు కావలసినంత సంఖ్యాబలం ఏ పార్టీకీ రానందున గుర్తించబడిన ప్రతిపక్షం లేకపోయింది. దీంతో ఒక రాజకీయ పార్టీగా సిపిఐ 7 సీట్లు సంపాదించడంతో సిపిఐ శాసనసభా పక్ష నేతగా కమ్యూనిస్టు నాయకుడు, కవి అయిన వేములపల్లి శ్రీకృష్ణ వ్యవహరించారు.

ఆంధ్రలో తలెత్తిన వేర్పాటువాదం

1969లో తెలంగాణా ఉద్యమం సందర్భంగా, తాను ఇచ్చిన తీర్పును చెల్లుబాటు కాకుండా.. ముల్కీ నియమాలను హైదరాబాదులో ఎప్పటినుండో ఉన్నందున, వాటిని అమలు చేయాలని... 1972లో వేరొక కేసులో అత్యున్నత న్యాయస్థానం భిన్నమైన తీర్పునిచ్చింది. దీంతో 'జై ఆంధ్ర' ఉద్యమం రాజుకుంది. అనేక మంది మంత్రులు రాజీనామా చేశారు. ఉద్యమం సందర్భంగా కాల్పుల్లో అనేక మంది చనిపోయారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన వారిలో ఒకరైన కాకాని వెంకటరత్నం 1972 డిసెంబరులో మరణించారు. ఈ ఉద్యమాన్ని కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా వ్యతిరేకించింది. వారిపై అనేక దాడులుజరిగాయి. ఈ దశలో ప్రభత్వం ఆరుసూత్రాల పథకం ప్రకటించింది. ఈ పథకాన్ని 'జై ఆంధ్ర ఉద్యమ కార్యాచరణ సమితి' అంగీకరించింది. ఈ క్రమంలోనే కేంద్రం, రాష్ట్రంలో 1973 జనవరి 11వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన విధించింది. అదే సంవత్సరం డిసెంబరు 10వ తేదీ వరకూ రాష్ట్రపతిపాలన కొనసాగింది. రాష్ట్రపతి పాలన ఎత్తివేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు.

- యు. రామకృష్ణ


సంపాదకీయం

అసత్యాలు, అర్ధ సత్యాలు!

ఎన్నికల కోసం ఆపదమొక్కులు గురించి చాలా విన్నాం. కాని కమలనాథులు అసత్యాలు, అర్ధ సత్యాలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించడం తీవ్రమైన విషయం. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కని నినదించి 32 మంది యువకిశోరాల ప్రాణ బలిదానంతో సాధించుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వంద శాతం వాటాలనూ అమ్మాలనే లక్ష్యంతో 2021 జనవరి 27న వ్యూహాత్మకంగా కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ ఉక్కు కార్మికులు, రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించడమేగాక విశాఖలోని శ్రామిక జనావళి మద్దతుతో నిరంతరాయంగా సాగించిన ఉద్యమం ఫలితంగా కేంద్రం ఉక్కును అమ్మలేకపోయిందన్నది పచ్చి నిజం. వాస్తవాలను కప్పిపుచ్చి స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టించడం కోసం వాటాలు అమ్మకుండా మెరుగ్గా నడిపించడానికి కేంద్రప్రభుత్వం దృష్టిపెట్టినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి ఇటీవల వ్యాఖ్యానించడం ముమ్మాటికీ ప్రజలను తప్పుదారి పట్టించడమే! కేంద్ర ప్రభుత్వంపట్ల విశాఖ ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహ జ్వాలను చల్లార్చడానికి చేసిన విఫలయత్నం తప్ప వేరు కాదు. ఇలాంటి అసత్యాలతో కార్మికులు, ప్రజలు మోసపోరని కాషాయ దళం గుర్తెరగాలి.

దేశంలోని ప్రైవేట్, పబ్లిక్ సెక్టార్ స్టీల్‌ప్లాంట్‌లన్నీ రెండేళ్లలో లాభాల్లో నడవగా విశాఖ ప్లాంట్ రెండేళ్ల నుంచి రూ.4వేల కోట్లకుపైగా నష్టాల్లోకి వెళ్లడానికి బిజెపి ప్రభుత్వ విధానాలే కారణం తప్ప వేరేముంది? దక్షిణకొరియా పోస్కోతో కేంద్రం ఎంఓయు చేసుకోవడం, మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను జిందాల్‌కు అప్పగించడం విశాఖ స్టీల్‌ను కారుచౌకగా అమ్మకానికి పెట్టే కుట్రలో భాగమే కదా! స్టీల్ ప్లాంటు అక్కడే ఉంటుందనీ భూములు ఎక్కడికీ పోవనీ గత మూడేళ్లుగా జివిఎల్ వంటి కొందరు బిజెపి నేతలు చెబుతూనేవచ్చారు. ప్రైవేట్‌కు అమ్మితే 22వేల ఎకరాల ప్లాంట్ భూములు రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు మళ్లిపోతాయని చిన్న పిల్లవానికి కూడా తెలుసు. కనుక కమలనాథులు ఇప్పటికైనా మాయమాటలు మాని నూరుశాతం అమ్మాలనే నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని, ప్లాంట్‌కు సొంత గనుల కేటాయింపు, తక్షణమే ఎన్‌ఎమ్‌డిసి నుంచి ముడి ఖనిజాన్ని సరఫరా చేయించడం వంటి చర్యలు చేపట్టాలి.

రాజధాని అమరావతి, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలను అమలు చేయని కేంద్ర ప్రభుత్వం తాజాగా రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం విషయంలో చిత్ర విచిత్ర విన్యాసాలకు పాల్పడడం తగని పని. రాష్ట్ర రాజధాని ఎక్కడో తేలిన తరువాతే ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామంటూ ఆర్‌బిఐ తాజాగా ఓ లేఖ రాయడం వంచనకు పరాకాష్ట. రాజధానిని విశాఖపట్నం తరలిస్తామన్న వైసిపి ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ తప్పు పట్టలేదు. రాజధాని రాష్ట్ర ప్రభుత్వ ఇష్టమనీ, తామేమీ చేయలేమంటూ హైకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. అంతేగాక రిజర్వుబ్యాంకు విశాఖలో ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి కూడా సన్నద్ధమై రాష్ట్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపింది. 2023 జనవరి 31న రాసిన లేఖలో విశాఖలో ప్రాంతీయ కార్యాలయం గురించి ప్రస్తావించారు. ఆ ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాసిన మరో లేఖలో విశాఖలో ప్రాంతీయ కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని కోరారు. ఎంత విస్తీర్ణం కావాలి, ఏయే సదుపాయాలుండాలన్నది సవివరంగా పేర్కొంటూ భవనాన్ని ఐదు సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వాలని కోరారు. ఆర్‌బిఐ నుండి వరుసగా వస్తున్న లేఖల నేపథ్యంలో ఆ మేరకు విశాఖలో భవనాన్ని కూడా సిద్ధం చేశారంటూ వార్తలు వచ్చాయి. వాస్తవాలిలా ఉండగా రిజర్వుబ్యాంకు రాజధాని ఏదో ఖరారైతేనే ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామంటూ ఆర్‌బిఐ తాజాగా లేఖ రాయడం ఎవరిని మభ్య పుచ్చడానికి? కేంద్ర ప్రభుత్వ పెద్దల సలహా లేకుండా ఆర్‌బిఐ వైఖరి ఒక్కసారిగా మారడం సాధ్యమా? ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని కేంద్రం ఏనాడో గజిట్ ప్రకటించింది. పార్లమెంటులోనూ చెప్పింది. అయినా ఈ విన్యాసానికి పూనుకోవడం అమరావతినే ఏకైక రాజధానిగా చేయాలని ఆందోళన చేస్తున్న రైతులను మభ్యపుచ్చడానికి తప్ప వేరేమీకాదు. రాష్ట్రంలో నిరంతర ఆందోళనల్లోవున్న కార్మికులను, రైతులను తప్పుదారి పట్టించే యత్నాలను విరమించుకొని వాస్తవాలు వెల్లడించాలి. లేకపోతే తెలివైన తెలుగు ప్రజలు కేంద్రానికి కంగు తినిపిస్తారు.



ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక ప్రయోజనాలు కాపాడబడతాయి.
- జ్యోతిబసు,
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

సందర్భం


కె.యస్.లక్ష్మణరావు



ఏప్రిల్ 14 బి.ఆర్.అంబేద్కర్ జయంతి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున మాట్లాడుతూ...'భారతదేశంలో భిన్నత్వాన్ని పరిరక్షించటానికి, భిన్న జాతుల, మతాల, కులాల, ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించటానికి' అనేక చర్చలు చేయటం వలనే రాజ్యాంగ రచనకు మూడు సంవత్సరాలు పట్టిందని పేర్కొన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి ఈ నాటి పాలకులు పూనుకున్నారు. రాబోయే ఎన్నికలలో 400 స్థానాలు సంపాదించి, రాజ్యాంగాన్ని, మౌలిక స్వరూపాన్ని పూర్తిగా మార్చే ఉద్దేశంలో వున్నారు. వీటిని ఎదుర్కోవాలంటే రాబోయే ఎన్నికలలో మతతత్వ శక్తుల ఓటమికి పౌరసమాజం నుంచి మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ప్రజలు కృషి చేయాల్సి వుంది. ఈ కృషి జరిగి రాజ్యాంగాన్ని సంరక్షించుకోవటమే డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమయంలోనే ఒకవైపు 18వ సాధారణ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇతర బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యానాలు గమనిస్తే 2029 నాటికి ఈ రాజ్యాంగాన్ని కొనసాగిస్తారా? మౌలిక మార్పులు చేస్తారా? అనే చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో ప్రధాన మంత్రి స్వయంగా 'ఈ పదేళ్ల మీరు చూసినది ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా రాబోయే కాలంలో చూస్తారు' అనటం అనేక అనుమానాలకు తావిస్తున్నది. రాబోయే కాలంలో రాజ్యాంగ మార్పులు ఉంటాయనే అంశం ఆయన మాటల్లో ధ్వనించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకుడు అనంత కుమార్ హెగ్డే మాట్లాడుతూ బిజెపికి ఎన్నికలలో 400 స్థానాలు లభిస్తే లౌకిక విధానాన్ని రాజ్యాంగం నుంచి తొలగించడంతో పాటు రాజ్యాంగాన్ని సమూలంగా మార్పులు చేస్తామని చెప్పటం బిజెపి, సంఘ్‌పరివార్ ఆలోచనా విధానాన్ని తెలుపుతున్నది.

సర్వోన్నతమైన భారత రాజ్యాంగం

భారత రాజ్యాంగ పరిషత్ దాదాపు 3 సంవత్సరాల పాటు కృషి చేసి రాజ్యాంగాన్ని రూపొందించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ 60 రాజ్యాంగాలను తులనాత్మక అధ్యయనం చేసి రూపొందించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించింది. భారతదేశంలోని 'భిన్నత్వాన్ని' కాపాడవలసిన బాధ్యత రాజ్యాంగంపై వున్నదని డాక్టర్ అంబేద్కర్ 75 ఏళ్ల క్రితమే పేర్కొన్నారు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు గ్రాన్‌విల్లే ఆస్టిన్ 'భారత రాజ్యాంగాన్ని భారత ప్రజల చిరకాల స్వప్నం'గా వర్ణించాడు. రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో రాజ్యాంగ లక్ష్యాలను, ఆదర్శాలను పొందుపరచటమే కాక ప్రాథమిక హక్కులను రాజ్యాంగం మూడవ భాగంలో, ఆదేశిక సూత్రాలను రాజ్యాంగం నాల్గవ భాగంలో చేర్చారు. ప్రాథమిక హక్కుల ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, ఆదేశిక సూత్రాల ద్వారా సంక్షేమ రాజ్యస్థాపన జరగాలనీ అంబేద్కర్ ముసాయిదా కమిటీ సభ్యులు భావించారు. గత 75 ఏళ్లుగా దాదాపు 105 రాజ్యాంగ సవరణల ద్వారా, ఆ రాజ్యాంగంలో అనేక మార్పులు, చేర్పులు జరిగినప్పటికీ భారతదేశ 'భిన్నత్వాన్ని' కాపాడడంలో, దేశ సమగ్రత కొనసాగటంలో రాజ్యాంగం ముఖ్య పాత్ర పోషించింది. ఇప్పుడీ రాజ్యాంగంపైనే దాడి జరుగుతున్నది.

మౌలిక స్వరూపానికి ముప్పు

1973లో ప్రఖ్యాతి చెందిన కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు జస్టిస్ వై.వి.చంద్రచూడ్ నాయకత్వాన గల ధర్మాసనం 'రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని' (బేసిక్ స్ట్రక్చర్) వివరించింది. గత 5 దశాబ్దాలుగా కేశవానంద భారతి కేసు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరిస్తూ 'ఫెడరలిజం, సెక్యులరిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయవ్యవస్థ' మొదలగు అంశాలను పేర్కొన్నది. గత 50 ఏళ్లుగా సుప్రీంకోర్టు అనేక తీర్పులలో 'మౌలిక స్వరూపాన్ని' తిరిగి పేర్కొన్నది. ఇప్పుడు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ముప్పు ఏర్పడే పరిస్థితులను నరేంద్ర మోడీ ప్రభుత్వం సృష్టిస్తున్నది.

రాజ్యాంగ వ్యవస్థలపై దాడి

గత పదేళ్లుగా రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తూ, వాటిని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. మాంటెస్క్యూ ప్రతిపాదించిన అధికార పృథక్కరణ సిద్ధాంతం ప్రకారం కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణ శాఖ, న్యాయశాఖలు వేటి పరిధిలో అవి పని చేస్తూ, స్వతంత్రంగా వుంటూ సమన్వయంతో పని చేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి. కాని ఆచరణలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్యనిర్వాహకవర్గం ఆధిక్యత ధోరణి కనబరుస్తూ శాసన నిర్మాణ శాఖకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పార్లమెంట్ సమావేశాలు సక్రమంగా నిర్వహించకపోవడం, సమావేశాలకు ప్రధాని ఎక్కువ రోజులు హాజరు కాకపోవటం, పార్లమెంట్ సమావేశాలు అవుతుండగా ప్రధాన మంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లడం జరుగుతున్నది. పార్లమెంట్‌లో బిల్లులపై సమగ్ర చర్చ జరగడం లేదు. మూడు వ్యవసాయ చట్టాలు ఆమెదించిన తీరే దీనికి నిదర్శనం. బిల్లులను సెలక్ట్ కమిటీలకుగాని, స్టాండింగ్ కమిటీలకు గాని నివేదించటం లేదు.

అనేక రాజ్యాంగ సంస్థలను తమ చెప్పుచేతలలో పెట్టుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగంలో 324వ నిబంధన ప్రకారం నియమించే ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్‌లను నియమించే ప్రక్రియను ఇటీవల పూర్తిగా మార్పు చేసి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియామక కమిటీ నుంచి తొలగిస్తూ చట్టసవరణ చేశారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకం, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ నియామకాలలో సంఘ్ పరివార్ భావజాలం వున్నవారిని నియమిస్తున్నారు. యు.జి.సి, ఎన్.సి.ఇ.ఆర్.టి వంటి విద్యాపరమైన సంస్థలన్నీ తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోయాయి.

సామాజిక న్యాయం అవసరం లేదా?

రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో ప్రజలందరికీ 'సామాజిక న్యాయం' జరగాలని పేర్కొన్నారు. దీని కోసం రాజ్యాంగంలో అనేక అంశాలు పొందుపరిచారు. రాజ్యాంగం 5,6 షెడ్యూళ్లలో గిరిజనుల కోసం అనేక రక్షణలు కల్పించారు. షెడ్యూల్డ్ ప్రాంత ప్రజలకు అనేక హక్కులు ఇచ్చారు. రాజ్యాంగంలోని 16వ భాగంలో షెడ్యూల్ కులాలకు, తెగలకు, వెనకబడిన తరగతులకు రాజకీయ, విద్య, ఉద్యోగాలకు సంబంధించిన రిజర్వేషన్లు కల్పించారు. మండల్ కమిషన్ నియామకం కూడా ఆ కాలంలో ఈ నిబంధనల ప్రకారమే జరిగింది. కాని గత పదేళ్లుగా బిజెపి నాయకులు, సంఘ్ పరివార్ నాయకులు చేస్తున్న ప్రకటనలను గమనిస్తే సామాజిక న్యాయానికి, రిజర్వేషన్లకు ఎంత వ్యతిరేకులో అర్థం అవుతుంది. మనువాద ఆధారిత రాజ్యాంగం ఉండాలన్నది వారి లక్ష్యం. దేశంలో అనేక ప్రాంతాలలో మైనారిటీలు, దళితులపై దాడులు జరుగుతున్నాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటమేకాక, ఆందోళనలకు మద్దతు ఇస్తున్నారు. మణిపూర్‌లో గత సంవత్సర కాలంగా కుకీలు-మెయితీల మధ్య రిజర్వేషన్ల పేరుతో మణిపూర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా చిచ్చురాజేశాయి. మణిపూర్‌లో ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శతాబ్దాలుగా కొనసాగిన అణచివేతను సరిదిద్దటానికి సామాజిక న్యాయాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఒక ప్రధానమైన అంశంగా భావించబట్టి, తరువాతి కాలంలో రిజర్వేషన్ అమలుకు అనేక రాజ్యాంగ సవరణలు చేశారు. బిజెపి ఆలోచనా విధానం సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా వున్నది.

లౌకిక విధానం వద్దంటున్న సంఘ్ పరివార్

బిజెపి సంఘ్ పరివార్ విధానాలు లౌకిక విధానానికి విరుద్ధం. రాజ్యాంగంలో 'లౌకిక' (సెక్యులర్) అనే పదం ఉండటం వారికి అసలు నచ్చటం లేదు. రాజ్యాంగం రూపొందించినప్పుడు పీఠికలో 'లౌకిక' అనే పదం లేదని, 1976లో 42వ రాజ్యాంగం సవరణలతో చేర్చారని, దానిని తొలగించాలని, లౌకిక విధానం వద్దని వారు డిమాండ్ చేస్తున్నారు. 1973లో కేశవానంద భారతి కేసులో, 1994లో ఎస్.ఆర్.బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా 'లౌకికవాదం' భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని పేర్కొన్నది. రాజ్యాంగ నిర్మాతలు 25 నుంచి 28 వరకు నిబంధనలలో ప్రజలకు మత స్వేచ్ఛను కల్పించారు. 29,30 నిబంధనల ద్వారా మైనారిటీలు తమ విద్య, భాష, సంస్కృతిని అభివృద్ధి చేసుకోవటానికి అవకాశాలు కల్పించారు. ప్రపంచంలో ఆధునిక రాజ్యాలన్నీ లౌకికరాజ్యాలే. లౌకిక విధానం లేకుండా ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్య విధానం కొనసాగదు. మత రాజ్యాలన్నింటిలో ప్రజాస్వామ్యం లేకపోవటం అనేక దేశాలలో గమనించవచ్చు. భారత దేశాన్ని 'హిందూ మత ఆధిక్యత' (హిందుత్వ) గల రాజ్యంగా మార్చాలన్న సంఘపరివార్ ఆలోచనా విధానం. అందువల్ల లౌకికవాదాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు.

భారతదేశంలో 5 వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఉమ్మడి సంస్కృతి రూపుదిద్దుకున్నది. హిందూ మతం, ఇస్లాం, క్రైస్తవం, బౌద్ధం, జైనం, సిక్కు, పార్సీ మొదలగు మతాలు, ఆచారాలు, సాంప్రదాయాలతో భారతీయ జీవన విధానం రూపొందింది. బ్రిటీష్ పాలకులు 1857 తిరుగుబాటు తరువాత 'హిందు-ముస్లిం' ఐక్యతను సహించలేకపోయారు. 'విభజించు-పాలించు' సిద్ధాంతంతో హిందూ-ముస్లింల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టించి, మతపరమైన విభేదాలు ప్రోత్సహించారు. ముస్లింలీగ్, హిందూ మహాసభ తదితర సంస్థలు ఏర్పడటానికి బ్రిటీష్ పాలకుల విధానాలే కారణం. ఈ విభజనే క్రమంగా పెరిగి 1947లో దేశవిభజనకు దారి తీయటం చరిత్ర సాక్షిగా మన కళ్ల ముందున్న సత్యం. సంఘ పరివార్ బ్రిటీష్ పాలకుల వలె ప్రజలలో మతపరమైన విభజన తేవటానికి జమ్మూకాశ్మీర్‌కు 370వ ఆర్టికల్ రద్దు, రామాలయ నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు, మొదలగు వాటిని ముందుకు తెచ్చింది. ఇప్పుడు ఏక పౌరస్మృతి అమలు గురించి మాట్లాడటం కూడా మతపరమైన విభజనకే. లౌకికవాదాన్ని పరిరక్షించుకోవటమే భారత ప్రజల సమైక్యతకు ఆలంబనగా ఉంటుంది.

న్యాయ వ్యవస్థపై ఒత్తిడి

గత పదేళ్లుగా న్యాయ వ్యవస్థపై ఒత్తిడి పెంచి, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కొలీజియం సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల నియామకాలలో జోక్యం చేసుకుని తమకు అనుకూలమైన న్యాయమూర్తుల నియామకాలు జరిగే విధంగా ఒత్తిడి తెస్తున్నది. కొన్ని సందర్భాలలో కొలీజియం చేసే సిఫార్సులను ఆమోదించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నది. తమకు అనుకూలమైన తీర్పులు చెప్పిన న్యాయమూర్తులను వారి పదవీకాలం పూర్తయిన వెంటనే వేరే ఉన్నత పదవులలో నియమిస్తున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వెంటనే జస్టిస్ రంజన్ గొగోయ్‌ని రాజ్యసభ సభ్యుడిగా పంపటం దీనికి పెద్ద ఉదాహరణ. రంజన్ గొగోయ్ అనేక కేసులలో మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు చెప్పారు. న్యాయవ్యవస్థ ఒత్తిడిలో ఉన్నది. జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌ను రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసి న్యాయమూర్తుల నియామకాలు జరపవలసి ఉన్నది.

రాష్ట్రాల హక్కులకు విఘాతం

గత దశాబ్ద కాలంలో భారత సమాఖ్య ఒత్తిడికి గురవుతున్నది. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించి వేస్తున్నది. అధికార విభజనలో రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై కూడా కేంద్రం చట్టాలు చేస్తూ రాష్ట్రాల అధికారాలపై దాడి చేస్తున్నది. పార్లమెంటు ద్వారా కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను చేయటం దీనికి పెద్ద ఉదాహరణ. రైతాంగ ఉద్యమం ద్వారా మాత్రమే చట్టాలను ఉపసంహరించుకున్నది. జి.యస్.టి ద్వారా రాష్ట్రాలు సుమారు 3 లక్షల కోట్లు నష్టపోయాయి. పదిహేనవ ఆర్థిక సంఘం సిఫార్సులు కూడా కేంద్రానికి అనుకూలంగా ఉన్నాయి. అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను, తమకు అనుకూలంగా లేకపోతే గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్, రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయకపోవడంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసి వచ్చింది. రాష్ట్రాలలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొంది అధికారంలో ఉండటం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహించలేకపోతున్నది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపించటమే దీనికి పెద్ద ఉదాహరణ. 'ఇండియా' బ్లాక్ ఏర్పడటాన్ని బిజెపి సహించలేకపోతున్నది. ఫెడరలిజంలో భిన్నమైన పార్టీలు అధికారంలో ఉండటం సహజమనే విషయం వారికి నచ్చటం లేదు.

ఏమి జరగాలి?

డా॥ బి.ఆర్.అంబేద్కర్ 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున మాట్లాడుతూ...'భారతదేశంలో భిన్నత్వాన్ని పరిరక్షించటానికి, భిన్న జాతుల, మతాల, కులాల, ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించటానికి' అనేక చర్చలు చేయటం వలనే రాజ్యాంగ రచనకు మూడు సంవత్సరాలు పట్టిందని పేర్కొన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి ఈ నాటి పాలకులు పూనుకున్నారు. రాబోయే ఎన్నికలలో 400 స్థానాలు సంపాదించి, రాజ్యాంగాన్ని, మౌలిక స్వరూపాన్ని పూర్తిగా మార్చే ఉద్దేశంలో వున్నారు. వీటిని ఎదుర్కోవాలంటే రాబోయే ఎన్నికలలో మతతత్వ శక్తుల ఓటమికి పౌరసమాజం నుంచి మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ప్రజలు కృషి చేయాల్సి వుంది. ఈ కృషి జరిగి రాజ్యాంగాన్ని సంరక్షించుకోవటమే డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

/ వ్యాసకర్త శాసనమండలి సభ్యులు,
సెల్ : 8309965083 /

మోడీ మతోన్మాద ప్రచారంపై ఇ.సి చర్యలు తీసుకోవాలి!



"ఓట్లను సంపాదించడం కోసం కుల లేదా మత భావాలను రెచ్చగొట్టరాదు. మసీదులు, చర్చిలు, ఆలయాలు లేదా ఇతర ఆరాధనా స్థలాలను ఎన్నికల ప్రచారాలకు వేదికలుగా ఉపయోగించరాదు." అని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేర్కొంటోంది.
అయోధ్యలో రాముడికి గుడి కట్టించి, ప్రాణ ప్రతిష్ట చేసిన వారికే ఓటు వేయాల్సిందిగా మోడీ తన ప్రసంగాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పైగా, కేవలం ఎన్నికల ప్రచారాంశంగా ఆలయాన్ని ఉపయోగించడం కాదు, బిజెపి ఎన్నికల ప్రచారంలోనే కీలకమైన అంశంగా రామాలయం మారిపోయింది.

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి సాగిస్తున్న ఎన్నికల ప్రచారం బాహాటంగానే మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతోంది. రాముడి ఆలయాన్ని ఎన్నికల అంశంగా మార్చింది. రాముడికి, రాముడి ఆలయానికి కొన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకంగా వున్నాయని నిందిస్తోంది. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడమే. పైగా బిజెపి నేతలు కొన్ని ప్రసంగాల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ మతపరమైన మనోభావాలకు ఆజ్యం పోయడం ఇండియన్ పీనల్ కోడ్‌లోని కొన్ని నిబంధనల ప్రకారం నేరం కూడా.

ఇక్కడ ప్రధాన దోషి నరేంద్ర మోడీనే. ఎన్నికల సభల్లో ఆయన చేసిన ప్రసంగాలు కొన్నిటిని పరిశీలిస్తే, పాలక పార్టీ అగ్ర నేత మత భావాలను ఏ విధంగా బహిరంగంగా ప్రదర్శిస్తున్నారో కనిపిస్తుంది.

బీహార్ లోని నవాడాలో ఏప్రిల్ 7న జరిగిన ఒక ఎన్నికల సభలో మోడీ ప్రసంగిస్తూ, "అయోధ్యలో రాముడికి బ్రహ్మాండమైన ఆలయాన్ని నిర్మించకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్, ఆర్‌జెడిలు అనేక ప్రయత్నాలు చేశాయి" అని ఆరోపించారు. ఆలయంలో రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వారు బహిష్కరించారని చెప్పారు. రాముడి పట్ల ఎందుకింత శతృత్వం? అని ప్రశ్నించారు. పైగా రామనవమి కూడా వస్తోంది, కాబట్టి ఈ పాపం చేసిందెవరో మర్చిపోవద్దు అంటూ ప్రజలను కోరారు. ప్రజల మత భావాలను రెచ్చగొట్టి, ఆడుకోవడం తప్ప ఇది మరొకటి కాదు. పైగా రాముడికి వ్యతిరేకంగా వున్నారంటూ ప్రతిపక్షాలపై తప్పుడు ఆరోపణలు చేయడమే. ఇవన్నీ కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడం కిందకే వస్తాయి. అంతేకాదు, విద్వేషాలను రెచ్చగొడుతున్నందుకు ఎఫ్‌ఐఆర్ కూడా నమోదు చేయడానికి అవకాశాలు వున్నాయి.

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఏప్రిల్ 6వ తేదీన ఒక సభలో ప్రసంగిస్తూ, అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన సభ్యులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించారని తప్పుడు ఆరోపణలు చేస్తూ మోడీ ఆ పార్టీపై దుష్ప్రచారం చేశారు. ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వ్యతిరేకించిన వారు మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19కి రెండు రోజుల ముందుగా జరిగే రామనవమి ఉత్సవాలను కూడా వ్యతిరేకిస్తారంటూ తప్పుడు సూచనలు చేశారు. రాజకీయ ప్రత్యర్థికి వ్యతిరేకంగా మతభావాలను తీవ్రంగా రెచ్చగొట్టడమే ఇది.

ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌లో ఏప్రిల్ 9వ తేదీన మరోసారి ఇలాంటి ప్రసంగాన్నే చేశారు. అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనలేదంటూ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీపై దాడి చేశారు. ఇది రాముడిని అవమానించడమేనని ఆయన ప్రకటించేశారు. 'ఇండియా' బ్లాక్ లోని ఈ వ్యక్తులు రామాలయం అంటే చాలా కాలం నుండి ద్వేషంతో వున్నారని ఆరోపించారు. 'ఇండియా' బ్లాక్ రామాలయం పట్ల విద్వేషాన్ని పెంచి పోషించిందని ఆరోపిస్తూ మోడీ విద్వేష ప్రసంగం సాగించారు.

ఇవి, మోడీ ఇటీవల కాలంలో చేసిన కొన్ని ప్రసంగాలు మాత్రమే. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి మద్దతును సంపాదించడం కోసం రాముడిని, రామాలయాన్ని మోడీ బాగా వాడుకుంటున్నారు. ఉదాహరణకు, ఏప్రిల్ 6న ఘజియాబాద్‌లో జరిగిన రోడ్ షోలో మోడీ పాల్గొన్నారు. ఆ సందర్భంగా పాటలు ఆలపించారు. "జో రామ్ కో లాయే హై, హమ్ ఉన్‌కో లాయింగే" (ఎవరైతే రాముడిని మా దగ్గరకు తెచ్చారో వారికి అధికారం కట్టబెడతాం) అంటూ ఆ పాటల్లో సాహిత్యం సాగింది. "భారత్ కా బచ్చా జై శ్రీరామ్ బోలేగా" అంటూ నినాదాలు చేశారు. మతపరమైన నినాదం 'జై శ్రీరామ్' బిజెపి రాజకీయ ఉద్దేశంగా మారిపోయింది.

అమిత్ షా, ఆదిత్యనాథ్ వంటి ఇతర బిజెపి నేతలు కూడా ఇదే ధోరణిలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు. కానీ దీనికి ముందుగా ఆ పోకడను నిర్దేశించింది మాత్రం ప్రధాని మోడీనే.

"ఓట్లను సంపాదించడం కోసం కుల లేదా మత భావాలను రెచ్చగొట్టరాదు. మసీదులు, చర్చిలు, ఆలయాలు లేదా ఇతర ఆరాధనా స్థలాలను ఎన్నికల ప్రచారాలకు వేదికలుగా ఉపయోగించరాదు." అని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేర్కొంటోంది.

అయోధ్యలో రాముడికి గుడి కట్టించి, ప్రాణ ప్రతిష్ట చేసిన వారికే ఓటు వేయాల్సిందిగా మోడీ తన ప్రసంగాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పైగా, కేవలం ఎన్నికల ప్రచారాంశంగా ఆలయాన్ని ఉపయోగించడం కాదు, బిజెపి ఎన్నికల ప్రచారంలోనే కీలకమైన అంశంగా రామాలయం మారిపోయింది.

ప్రధాని మోడీ చేసిన ఎన్నికల ప్రసంగాల గురించి సిపిఎం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా నరేంద్ర మోడీ, అమిత్ షా చేసిన ప్రసంగాలపై ఎన్నికల కమిషన్‌కు ఇలాగే ఫిర్యాదులు చేశాం కానీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విషయాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఎలాంటి చర్య తీసుకోరాదన్న నిర్ణయంపై ఎన్నికల కమిషనర్లలో ఒకరు అసమ్మతి వ్యక్తం చేశారని తర్వాత వెల్లడైంది. ఆ కమిషనర్ అశోక్ లావాసా భార్య, కుమారుడిని ఆదాయపన్ను శాఖ అధికారులు ఇంటరాగేట్ చేసి, వేధించడంతో తదనంతర కాలంలో ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

ఈసారి ఎన్నికల కమిషన్‌కు ఇది పరీక్ష కానుంది. ఎన్నికల ప్రకటన సందర్భంగా వివాదాస్పదమైన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం నిబంధనల కింద ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించిన తర్వాత...ఎన్నికల కమిషన్ నిజంగానే స్వతంత్ర సంస్థ అని, ప్రభుత్వం పట్ల పక్షపాతంగా వ్యవహరించదని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పైనే వుంది.

ఆధిపత్య హిందూత్వ కార్యాచరణను తమ మతపరమైన ఎజెండాగా ముందుకు తీసుకెళుతూ పాలక పార్టీ, ప్రధాని దీన్ని సాధారణీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి ఒత్తిళ్ళకు ఎన్నికల కమిషన్ తలొగ్గకూడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే...స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరిగే వాతావరణాన్ని నాశనం చేసే...ఎన్నికల ప్రచారం ఏ రూపంలో వున్నా...దానిని అడ్డుకోవడానికి, భగ్నం చేయడానికి కచ్చితంగా జోక్యం చేసుకోవాల్సిందే.

(ఏప్రిల్ 10 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

పచ్చదనమే మనకు రక్ష

ఆధునిక సాంకేతిక మోజులో అనాగరికంగా అడవులను నరుకుతున్నాం. అవసరానికి మించి ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నాం. పారిశ్రామిక వ్యర్థాలను విచ్చలవిడిగా వదులుతున్నాం. వీటికి తోడు ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే పద్ధతులు పాటించకపోవడం, చెట్లను పెంచే నైతిక బాధ్యతను విస్మరించడం వంటి వివిధ కారణాల వల్ల పర్యావరణం కలుషితమై ప్రశాంతతను పంచాల్సిన ప్రకృతి నేడు సమస్త మానవాళిపై కన్నెర్ర చేసింది. అందువల్లనే గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణంలో అనుకోని మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు లాంటివెన్నో నేడు మానవ మనుగడనే ప్రశ్నిస్తున్నాయి. నేడు తాగడానికి మంచినీరు, శ్వాసించడానికి ఆక్సిజన్ దొరకని ఆందోళనకర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది మన ప్రపంచం. భవిష్యత్ తరాలకు బతుకునీయాలంటే, బతుకు వుండాలంటే ప్రపంచ దేశాలు, ప్రభుత్వాలు, పౌరులు సామాజిక బాధ్యతగా, మానవతా వాదంతో ప్రకృతితో స్నేహం చేస్తూ పచ్చదనాన్ని పరిమళింపచేయాలి. మనం నాటే చెట్ల ఎదుగుదలే మానవ నాగరికత ప్రగతిగా భావించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ప్రకృతి ప్రాణంతో వుంటేనే మనమంతా జీవంతో వుంటాము. లేదంటే ప్రకృతి విధ్వంసాన్ని ఆపడం అసాధ్యం.

- పి. అరుణ్ కుమార్,
ఫిజిక్స్ రీసెర్చ్ స్కాలర్, పాలమూరు విశ్వవిద్యాలయం.



తమిళనాడులో సిపిఎం విస్తృత ప్రచారం

చెన్నై : తమిళనాడులో సిపిఎం, ఇండియా వేదిక అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సెంట్రల్ చెన్నై నియోజకవర్గంలోని పురసైవల్కంలో జరిగిన ఎన్నికల సభలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. దయానిధి మారన్‌ను మరోసారి ఎన్నుకోవాలని కోరారు. ఇండియా వేదిక, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

మధురైలో సిపిఎం అభ్యర్థి వెంకటేశన్‌ను గెలిపించాలని కోరుతూ ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమలహాసన్ విస్తృత ప్రచారం నిర్వహించారు.



మహారాష్ట్ర ప్రతిష్టను పునరుద్ధరించడానికి

ఎంవిఎ, ఇండియా ఫోరమ్‌లను గెలిపించండి

- తుషార్‌గాంధీ, జావెద్ ఆనంద్, తీస్తా సెతల్వాడ్, స్వరా భాస్కర్‌సహా పలువురు ప్రముఖుల బహిరంగ లేఖ

ముంబయి : మసకబారిన మహారాష్ట్ర ప్రతిష్టను పునరుద్ధరించడానికి మహా వికాస్ అగాధి (ఎంవిఎ), ఇండియా వేదికను గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు 33 మంది ప్రముఖులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బహిరంగ లేఖ రాశారు. ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ అధికార దాహంతో ఉన్న అవకాశవాదు లుగా విమర్శించారు. అధికారం కోసం వీరు ఎవరినైనా విడిచిపెట్టగలరని, ఎవరితోనైనా కలవగలరని పేర్కొన్నారు. 'ఒకప్పుడు, మహారాష్ట్ర ప్రగతిశీల విలువల ఆధారిత రాజకీయాలకు చిహ్నంగా నిలిచింది, దేశంలోనే ముందుగా ఆలోచించే రాష్ట్రంగా ఉండేది. తుకారామ్, శివాజీ, జ్యోతిబాపూలే, అంబేద్కర్ తదితర ప్రముఖుల వారసత్వం, త్యాగాలు గర్వకారణం. అందువల్లే మహారాష్ట్ర సామాజిక-రాజకీయాలు, ఆర్థిక. సాంస్కృతిక రంగంల్లో ఒక జాతీయ ప్రమాణంగా, ఒక వెలుగురేఖగా తన హోదాను కొనసాగించింది' అని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మూడు పార్టీల కారణంగా మహారాష్ట్ర ప్రతిష్ట మసకబారిందని విమర్శించారు. అధికారంలో ఉన్న కూటమి అనైతిక కూటమి మాత్రమే కాదని, మోడీ, అమిత్ షా కీలుబొమ్మ కూటమి అని పేర్కొన్నారు. బెదిరింపులు, ప్రలోభాలు కారణంగా రాష్ట్రంలో రెండు పార్టీలు (శివసేన, ఎన్‌సిపి) విచ్ఛిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు అధికారం కోసం పోటీ పడటం సహజమని, ఈ పోటీ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మనస్సాక్షిని పాటిస్తూ, బాధ్యతగా ఓటువేయాలని కోరారు. తాము ఏ రాజకీయ పార్టీకి చెందని వారమని, ప్రజాస్వామ్య నిబంధనలను గట్టిగా సమర్థిస్తున్నామని లేఖపై సంతకం చేసిన వారు తెలిపారు. సంతకం చేసిన వారిలో జిజి పరిఖ్, రావుసాహెబ్ కసాబ్, తుషార్ గాంధీ, రామ్ పునియాని, శ్యామ్‌దాదా గైక్వాడ్, తీస్తా సెతల్వాడ్, ఉత్తమ్ కాంబ్లే, బిజి కోల్సే పాటిల్, సురేష్ ఖోప్డే, మేఘా పన్సారే, ఆనంద్ పట్వర్ధన్, జావెద్ ఆనంద్, ఇర్ఫాన్ ఇంజనీర్, డాల్ఫీ డిసౌజా, ఎంఎ ఖలీద్, నిరంజన్ తక్లే, శంభాజీ భగత్, డాక్టర్ సురేష్ ఖైర్నర్, జ్ఞానేష్ మహారావ్, అన్వర్ రాజన్, నందకుమార్ పాటిల్, ఉల్కా మహాజన్, అసిమ్ సరోదే, సంజయ్ ఎంజి, వర్ష్ దేశ్‌పాండే, డాక్టర్ సలీం ఖాన్, నూరుద్దీన్ నాయక్, సయీద్ ఖాన్, స్వరా భాస్కర్, ఫిరోజ్ మితిబోర్వాలా, శరద్ కదమ్, విశాల్ హివాలే, గుడ్డి ఎస్‌ఎల్ ఉన్నారు.

ఇజ్రాయిల్, ఇరాన్‌లకు ప్రయాణం వద్దు

- పౌరులకు కేంద్ర విదేశాంగ శాఖ విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ఇజ్రాయిల్, ఇరాన్‌లలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మళ్లీ నోటీసులు జారీ చేసేవరకూ ఆయా దేశాలకు ప్రయాణం చేయవద్దని పౌరులకు కేంద్ర విదేశాంగ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక అత్యవసర సర్క్యులర్‌ను శుక్రవారం విడుదల చేసింది. 'ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా తదుపరి నోటీసు విడుదల చేసేవరకూ భారతీయులెవరూ ఇజ్రాయిల్, ఇరాన్‌కు వెళ్లవద్దని సూచిస్తున్నాం' అని విదేశాంగ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయిల్, ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడి రాయబార కార్యాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ రెండు దేశాల్లో ఉంటున్న భారతీయులు తమ భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కూడా కేంద్ర విదేశాంగ శాఖ కోరింది.

శిరోముండనం కేసు తీర్పు 16కు వాయిదా

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సష్టించిన వెంకటాయపాలెం దళితుల శిరోమండనం కేసు విచారణ 16కు వాయిదా పడింది. ఈ కేసులో విచారణ ఇప్పటికే పూర్తయిన సందర్భంగా ఈనెల 12న తుది తీర్పు వెలువరిస్తామని విశాఖలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానం ఇటీవల వెల్లడించింది. 28 ఏళ్లుగా దళితులు ఈ కేసులో న్యాయం కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో శుక్రవారం తీర్పు వెలువడుతుందని ఎదురు చూశారు. అయితే ప్రత్యేక న్యాయస్థానం జడ్జి శుక్రవారం సెలవుపై వెళ్లడంతో ఈ కేసును వాయిదా వేశారు.

హెచ్‌ఎఎల్‌కు రక్షణ శాఖ రూ.65 వేల కోట్ల టెండర్

ఢిల్లీ : హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్)కు కేంద్ర రక్షణ శాఖ సుమారు రూ.65,000 కోట్ల ఖరీదైన టెండర్ ఇచ్చింది. ఈ టెండర్ మేడ్-ఇన్-ఇండియా 97 ఎల్‌సిఎ మార్క్ 1ఎ ఫైటర్ విమానాల కోసం ఇచ్చింది. ఇది స్వదేశీ మిలటరీ హార్డ్‌వేర్ కోసం భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన అతిపెద్ద ఆర్డర్ కావడం గమనార్హం. టెండర్ జారీ చేసిన అనంతరం రక్షణ శాఖ తమ నిర్ణయాన్ని వెల్లడించేందుకు మూడు నెలల గడువు ఇచ్చింది. ఈ టెండర్‌ను హెచ్‌ఎఎల్ చేపడితే భారత వైమానిక దళంలోని మిగ్ 21, మిగ్23, మిగ్27 విమానాల స్థానంలో కొత్త ఫైటర్ విమానాలు భర్తీ కానున్నాయి.

ఫ్యామిలీ స్పాన్సర్ వీసా జారీని కఠినతరం చేసిన యుకె

లండన్ : బ్రిటన్‌కు విదేశీ వలసలను తగ్గించాలనే ప్రణాళికల్లో భాగంగా ప్రధాని రిషి సునాక్ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఫ్యామిలీ మెంబర్ వీసాను స్పాన్సర్ చేయడానికి అవసరమైన కనిష్ఠ ఆదాయ పరిమితిని ఏకంగా 55 శాతం మేర పెంచింది. ప్రస్తుత ఆదాయ పరిమితి 18,600 పౌండ్లుగా ఉండగా, దానిని 29,000 పౌండ్‌లకు చేర్చుతూ గురువారం నిర్ణయం తీసుకుంది. ఈ సవరణ తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. ఇక వచ్చే ఏడాది ఈ పరిమితి 38,700 పౌండ్‌లకు చేరుతుందని, సంవత్సరం ఆరంభం నుంచే నూతన ఆదాయ పరిమితి ఆచరణలోకి వస్తుందని, యుకె ప్రభుత్వం వివరించింది.

మద్యాన్ని ముందే దాచేశారా..?

- తెరిచిన రెండుమూడు గంటల్లోనే నోస్టాక్ బోర్డులు
- అధికార పార్టీపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- అమ్మకాలపై దృష్టి సారించిన ఎన్నికల కమిషన్



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార పార్టీ తనకున్న అన్ని దారులనూ వెతుక్కుంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మద్యం షాపుల్లో మద్యాన్ని ముందుగానే దాచేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. షాపులను తెరిచిన గంటల వ్యవధుల్లోనే నోస్టాక్ బోర్డులు పెట్టడం తో మందుబాబులు విస్తుపోతున్నారు. రానున్న కాలంలో మందు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషిం చనుంది. ఈ మేరకు అధికారపార్టీ మందును ముందు గానే బ్లాక్ చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోపక్క సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కఠినతరం చేసింది. ఒకపక్క పోలీసుల ద్వారా ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేయిస్తుండగా మరో వైపు మద్యం విక్రయాల నియంత్రణపై దృష్టి సారించింది. ఎన్నికల్లో ప్రలోభాలను దృష్టిలో ఉంచుకుని ఆయా పార్టీలు మద్యం ఏరులై పారించే అవకాశం ఉందన్న సమాచారంతో విక్రయాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసేందుకు ముందస్తుగానే మద్యాన్ని దాచి పెట్టారని విపక్షాలు అధికార పార్టీపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 382 మద్యం షాపులు, 43 బార్లు, వాక్ ఇన్ లిక్కర్ స్టోర్లు ఉన్నాయి. వీటి ద్వారా సాధారణ రోజుల్లో దాదాపు రూ.6 కోట్లు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రత్యేక సందర్భాలు, పండుగల రోజుల్లో రోజూవారీ అమ్మకాలు రూ.10 నుంచి 16 కోట్ల దాటుతోంది. అయితే ప్రతి సంవత్సరం 20 శాతం చొప్పున ఐదేళ్లలో మద్యపాన నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినా క్షేత్రస్థాయిలో మద్యం అమ్మకాలు మరింత పెరిగాయి.

గతేడాది అమ్మకాలు ప్రకారమే

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మద్యం విక్రయాలపై నిఘా పెట్టింది. గత ఎడాది ఇదే సీజన్లో రోజువారీ అమ్మకాలపై 10 శాతం మించకూడ దని ఎన్నికల సంఘం ఆదేశించింది. అమ్మకాల పరిమితి గనుక దాటితే ఖచ్చితమైన వివరణ ఇవ్వాలని షరతు పెట్టింది. దీంతో గత పది రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు సాధారణ రీతిలోనే సాగుతున్నాయి. గత ఏడాది ఇదే రోజున జరిగిన అమ్మకాల వివరాల ఆధారంగా ప్రస్తుతం విక్రయాలు జరపాలని ఆదేశించిన నేపథ్యంలో టార్గెట్ పూర్తయిన వెంటనే సమయానకంటే ముందుగానే సిబ్బంది దుకాణాలను మూసివేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అమ్మకాలు జరపాల్సి ఉంది. ఒకవేళ మధ్యాహ్నంకే టార్గెట్ పూర్తయితే వెంటనే అమ్మకాలు నిలిపివేస్తున్నారు.

ప్రలోభపెట్టే యత్నాలు

ఎన్నికల్లో ప్రలోభాలకు ఆయా పార్టీలు పెద్ద పీట వేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధానంగా మద్యం పంపిణీ ఎక్కువగా ఉంటుంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికే అధికార పార్టీ నేతలు భారీగా మద్యాన్ని దాచి ఉంచినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందు కోసం కొందరు అధికారులు సహకరిస్తున్నట్లుగా విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడిన తర్వాత మద్యం ఏరులై పారించేందుకు అధికార పార్టీ కుయుక్తులు పన్నుతుందని ఎన్నికల సంఘం అధికారులు విస్తతంగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి.

బెల్ట్ లో విచ్చలవిడిగా అమ్మకాలు

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ దుకాణాలు ఉన్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతీ 10 బడ్డీ దుకాణాల్లో 6 షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. అన్ని రకాల బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో లభిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సైతం అందుబాటులో ఉంటుంది. దీనిపై అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ దుకాణాల్లో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విక్రయాలు జరుగుతుండగా బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంటుంది. పైగా ఇప్పుడు ఎన్నికల కమిషన్ నిబంధన ఉండటంతో ప్రభుత్వ దుకాణాలను ఇచ్చిన సమయానికంటే ముందుగానే మూసివేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల్లో నిత్యం మద్యం అందుబాటులో ఉంటుంది.

అర్చకుల వేషంలో పోలీసు విధులు

- కాశీ విశ్వనాథ ఆలయంలో ట్రయల్ రన్
- యోగి సర్కార్ వింత నిర్ణయంపై సర్వత్రా విమర్శలు



అర్చకుల వేషంలో పోలీసులు

వారణాసి : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి కాశీవిశ్వనాథ ఆలయంలో విధులు నిర్వహించే పోలీసులు అర్చకుల మాదిరిగానే ధోతి, కుర్తా ధరించి, నుదుట తిలకం దిద్దుకుని విధులు నిర్వహిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వారణాసిలో పోలీసులు ఈ విధమైన వేషధారణతో విధుల్లో పాల్గొంటున్నారు. ఈ విషయంపై వారణాసి పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ ఆలయం వద్ద విధులు నిర్వహించే పోలీసులకు ఇటీవల కమ్యూనికేషన్ నైపుణ్యాలపై మూడు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ట్రయల్‌రన్‌లో భాగంగా 15 రోజుల పాటు పోలీసులు ధోతి, కుర్తా ధరించి ఆలయం వద్ద విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఆ తరువాత సమీక్ష నిర్వహించి, దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని అగర్వాల్ తెలిపారు. నో టచ్ విధానాన్ని కూడా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానంలో భక్తులను పోలీసులు నేరుగా తాకకుండా తాళ్లతో భక్తులను నియంత్రిస్తుంటారు.

ఏ పోలీస్ మాన్యువల్ ప్రకారం ఇలా చేస్తున్నారు : అఖిలేష్‌యాదవ్

పోలీసులు అర్చకుల వేషధారణ చేసుకోవడం, నుదుటిపై తిలకం ధరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఎస్‌పి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ 'పోలీసులు అర్చకుల దుస్తులు ధరించడం ఏ పోలీస్ మాన్యువల్ ప్రకారం సరైనది?' అని ప్రశ్నించారు. ఇలాంటి ఆదేశాలు ఇచ్చేవారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు 'ఖండించాల్సినవి' అని పేర్కొన్నారు. ఎవరైనా మోసగాళ్లు దీనిని వినియోగించుకుని అమాయక ప్రజల్ని లూటీ చేస్తే యుపి ప్రభుత్వం, అధికారులు ఏం సమాధానం చెబుతారని అఖిలేష్ ప్రశ్నించారు.కాశీ విశ్వనాథ ఆలయంలో పోలీసులు అర్చకుల వేషధారణలో విధుల నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 2018లోనూ దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలించినా, కొన్ని కారణాలతో నిలిపివేశారు. దాదాపు 800 మంది పోలీసులు వివిధ షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు.

రామేశ్వరం కేఫ్ బ్లాస్ట్ కేసులో ఇద్దరు అరెస్ట్

ఢిల్లీ : బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో మార్చి 1న పేలుడుకు పాల్పడిన కీలక నిందితుడు ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శుక్రవారం అరెస్ట్ చేసింది. అతనితోపాటు సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను కూడా ఎన్ఐఎ అదుపులోకి తీసుకుంది.

Union Bank of India ఆంధ్రా Andhra कार्पोरेशन Corporation
బెంజ్‌సర్కిల్ బ్రాంచ్, సితార టవర్స్, ఎన్‌సిబియన్ కాలనీ, బెంజిసర్కిల్, విజయవాడ-520010, సెల్ నెం.9326716091
Email:ubin0816904@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో " మరియు "అక్కడ అలానే " అనే పద్ధతిలో అమ్మబడును. ది.14.05.2024 రూ.26,76,400.67 పై॥ (రూ. ఇరవై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే) రికవరీ కోసం 02.03.2023 నాటికి కాంట్రాక్ట్ రేటు మరియు ఇతర ఖర్చులతో పాటు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజిసర్కిల్ బ్రాంచ్‌కి ఈ క్రింది రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి చెల్లించాల్సి ఉంటుంది.

ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) కొప్పుల హారిక (దరఖాస్తుదారు), తండ్రి వెంకటరత్నం, 1-10-22/బి, ఎస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **(2) కొప్పుల వెంకటరత్నం (కొప్పుల) -దరఖాస్తుదారు),** తండ్రి వెంకటరావు, 1-10-22/బి, ఎస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **(3) రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ (సహ-దరఖాస్తుదారు/గ్యారంటర్),** తండ్రి నాగేంద్ర బాబు, ఫ్లాట్ నం:సి 1, 3వ అంతస్తు, శ్రీ పద్మజ టవర్స్, ఎంపి దాస్ స్ట్రీట్, క్రాంబే రోడ్, స్వాతి థియేటర్ పక్కన, భవానీపురం, విజయవాడ-12.

రూ.26,76,400.67 పై॥ (రూ. ఇరవై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే) **ది.02.03.2023** నాటికి **రిజర్వుధర:రూ.12,10,000/-** **ఈఎమ్‌డి : 1,21,000/-**

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ : మొత్తం 517 చ॥గ॥ల విస్తీర్ణంలో 31.00 చ.గ॥లు లేదా 25.92 చ॥మీ॥లు, లేదా 432.279 చ॥మీ॥లు, డి.నెం.76-8/9-12జి ని కలిగి ఉన్న ఆర్ఎస్ నెం.72/2 లో నిర్మించిన ఎమ్‌పీ దాస్ స్ట్రీట్, భవానీపురం, విజయవాడ వద్ద సబ్ రిజిస్ట్రార్ గాంధీనగర్, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, కృష్ణా జిల్లా పరిధిలో ఉంది, దీనికి సరిహద్దులు: **తూర్పు:** పిసిపాటి శ్రీమన్నారాయణ ఆస్తి 55.10 అ॥లు, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు గల ఎమ్‌పి దాస్ వీధి @ మున్సిపల్ రోడ్ 82.08 అ॥లు, **పడమర:** క్రాంబే రోడ్ @ మున్సిపల్ రోడ్ 56.10 అ॥లు, **ఉత్తరం:** ఎస్‌కే.అలీ సాహెబ్ 82.08 అ॥లు. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 517 చ॥గ॥.ల విస్తీర్ణం లేదా 432.2798 చ॥మీ॥ల సైట్‌లో ఉమ్మడి అవిభక్త 31.00 చ॥గ॥లు లేదా 25.92 చ॥మీ॥లు.

షెడ్యూల్ బి : పైన పేర్కొన్న షెడ్యూల్ ఎ ఆర్‌సిసి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో ఆఫీస్ రూమ్ మరియు స్టోర్ రూమ్‌లు "శ్రీ పద్మజ టవర్స్" పేరుతో మరియు శైలిలో నిర్మించబడ్డాయి, దీనిలో గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ చెందిన ఆప్తి తండ్రి నాగేంద్ర బాబు వైడ్ Regd సేల్ డీడ్ నెం.2604/20007 తేదీ: 21.03.2007, ఎస్ఆర్ఓ జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ సరిహద్దులుగా ఉంది: **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ కార్ పార్కింగ్ ఆస్తి మరియు పాత్‌వే సైట్, **దక్షిణం:** దుకాణం మరియు కెఆర్ లింగప్రసాద్ దుకాణాల మధ్య ఉమ్మడి గోడ సునీత మరియు వి.సరస్వతి, **పడమర:** కార్యనిర్వాహకుడి ఆస్తి, ఉత్తరం: ఎగ్జిక్యూటెంట్ ఆస్తి మరియు పాత్‌వే సైట్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 271 చ.అ.ల పునాది విస్తీర్ణం, దాని అన్ని సౌలభ్యం హక్కులతో.

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and https://www.ibapi.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం.9326716091, బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0816904@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10.04.2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

Union Bank of India ఆంధ్రా Andhra कार्पोरेशन Corporation
బెంజ్‌సర్కిల్ బ్రాంచ్, సితార టవర్స్, ఎన్‌సిబియన్ కాలనీ, బెంజిసర్కిల్, విజయవాడ-520010, సెల్ నెం.9326716091
Email:ubin0816904@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో " మరియు "అక్కడ అలానే " అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది : 30.04.2024 **ధరావత్తు చెల్లించుటకు ఆఖరి తేది : 30.04.2024**

1 **ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి వై సత్యనారాయణ, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10, **(2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. **(3) శ్రీ యడ్ల శ్రీను,** తండ్రి సత్యనారాయణ, ఎఫ్ నెం. 301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **(4) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి,** భర్త యడ్ల శ్రీను, ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా కానూరు, విజయవాడ-7. **(5) శ్రీ యడ్ల వంశీ సాయి** (దరఖాస్తుదారు-విద్యా రుణం), తండ్రి యడ్ల శ్రీను, 57-12-6/1, ఎఫ్ నెం.236, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర 2వ అంతస్తు, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10. (6) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు- విద్యా రుణం), తండ్రి సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్ నెం.236, 2వ అంతస్తు ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్ఎస్‌నెం.18/5, ఆర్.ఎల్.పి నెం.96/2011 ఆర్ఎస్ నెం.18/5(పి), ప్లాట్ నెం.11 ,12 మొత్తం విస్తీర్ణం 476.66 చ॥గ॥. దీనికి హద్దులు : **తూర్పు:** యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78 చ॥అ॥, **దక్షిణం :** కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55 చ॥అ॥, **పడమర :** దేవరాజుగట్టు నాగ శివకుమార్ మరియు ఇతరుల ఆస్తి-78 చ॥అ॥, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.- 55 చ॥అ॥. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 38 చ॥అ॥లు యొక్క అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా లేదా 31.77 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణం 476.66 చ॥గ॥లు లేదా 398.54 చ॥మీ॥ అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి.

షెడ్యూల్ బి : పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ మొత్తం విస్తీర్ణంలో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్మెంట్ నిర్మించబడింది. దీనిలో ఫ్లాట్ నెం.301, 2వ అంతస్తు. యడ్ల రామలింగేశ్వరికి చెందిన ఫ్లాట్, భర్త వై శ్రీను, Regd సేల్ డీడ్ నెం.7750/2012 తేది : 05.11.2012, ఎస్ఆర్ఓ పటమట, సరిహద్దులు : **తూర్పు:** ఓపెన్ టుస్కై, **దక్షిణం:** ఓపెన్ టుస్కై, **పడమర:** ఓపెన్ టుస్కై, **ఉత్తరం:** ఓపెన్ టుస్కై (రహదారి వైపు). పైన నాలుగు సరిహద్దుల మధ్య 746 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 157 చ॥అ॥ల సాధారణ ప్రాంతం మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.

రూ.26,76,400.67 పై॥ (రూ. ఇరవై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే) **ది.02.03.2023** నాటికి **రిజర్వుధర:రూ.22,50,000.00/-** **ఈఎమ్‌డి : 2,25,000/-**

2 **ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి. వెంకట దుర్గా సుబ్రహ్మణ్యం, హెచ్.నెం.బి-18, విజయనగర్ షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం, గదగ్ జిల్లా, కర్ణాటక. **(2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త పి.రాజేష్, హెచ్.నెం.బి-18, విజయనగర్ షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం, గదగ్ జిల్లా, కర్ణాటక. **(3) శ్రీ.పసుమర్తి రాజేష్,** తండ్రి.వెంకట దుర్గా సుబ్రహ్మణ్యం, ఫ్లాట్ నెం.ఎస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, ఎస్‌బిఐ రోడ్, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా-521105. **(4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త పి రాజేష్, ఫ్లాట్ నెం.ఎస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, ఎస్‌బిఐ రోడ్, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా-521105.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ : కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామంలో 72 చదరపు గజాల అవిభక్త వాటా మొత్తం విస్తీర్ణంలో 639 చ॥గ॥ల ఆర్ ఎస్ నెం.185/1ఎ మరియు 186/1ఎ లో ఉంది. దీనికి సరిహద్దులు : **తూర్పు:** చిన్న సీతామహాలక్ష్మి స్థలం, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **పడమర :** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం :** కంటమనేని మాధవి లత స్థలం.

షెడ్యూల్ బి : 1149 చ॥అ॥ల విస్తీర్ణంతో "శ్రీ సాయి రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులో అనంపూర్తిగా ఉన్న ఫ్లాట్ నెం - ఎస్ 1. మరియు షెడ్యూల్ ఎ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ॥అ॥ల సాధారణ ప్రాంతం : దీనికి హద్దులు **తూర్పు:** ఓపెన్ టు స్కై , తదుపరి ఫ్లాట్ నెం ఎస్-2, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టు స్కై

రూ.19,80,992.36 పై॥ (రూ. పంతొమ్మిది లక్షల ఎనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు పైసలు మాత్రమే) **ది.31.03.2021** నాటికి **రిజర్వుధర:రూ.15,84,000/-** **ఈఎమ్‌డి : 1,58,000/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and https://www.ibapi.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం.9326716091, బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0816904@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10.04.2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

HAVE A HOME A CAN FIN HOME
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ✦ DEPOSITS Translating Dreams into Reality
CIN No.L85110KA1987PLC008699

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్: 0863-2333064, సెల్: 7625079146,
ఇ-మెయిల్: guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.28,90,237/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు వడ్డీతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన **ఋణగ్రహీత: శ్రీమతి కూకట్ల కళ్యాణి, భర్త: గొడుగుల మదన్ కుమార్** మరియు **సహ-ఋణగ్రహీత: శ్రీ గొడుగుల మదన్ కుమార్, తండ్రి: మురళీ** గార్లను కోరుతూ **తేది.01.02.2024న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.10.04.2024న** దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.28,90,237/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, కట్టెవరం గ్రామ పంచాయితీ, డి.నెం.321/4, డోర్ నెం.7-6లో ఉన్న 192.5 చ॥గ॥ లేదా 161.7 చ॥మీ॥ల భూమి మరియు అందు గల ఆర్‌సిసి నివాసం భవనము యావత్తు ఆస్తినకు **హద్దులు: తూర్పు:** తోట నాగభూషణం మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** గల్లీ బజార్, **పడమర:** బజార్, **ఉత్తరం:** గ్రామ కంఠం.

తేది : 12.04.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

GRIHUM HOUSING FINANCE
గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డు ఆఫీసు : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411036.
బ్రాంచ్ ఆఫీసు నిట్ : 2వ అంతస్తు, ప్లాట్ నం.16, డో.నం.40-6/2-16, సిద్దార్థ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మొగల్‌రాజపురం, విజయవాడ-520010.
ఇ-వేలం - విక్రయ నోటీసు SARFAESI చట్టం కింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు. దిగువ వివరించిన స్థిరాస్తులు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జిఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) (ఇకపై యాక్ట్ ప్రకారం "సెక్యూర్ క్రెడిటార్" గా సూచించబడుతుంది) కి తనఖాపెట్టబడ్డాయని రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ యాక్ట్ యొక్క 13(12) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. సెక్యూర్డ్ అసెట్స్‌ను 30/03/2024న **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన ఇ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అమ్మకపు వివరణాత్మక షరతులు &నియమాల కొరకు ఇ-వేలం ప్లాట్‌ఫారం అందించిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. దయచేసి జిహెచ్‌ఎఫ్‌ఎల్‌లు/సెక్యూర్డ్ క్రెడిటార్స్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా www.grihumhousing.com లో చూడగలరు.

క్ర సం.	ప్రతిపాదన నెం. ఖాతాదారు పేరు(ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనతా స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎమ్‌డి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎమ్‌డి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/ ఏదైనా కోర్టు కేసులు (కె)
1	రుణ నెం: HL/0053/H/19/100039 & HL/0053/H/19/100040 కీర్తి భద్రయ్య (రుణగ్రహీత) కీర్తి మోహిని (సహ-రుణగ్రహీత)	నోటీసు తేది : 07.10.2023 07.10.2023 నాటికి చెల్లించబడు రూ.16,20,217.92/- (రూపాయలు పదహారు లక్షల ఇరవైవేల రెండువందల పదిహేడు & తొంభైరెండు పైసలు మాత్రమే), రియలైజేషన్ వరకు @ 15.80 వార్షికంగా వడ్డీతోసహా. 07.10.2023 నాటికి చెల్లించబడు రూ.22,79,936.79/- (రూపాయలు ఇరవైరెండు లక్షల డెబ్బైతొమ్మిదివేల తొమ్మిదివందల ముప్పైఆరు& డెబ్బైతొమ్మిది పైసలు మాత్రమే), రియలైజేషన్ వరకు @ 15.80 వార్షికంగా వడ్డీతోసహా.	భౌతికం	ఫ్లాట్ నెం.జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ పూజిత రెసిడెన్సీ, సర్వే నెం.66/7, సాయి బాబా టెంపుల్ దగ్గర, కస్తూరి నగ్మాల్‌రోడ్, ప్రసాదంపాడు పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, క్రిష్ణ జిల్లాలోని మొత్తం. విస్తీర్ణం 550చ.అ.లు, విజయవాడ సిటి, సాయిబాబా టెంపుల్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-521108.	రూ. 14,00,000/- (పద్నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 1,40,000/- (ఒకలక్షల నలభైవేల రూపాయలు మాత్రమే)	26/04/2024 Before 5 PM	10,000/-	23/04/2024 (11AM – 4PM)	29/04/2024 (11 AM- 2PM)	NIL

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటార్ బ్రాంచ్ మరియు వేలం ఆస్తులను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏదైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు తమను పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా: ప్లాట్‌నెం.68, 3వఅంతస్తు, గుర్గాం,హర్యానా-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నెం.7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ఐడి: Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : **ధరణి పి, ఇ మెయిల్ ఐడి :dharani.p@c1india.com** సంప్రదించాల్సిన నెం.9948182222. కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు **'గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎమ్‌డి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా నెం:000651000460 మరియు ఐఎఫ్‌ఎస్‌సి కోడ్- ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్, కోల్‌కతా-700001 ఏదైనా జాతీయన లేదా షెడ్యూల్ బ్యాంక్ పేరున తీసిన 26.04.2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు https://www.bankeauctions.com వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డు కాపీని పొందవలసి ఉంటుంది చిరునామా- 2వ అంతస్తు, ప్లాట్ నెం.16, డో.నం.40-6 /2-16 ఎదురు, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మొగల్రాజపురం, విజయవాడ, మొబైల్ నెం. +91 9567626050, ఇ-మెయిల్ rahul.r1@grihumhousing.com తదుపరి వివరాలు షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి https://www.bankeauctions.com & www.grihumhousing.com ఇ వేలంలో భాగం అయ్యేందుకు సందర్శించండి
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది : 13-04-2024, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ **సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది)**



మీ కోసం

కాకరకాయలను ముక్కలుగా కట్‌చేసి ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే పండిపోకుండా ఉంటాయి.

జీవన సౌరభం

కష్టపడాలనుకునే వారికి వంద మార్గాలుంటాయి. పని తప్పించుకునే వారికి వెయ్యి కారణాలుంటాయి. గెలవడానికి కారణాలు కాదు, మార్గాలు అన్వేషించాలి.

నవ భారత నిర్మాతలం



మేం పిల్లలం
దేశాభ్యుదయ సూర్యులం!
మేం పువ్వులం
దేశ భవితకు పునాదులం!
నెహ్రూ వారసులం
కలాం స్వప్నాలం
వివేకానంద శిష్యులం
మేం పిల్లలం
నవ భారత నిర్మాతలం!

ప్రగతి బాటలో ప్రయాణికులం!
అంబేద్కర్ ప్రజాస్వామ్యపు కిరణాలం!
కలలతో జీవిస్తాం
కలహాలను విస్మరిస్తాం
ఊహలలో విహరిస్తాం
ఉజ్వల భవిష్యత్‌ను నిర్మిస్తాం
రాకెట్‌లా అంతరిక్షంలో
దూసుకుపోతాం

మేం పిల్లలం
గాంధీ తాత గమ్యాలం..!

మతాలను మాయం చేస్తాం
మానవత్వం చాటి చెప్తాం
మేధావుల మాటలు వింటాం
మెరిసే తారలను కనుక్కుంటాం
మేం పిల్లలం..
కపటం లేని పసిమొగ్గలం!

- ఫిజిక్స్ అరుణ్ కుమార్,
నాగర్ కర్నూలు, 93947 49536.

ఎవరి నీడ ఏది?




పిల్లలూ, ఇక్కడ కొంత మంది పిల్లలు మాస్కులు పెట్టుకుని ఆడుకుంటున్నారు. ఎదురుగా వారి నీడలు ఉన్నాయి. ఎవరి నీడ ఏదో కనిపెట్టి జతచేయండి.

నేను గీసిన బొమ్మ



ఆరిపాక త్రివిక్రమ్,
5వ తరగతి,
ఎంపిపిఎస్, గొంపవానిపాలెం,
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఊరి చరిత్రకు ఊతకర్రలు

చరిత్ర అంటే రాజుల జీవితాలు, రాణీవాసాలు, యుద్ధాలు, కరువులు, కాటకాలు గురించి మాత్రమే కాదు. తాతముత్తాతలు నడయాడిన నేల సారం గురించి తెలుసుకోవడం కూడా చరిత్రే. వాళ్లు తిన్న తిండి, కట్టుకున్న బట్టలు, పండించిన పంట ప్రతిదీ చరిత్రకు మూలాధారమే! ఊరి పేరు, బడి, గుడి, చెరువు గట్టు, చింతచెట్టు, రచ్చబండ ప్రతిదీ చరిత్ర సారంశమే. మరి ఎంతమంది.. తాము ఉంటున్న నేల గురించి, తింటున్న తిండి గురించి, వేసుకుంటున్న బట్టల గురించి ఆరా తీస్తున్నారు? ఇంట్లో ఉన్న తాతల కాలం నాటి వస్తువుల పుట్టుపూర్వోత్తరాలు ఎంతమందికి తెలుసు? ఈ ప్రశ్నలకే సమాధానాలు వెతుకుతున్నారు ఒరిస్సాలోని ఆ విద్యార్థులు. 7 నుంచి 10వ తరగతి చదువుతున్న ఈ పిల్లలంతా తమ గ్రామం పేరు దగ్గర నుండి, పంటల చరిత్ర, విత్తనాల నాణ్యత, ఆహారపు అలవాట్లు ప్రతి ఒక్కదాన్ని వీడియో రూపంలో భద్రపరుస్తున్నారు. డాక్యుమెంట్ల రూపంలో ఇంటర్వ్యూలు చేసి మరీ చరిత్రను సేకరిస్తున్నారు.



తరుణి (15), ఒరిస్సా కురధి గ్రామంలో నివసిస్తోంది. పదవ తరగతి చదువుతోంది. ఆ గ్రామంలో ఉండే మైనా (17), పదవ తరగతి ఉత్తీర్ణత కాలేదు. ఇప్పుడు ఈ ఇద్దరూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ ఎంపోర్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ఒరిస్సా మిల్లెట్స్ మిషన్ (ఒఎంఎం) పథకంలో భాగమయ్యారు. భవిష్యత్తు తరాలకు గొప్ప చరిత్రను అందించేందుకు ఈ ఇద్దరు విద్యార్థులే కాదు; ఇంకా ఎంతోమంది పిల్లలు నడుం బిగించారు.

తరుణి, మైనా మొదట, ఊరి పెద్దలను కలిసి ఆ ఊళ్లో ఆనకట్ట గురించిన వివరాలు సేకరించారు. ఆనకట్ట ప్రారంభానికి ముందు జరిగిన పోరాటాల గురించి ఆరా తీశారు. ఆనకట్ట వల్ల ముంపు గురైన గ్రామాల వివరాలు చెప్పమన్నారు. 'మా ఊళ్లో 1982లో మన్‌భాంగ్ డ్యామ్ నిర్మించారు. అప్పటి నుండే మా గ్రామానికి మండియా గ్రామం అని పిలుస్తున్నారని తెలుసుకున్నాం. అయితే ఎప్పుడైతే డ్యామ్ కట్టడం పూర్తయ్యిందో ముంపు గ్రామాలను బలవంతంగా పక్క గ్రామాలకు తరలించినట్లు ఓ తాత చెప్పాడు. అలా చాలా మంది కుధరిఫాసా, లౌడ్‌మల్ గ్రామాలకు వలస వెళ్లినట్లు ఇంకో పెద్దాయన చెప్పాడు' అని తరుణి తను సేకరించిన సమాచారాన్ని చెప్పింది.

'ఒఎంఎం' పథకం కింద సుమారు 30 మంది విద్యార్థులు గ్రామ చరిత్రను తెలుసుకునేందుకు సిద్ధమయ్యారు. ఆదివాసీ గ్రామాల్లో పుట్టి పెరిగిన ఈ పిల్లలంతా తమ ఊరి చరిత్రను ఎలా తెలుసుకోవాలో శిక్షణ కూడా తీసుకుంటున్నారు. ఏయే అంశాలపై దృష్టి పెట్టాలి? ఏయే ప్రశ్నలు అడగాలి? వంటి వాటిలో తర్ఫీదు పొందుతున్నారు. ఎంగేజింగ్ స్కూల్ చిల్డ్రన్ ఫర్ డాక్యుమెంటేషన్ ఆఫ్ ఆగ్రోబయోడైవర్సిటీ, క్రాపింగ్ సిస్టమ్ అండ్ ఫుడ్ కల్చర్' ప్రోగ్రామ్ కింద వీరికి వీడియో డాక్యుమెంటేషన్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన 15 గ్రామాలను ఈ ప్రాజెక్టులో భాగం చేశారు. మొబైల్ ఫోన్‌లోనే ఈ సమాచారాన్ని నిక్షిప్తం చేసేలా విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్న ఈ విద్యార్థులు గ్రామ చరిత్రను రాబట్టడం, ఎడిటింగ్ చేయడం వంటివన్నీ స్వయంగా నిర్వహిస్తున్నారు. ఇంటర్వ్యూ చేసే ప్రశ్నలను నిపుణులు బుక్‌లెట్ రూపంలో కూడా అందిస్తున్నారు. అలా సేకరించిన సమాచారంతో సెమినార్లు, వర్క్‌షాపులు నిర్వహిస్తున్నారు.

'స్కూల్లో మేము దేశం గురించి, రాష్ట్రాల గురించి తెలుసుకున్నాం. మా గ్రామం గురించి తెలుసుకున్నది మాత్రం చాలా తక్కువ. కానీ ఈ ప్రాజెక్టులో భాగమయ్యాక మా గ్రామ చరిత్రను తెలుసుకుంటుంటే ఒకింత ఆశ్చర్యంగా, ఆనందంగా ఉంది' అంటోంది పదవ తరగతి చదువుతున్న బాబులా గోలరీ (16).

'మా ఊరి పేరు ఎలా వచ్చిందో నాకు తెలియదు. కానీ ప్రాజెక్టులో భాగమయ్యాక ఆ చరిత్రను స్వయంగా సేకరించాను' అంటోంది కిషోరీ నగరి బ్లాకులో 'హిమిత్ర' గ్రామంలో ఉంటున్న 13 ఏళ్ల అప్రియంకితా బారిక్.



'చరిత్ర తెలుసుకోవడం అంటే కేవలం ఊరి పేరు మాత్రమే కాదు, మా వ్యవసాయ పద్ధతులు, అందులో చోటుచేసుకున్న మార్పులు, ఆహారపు అలవాట్లు, ఆధునిక కాలంలో కనుమరుగైన గ్రామ సంస్కృతి వంటివన్నీ డాక్యుమెంటేషన్ రూపంలో భద్రపరుస్తున్నాం. సమావేశాలు, ఇంటర్వ్యూల్లో ఎంతోమంది పెద్దలను కలుస్తున్నాం. వారు చెప్పిన చరిత్ర సాక్ష్యాలను సజీవంగా ఉంచడంలో సఫలమవుతున్నాం' అంటూ ఎంతో సంతోషపడుతూ చెబుతోంది తరుణి.

'గ్రామంలో ఒకప్పుడు తేనె, చెట్టు బెరడ్లు, వేర్లు, దుంపలు, పండ్లు, బెర్రీలు, పుట్టగొడుగులు వంటి అటవీ ఉత్పత్తులను సేకరించడం వృత్తిగా ఉండేది. ఐదు కుటుంబాలకు మించి లేని గ్రామంలో ఇప్పుడు 80 ఇళ్లు ఉన్నాయి. ఇప్పుడు వ్యవసాయ పద్ధతుల్లో గణనీయ మార్పు వచ్చింది. మా చిన్నప్పుడు నాన్న 32 రకాల పంట్లను పండించేవాడు. కానీ ఇప్పుడు గోధుమ, పత్తి, బంగాళదుంప తప్ప మరే ఇతర పంట కనిపించడం లేదు' అంటున్న 74 ఏళ్ల మదన్ పంగీ ఆవేదనని తరుణి తన మొబైల్ ఫోన్లో రికార్డ్ చేసింది.

ఈ చరిత్ర ఆ గ్రామాలకే కాదు.. ప్రతి గ్రామం ఎంతో చరిత్రను తనలో నిక్షిప్తం చేసుకుని ఉంటుంది. గ్రామంలో తల పండిన ప్రతి అవ్వ, తాత చరిత్రకు సజీవ సాక్ష్యం. చాలామంది విద్యార్థులు పుస్తకాల్లో గత కాలపు ఆనవాళ్లు తెలుసుకుంటుంటారు. కానీ ఈ ఆదివాసీ గ్రామ విద్యార్థులు పెద్ద పెద్ద చదువులు లేకపోయినా తమ గ్రామాల చరిత్రనే భవిష్యత్తు తరాలకు అందించేందుకు నడుంబిగించారు. వీరి చొరవను ప్రశంసించకుండా ఉండలేం. ఈ చొరవ ప్రతి గ్రామంలోనూ రావాలని ఆశిద్దాం.



స్పెషల్ సాంగ్!



ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'వార్ 2' చిత్రం నుండి తాజాగా ఒక ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. హృతిక్, ఎన్టీఆర్ కాంబోలో ఓ పాట చిత్రీకరణ చేయబోతున్నారని సమాచారం. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన ఈ స్పెషల్ సాంగ్ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. 'వార్' ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారు. ఈ సారి 'వార్ 2'లో రాబోయే పాట నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతుందని బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

'భజే వాయు వేగం' పోస్టర్ విడుదల



యువి క్రియేషన్స్ సమర్పణలో హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను హీరో మహేష్‌బాబు సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయని ఆయన అభినందించారు. చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. హీరోయిన్‌గా ఐశ్వర్య మీనన్ నటిస్తున్నారు. రాహుల్‌టైసన్ ఓ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ప్రశాంత్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్‌కుమార్ రాజు పి., కోప్రొడ్యూసర్‌గా ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కో ప్రొడ్యూసర్‌గా అజయ్ కుమార్ రాజు వ్యవహరిస్తున్నారు. క్రికెట్‌బ్యాట్‌తో హీరో కార్తికేయ పరుగులు పెడుతుండటం, మరోవైపు పెద్ద మొత్తంలో డబ్బు ఎగరటం కనిపిస్తోంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర నిర్మాతలు ప్రకటించారు.

అస్వస్థతకు గురైన సాయజి షిండే



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సాయాజి షిండే ఆస్పత్రిపాలయ్యారు. ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు అతడికి ఆంజియోప్లాస్టీ చేశారు. ప్రస్తుతం షిండే పరిస్థితి నిలకడగా ఉంది. 'సాయాజి షిండే కొద్దిరోజుల క్రితమే అస్వస్థతకు లోనయ్యారు. దీంతో ఆయనకు కొన్ని పరీక్షలు చేయగా తన గుండెలో సమస్య ఉన్నట్లు తేలింది. హృదయంలోని కుడివైపు సిరలు పూర్తిగా మూసుకుపోయాయి. ఆంజియోప్లాస్టీ చేయాల్సిందేనని చెప్పాం. దీంతో తన షూటింగ్స్ క్యాన్సిల్ చేసుకుని చికిత్స కోసం రెడీ అయ్యారు. పరిస్థితి విషమించకముందే జాగ్రత్తపడటంతో విజయవంతంగా సర్జరీ పూర్తి చేశాం. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉంది. రెండురోజుల్లో డిశ్చార్జ్ చేస్తాం' అని ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు.



3న శబరి విడుదల

వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. మహర్షి కూండ్ల సమర్పణలో మహామూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. మే 3న ఈ సినిమా విడుదల కానుంది. శుక్రవారం నాడు ఐదుభాషల్లో ట్రైలర్ విడుదల చేశారు. హీరో వరుణ్‌సందేశ్ ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. తమిళ ట్రైలర్‌ను నిర్మాత మహేంద్రనాథ్ విడుదల చేశారు. వరలక్ష్మీ శరత్‌కుమార్ మాట్లాడారు. 'తెలుగులో ఫస్ట్‌టైమ్ ఫిమేల్ ఒరియెంటెడ్ సినిమా చేశా. నా క్యారెక్టర్ చుట్టూ నడిచే సినిమా ఇది. చాలా అద్భుతంగా తెరకెక్కింది. ఇప్పుడు ప్రేక్షకులు మంచి టాక్ వస్తే సినిమాలు చూస్తున్నారు. గుడ్ కంటెంట్ ఉంటే చూస్తున్నారు. 'శబరి'గా నా పాత్ర చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అని వివరించారు. ఈ కార్యక్రమంలో నటుడు ఫణి, సినిమాటోగ్రాఫర్ నాని చమిడిశెట్టి, ఆర్ట్ డైరెక్టర్ ఆశిష్‌తేజ్, కాస్ట్యూమ్ డిజైనర్ మానస నున్న, కొరియోగ్రాఫర్ రాజ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రదీప్ రంగనాథన్ హీరోగా



'లవ్‌టుడే' చిత్రంతో కథానాయకుడిగా పరిచయమైన ప్రదీప్ రంగనాథన్ మరోసారి కథానాయకుడిగా నటించడానికి సిద్ధం అవుతున్నారు. ఈ చిత్రం ద్వారా తన కాలేజ్‌మేట్ అశ్వంత్ మారిముత్తు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అశ్వంత్ గతంలో కొన్ని షార్ట్ ఫిలింస్ చేశారు. ఏజీఎస్ ఎంటర్‌టైయిన్‌మెంట్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు నిర్మాతలు పేర్కొన్నారు.

రాజ్‌తరుణ్ సినిమా ప్రారంభం



రాజ్‌తరుణ్ హీరోగా గోవిందరాజు సమర్పణలో కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి ప్రొడక్షన్ నం.1 సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం రామానాయుడు స్టూడియోలో శుక్రవారం జరిగింది. నూతన దర్శకుడు రమేష్ కడుములని పరిచయం చేస్తూ ఈ సినిమాని మురళీధర్‌రెడ్డి, కెబిటిఎస్ శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. రాశిసింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్, నక్కిన త్రినాథరావు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వివేక కూచిబొట్ల తదితరులు హాజరయ్యారు. స్క్రిప్ట్ అందజేశారు. ఈనెల 15 నుంచి షూటింగ్ ప్రారంభం కానుంది.

లక్నోకు ఢిల్లీ ఝలక్

- ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం
- కుల్దీప్‌కు మూడు వికెట్లు
- ఈ సీజన్‌లో క్యాపిటల్స్‌కు రెండో గెలుపు



లక్నో: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో తొలిసారి ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని సొంతం చేసుకుంది. భారత్‌రత్న శ్రీ అటల్‌బిహారి వాజ్‌పేయి ఏక్నా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన లక్నోను స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(3/20) స్పిన్ దెబ్బకు 20 ఓవర్లలో 167పరుగులకే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు 18.1 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 170 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఛేదనలో ఢిల్లీ ఓపెనర్ పృథ్వీ షా(32) రాణించినా.. స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్(8) నిరాశపరిచాడు. ఆ తర్వాత ఫ్రేజర్(55) అర్ధసెంచరీకి తోడు కెప్టెన్ పంత్(41)బ్యాటింగ్‌లో రాణించారు. వీరిద్దరూ 3వ వికెట్‌కు 77పరుగులు చేసి ఢిల్లీని విజయతీరాలకు చేర్చారు. ఆ తర్వాత హోప్, స్టబ్స్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. లక్నో బౌలర్లు బిష్ణోయ్‌కు రెండు, నవీన్, యశ్ ఠాకూర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. డేంజరస్ ఓపెనర్ క్వింటన్ డికాక్(19), దేవ్‌దత్ పడిక్కల్(13)లను ఖలీల్ అహ్మద్ ఎల్బీగా పెవీలియన్‌కు చేర్చాడు. జట్టు స్కోర్ 28పరుగుల వద్ద లక్నో జట్టు తొలి వికెట్ కోల్పోయినా.. 77 పరుగులకే చేరేసరికి ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత రాహుల్, స్టోయినిస్‌తో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినా.. చైనామన్ కుల్దీప్ వరుస బంతుల్లో మార్కస్ స్టోయినిస్(8), నికోలస్ పూరన్(0)లను ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్లో కేఎల్ రాహుల్(39)ను పెవిలియన్ పంపి లక్నోను పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత ఇషాంత్ శర్మ ఓవర్లో దీపక్ హుడా(10) వెనుదిరిగాడు. కృణాల్ పాండ్యా కూడా నిరాశపరచడంతో లక్నో జట్టు 94పరుగులకే 7వికెట్లు కోల్పోయి మరింత కష్టాల్లో పడింది. ఆ దశలో ఆయుష్ బడోని(65)మెరుపు అర్ధసెంచరీకి తోడు అర్షద్ ఖాన్(20నాటౌట్) ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి 8వ వికెట్‌కు 73పరుగులు జతచేసి లక్నోజట్టు గౌరవప్రద స్కోర్ చేసేందుకు దోహదపడ్డారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్‌కు మూడు, ఖలీల్ అహ్మద్‌కు రెండు, ఇషాంత్, ముఖేశ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుల్దీప్ యాదవ్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు..

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: డికాక్ (ఎల్‌బి)ఖలీల్ అహ్మద్ 19, కెఎల్ రాహుల్ (సి)పంత్ (బి)కుల్దీప్ 33, దేవదత్ పడిక్కల్ (ఎల్‌బి)ఖలీల్ అహ్మద్ 3, స్టొయినీస్ (సి)ఇషాంత్ (బి)కుల్దీప్ 8, పూరన్ (బి)కుల్దీప్ యాదవ్ 0, దీపక్ హుడా (సి)వార్నర్ (బి)ఇషాంత్ 10, ఆయుష్ బడోని (నాటౌట్) 55, కృణాల్ పాండ్యా (సి)పంత్ (బి)ముఖేశ్ కుమార్ 3, అర్షద్ ఖాన్ (నాటౌట్) 20, అదనం 10. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 167పరుగులు. **వికెట్ల పతనం:** 1/28, 2/41, 66/3, 4/66, 5/77 6/89 7/94 **బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 4-0-41-2, ఇషాంత్ శర్మ 4-0-36-1, ముఖేశ్ కుమార్ 4-0-41-1, అక్షర్ పటేల్ 4-0-26-0, కుల్దీప్ యాదవ్ 4-0-20-3,

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి)పూరన్ (బి)బిష్ణోయ్ 32, వార్నర్ (బి)యశ్ ఠాకూర్ 8, ఫ్రేజర్ (సి)అర్షద్ ఖాన్ (బి)నవీన్-ఉల్-హక్ 55, పంత్ (స్టంప్)రాహుల్ (బి)బిష్ణోయ్ 41, స్టబ్స్ (నాటౌట్) 15, హోప్ (నాటౌట్) 11, అదనం 8. (18.1ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 170పరుగులు. **వికెట్ల పతనం:** 1/24, 2/63, 3/140, 4/146 **బౌలింగ్:** అర్షద్ ఖాన్ 3.1-0-34-0, నవీన్-ఉల్-హక్ 3-0-23-1, యశ్ ఠాకూర్ 4-0-31-1, కృనాల్ పాండ్యా 3-0-45-0, రవి బిష్ణోయ్ 4-0-25-2, స్టొయినీస్ 1-0-10-0

ఐపిఎల్‌లో నేడు
పంజాబ్ × రాజస్తాన్
వేదిక: ఛండీగఢ్; రా.7.30గం॥లకు



ఈస్ట్‌జోన్‌కే టైటిల్

మహిళల ఇంటర్ జోనల్ మల్టీ-డే ట్రోఫీ

ముంబయి: మహిళల ఇంటర్ జోనల్ మల్టీ-డే టైటిల్‌ను ఈస్ట్‌జోన్ జట్టు చేజిక్కించుకుంది. సౌత్‌జోన్ మహిళల జట్టు నిర్దేశిం 184పరుగుల లక్ష్యాన్ని ఈస్ట్‌జోన్ జట్టు 61.3ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఈస్ట్‌జోన్ జట్టు బ్యాటర్ దీప్తి శర్మ(46), రీచా ఘోష్(33) రాణించగా.. సౌత్‌జోన్ బౌలర్ సహానా పవార్, మిన్ను మణి మూడేసి వికెట్లతో రాణించారు. ఈస్ట్‌జోన్ కెప్టెన్‌కు టైటిల్‌ను టీమిండియా మహిళలజట్టు మాజీ కెప్టెన్ శుభాంగి కులకర్ణి అందజేశారు. అలాగే రూ.50లక్షల ప్రైజ్‌మనీ దక్కింది. రన్నరప్‌గా నిలిచిన సౌత్‌జోన్‌కు రూ.20లక్షల ప్రైజ్‌మనీ దక్కింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిన్న మణికి, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ దీప్తి శర్మకు లభించాయి.

స్కోర్: సౌత్‌జోన్ : 133, 179, ఈస్ట్‌జోన్ : 129, 184/9

మెరిసిన రుతిక

కొరియాపై 2-1తో విజయం
బిల్లీ జీన్ కప్-2024

ఛాంగ్‌షా(చైనా): ఆసియా పసిఫిక్ ఓషియానా టెన్నిస్‌లో భాగంగా బిల్లీ జీన్ కింగ్‌కప్-2024లో భారత క్రీడాకారిణుల హవా కొనసాగుతోంది. తొలి లీగ్‌లో తైవాన్‌లపై నెగ్గిన భారత మహిళలబృందం.. తాజాగా కొరియాపైనా ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మూడో లీగ్ పోటీలో భారత్ 2-1తేడాతో కొరియాను చిత్తుచేసింది. రుతుజ భోసాలే, అంకితా రైనా, ప్రార్థనా థోంబరేలతో కూడిన భారత బృందం ప్రపంచ గ్రూప్ ప్లే-ఆఫ్‌లో చోటుకోసం ఈ టోర్నీ బరిలోకి దిగింది. తొలి సింగిల్స్‌లో రుతుజ 6-2, 6-2తో సోహ్యాన్‌ను చిత్తుచేయగా.. రెండో సింగిల్స్‌లో అంకిత రైనా 2-6, 3-6తో సుజోంగ్ జాంగ్ చేతిలో ఓటమిపాలైంది. ఇక నిర్ణయాత్మక డబుల్స్‌లో అంకిత-ప్రార్థన 6-4, 6-4తో కిమ్-సోయున్‌లను చిత్తుచేయడంతో భారత్‌కు విజయం వరించింది. శనివారం జరిగే చివరి లీగ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. మరోవైపు న్యూజిలాండ్ రెండు విజయాలతో అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించండి

- సిహెచ్ ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపాల్టీల్లోని అవుట్‌సోర్సింగ్ కార్మికులతోపాటు కరోనా, అదనపు కార్మికులకు మార్చి నెల వేతనం, బకాయిలు, తదితర వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మిని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఉమామహేశ్వరరావు కోరారు. శుక్రవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి ఆయా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 17 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా గుంటూరు జిల్లాలోని రెండు కార్పొరేషన్లు, రెండు మున్సిపాల్టీల్లో ఇవ్వలేదని, రూ.1000 కానుక కూడా ఇవ్వలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, అనంతపురం, సత్యసాయి, ఎన్‌టిఆర్, కృష్ణా, పల్నాడు జిల్లాల్లోనూ నేటికీ సమ్మెకాలం వేతనం ఇవ్వలేదని ఆయన తెలిపారు. అలాగే అనేక మున్సిపాల్టీల్లో రూ.6 వేల హెల్త్ అలవెన్స్ చెల్లించలేదని చెప్పారు. ఈ సందర్భంగా వై శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున కొత్త జిఓలు జారీ చేయలేమని, బకాయి వేతనాలు, కొత్త వేతనాలు సిఎఫ్‌ఎంఎస్ అనుమతి రాగానే వేస్తామని తెలిపారు.

దొంగ సర్వేలతో వైసిపి మైండ్ గేమ్

- ఈ ఎన్నికల్లో పోటీ చేస్తా : ఎంపి రఘురామ కృష్ణంరాజు

ప్రజాశక్తి - పెదఅమిరం (పశ్చిమగోదావరి జిల్లా)

దొంగ సర్వేలతో వైసిపి నాయకులు మైండ్‌గేమ్ ఆడుతున్నారని, ఆంధ్రప్రదేశ్‌ను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని నరసాపురం ఎంపి కనుమూరి రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పెదఅమిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడపడితే అక్కడ లభిస్తున్నాయని అన్నారు. మంతెన రామరాజుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే పెట్రోల్ పోసుకుంటామని బెదిరించడం సరికాదన్నారు. తనని ఈ ఊరువాడు కాదని మాట్లాడుతున్నారని, తాను ఈ ప్రాంతం వాడినేనని స్పష్టం చేశారు. తన స్వగ్రామం ఐ భీమవరం అని పెదఅమిరంలో ఉంటున్నానని చెప్పారు. ఢిల్లీ నుంచి ముగ్గురు బిజెపి ప్రతినిధులు వస్తున్నారని, వారి సమావేశం అనంతరం ఎంపిగా అవకాశం వస్తే పోటీ చేస్తానని, లేదంటే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పారు. రామరాజు ఒకపక్క వైసిపితో మంతనాలు జరుపుతూ మరోవైపు టిడిపిని అల్లరి చేయడం సరైంది కాదన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- పిఎన్‌ఎం కర్నూలు జిల్లా కార్యాలయం ప్రారంభ సభలో గఫూర్


పిఎన్‌ఎం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జి.పుల్లయ్య, చిత్రంలో గఫూర్ తదితరులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మారుతున్న సమాజానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను ప్రజా నాట్యమండలి కళాకారులు అందిపుచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ అన్నారు. 'సర్దార్ హష్మీ-డాక్టర్ గరికపాటి రాజారావు' పేరుతో కర్నూలు కొత్త బస్టాండు వద్ద నిర్మించిన ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయాన్ని రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య ప్రారంభించారు. శిలాఫలకాన్ని మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. గఫూర్ ఆవిష్కరించారు. ముందుగా సర్దార్‌హష్మీ చిత్రపటానికి ముఖ్య అతిథులు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎంపి. బసవరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ... కళాకారులకు ఓ కార్యాలయం ఉండడం సంతోషకరమైన విషయమని, నూతన నైపుణ్యాలతో కళాకారుల తయారీకి ఈ కార్యాలయం ఉపయోగపడాలని ఆకాంక్షించారు. నేటికీ కళలకు ఆదరణ ఉందని, ప్రజా కళలను పోషించుపోవాల్సిన బాధ్యత ప్రజలు, కళా పోషకులపై ఉందని చెప్పారు. సర్దార్ హష్మీ వీధి నాటకాలు వేసే వారిని, ప్రజా ఉద్యమాలు, ప్రజలను చైతన్యం చేయడం కోసం తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా కార్యాలయాన్ని ప్రారంభించడం హర్షణీయమన్నారు. జి.పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి ఒక చైతన్య స్ఫూర్తి అని, అభ్యుదయ సాహిత్యానికి చిరునామా అని, దీనిని నిరంతరం కొనసాగించాలని సూచించారు. వ్యాపారవేత్త వాహీద్ హుస్సేన్, లలిత కళా సమితి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి. ఓబులయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలను చైతన్యపరచడంలో ప్రజానాట్యమండలి కళాకారుల పాత్ర చాలా కీలకమైందని, తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. సాంస్కృతికంగా సమాజం పక్కదారి పడుతుందని, ఈ సమయంలో అభ్యుదయ కళాకారుల పాత్ర చాలా కష్టతరమైందని, ప్రజానాట్యమండలి బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాష్ట్ర కార్యాలయం నిర్మాణం కూడా జరుగుతుందని, అందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు పాటలు పాడి కళాకారుల త్యాగాల గురించి వివరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.ఎస్. రాధాకష్ణ, పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి ఈ. నాగరాజు, ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు అరుణమ్మ, అలివేలు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

- తిరుపతిలో ఎన్నికల సామగ్రిని పరిశీలించిన ఎమ్‌కె మీనా
- ఎస్‌వి యూనివర్సిటీలో సెల్ఫీ పాయింట్

ప్రజాశక్తి - ఎస్‌వియు క్యాంపస్, తిరుమల

ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎన్నికల సామాగ్రి, ఇతర పరికరాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు విలువ, ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో గొప్పదని, దానిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని అన్నారు. యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో సెల్ఫీ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భారతి, రిజిస్ట్రార్ రజనీ, ఇతర అధికారులు ప్రారంభించారు.



శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అభిషేక సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజయ్ కరోల్, ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, రాష్ట్ర మంత్రి చెల్లు బోయిన వేణు గోపాలకృష్ణ, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

జ్యూట్‌మిల్లు తెరిపించాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

చట్ట విరుద్ధంగా మూసివేసిన కొత్తూరు జ్యూట్ మిల్లును తెరిపించాలని డిమాండ్ చేస్తూ ఏలూరులోని జాయింట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి వీరంకి సాయిబాబు మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే అత్యాధునిక పరిశ్రమ అయిన కొత్తూరు జ్యూట్ మిల్లును అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండగా అదను చూసి యాజమాన్యం చట్టవిరుద్ధంగా మూసేయడం సరికాదన్నారు. దీని వల్ల ఏలూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఉపాధిని కోల్పోయారని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కొత్తూరు మిల్లును తెరిపించాలని, మూడు వేల మంది కార్మికుల ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, సిఐటియు నగర అధ్యక్షులు బి జగన్నాధరావు, యూనియన్ కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



జెసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న నేతలు, కార్మికులు



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న జ్ఞానమణి

మానవ హక్కుల ప్రదాత అంబేద్కర్

- కెయు ఉపకులపతి ఆచార్య జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ (కృష్ణాజిల్లా)

స్వతంత్ర భారత దేశంలో మానవ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, రాజ్యాంగ రచన ద్వారా తనకొచ్చిన అవకాశాన్ని సాకారం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎస్‌సి, ఎస్‌టి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో మానవ హక్కుల ప్రదాతగా అంబేద్కర్ ప్రపంచ దేశాలలో కీర్తింపబడుతున్నారన్నారు. విద్య ద్వారా మాత్రమే నిమ్న జాతుల స్థితి గతులు మారుతాయని గట్టిగా నమ్మిన వ్యక్తి అని చెప్పారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ మహనీయుల గురించి ప్రసంగాలు విని ఊరుకోకుండా ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు. తొలుత అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఉపకులపతి, రిజిస్ట్రార్ నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎస్‌సి, ఎస్‌టి విభాగం సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమారి పాల్గొన్నారు.

గిరిజన చట్టాలను తుంగలో తొక్కిన జగన్

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అదానీ కోసం గిరిజన చట్టాలను జగన్ సర్కారు తుంగలో తొక్కిందని, మన్యం స్టోరేజ్ హైడ్రోపవర్ ప్రాజెక్టులను అదానీ కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని పోర్టులు, పవర్ ప్రాజెక్టులు, సోలార్ విద్యుత్తు ఒప్పందాలు అదానీ కంపెనీలకే అప్పనంగా అప్పగించిందన్నారు. ఇప్పుడు మన్యంలో స్టోరేజ్ హైడ్రోపవర్ ప్రాజెక్టులనూ అదానీకి కట్టబెడుతూ గిరిజన చట్టాలను, హక్కులను హరిస్తోందన్నారు. గిరిజనేతరులకు ప్రాజెక్టులు ఇవ్వకూడదని గిరిజన చట్టాలు స్పష్టం చేస్తున్నా, జగన్ సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. 3,400 మెగావాట్ల సామర్ధ్యం గల 3 స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీ కంపెనీకి 1000 మెగా వాట్ల సామర్ధ్యం గల మరో ప్రాజెక్టు జగన్ కంపెనీ షిర్డీసాయి ఎలక్ట్రికల్‌కు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు.

గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన ఉధృతం

- విధులు బహిష్కరణతో స్తంభించిన కార్యకలాపాలు


పోర్టు గేటు వద్ద ఆందోళన చేపట్టిన కార్మికులతో గంగారావు, జగన్ తదితరులు

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అదానీ గంగవరం పోర్టు కార్మికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. రెండు రోజులుగా నిరసన తెలుపుతున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడంతో వారంతా విధులను బహిష్కరించి గేటు వద్ద బైఠాయించారు. కార్గో హ్యాండ్లింగ్‌ను పూర్తిగా నిలిపేశారు. సుమారు 4 వేల మంది కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో పోర్టు స్తంభించింది. తమ జీతాలు పెంచడంతోపాటు ఇతర సమస్యలనూ పరిష్కరించకుంటే ఈ ప్రాంతాన్ని విడిచి పోర్టు యాజమాన్యం వెళ్లిపోవాలని తెగేసి చెప్పారు. కార్మికుల ఆందోళనను ఉద్దేశించి గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా గంగవరం పోర్టులో వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగలేదన్నారు. వారి కుటుంబాలు బతకడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులో ప్రమాదాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం నడుమే కార్మికులు పనిచేయాల్సి వస్తోందని తెలిపారు.

కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. విశాఖ పోర్టులో ఇస్తున్న వేతనాల మాదిరిగానే గంగవరం పోర్టులోనూ ఇవ్వాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.36 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోర్టులో మరణించిన కార్మికులకు, అంగవైకల్యం బారినపడ్డ కార్మికుల కు తక్షణం సమగ్రమైన నష్టపరిహార ప్యాకేజీని ప్రకటించా లని కోరారు. అన్ని విభాగాల్లోనూ ఎనిమిది గంటల పని విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్‌డిఒ కారు అడ్డగింత

అదానీ గంగవరం పోర్టులో కార్మికులు విధులు బహిష్కరించిన విషయం తెలిసి ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్ పోర్టులోకి వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ఆయన కారును కార్మికులు అడ్డగించారు. మూడు రోజులుగా నిరసన తెలియజేస్తున్నా యాజమాన్యం స్పందించడం లేదని ఆర్‌డిఒకు దృష్టికి తెచ్చారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తెలిపారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలపై పోర్టు యాజమాన్యంతో మాట్లాడానని, ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.



పోర్టు వాహనాలను అడ్డుకున్న ఉపాధి కార్మికులు

'ఉపాధి' పనులు అడ్డగించిన పోర్టు అధికారులు

- మూలపేటవాసుల ఆగ్రహం
- పోర్టు వాహనాలు అడ్డగింత

ప్రజాశక్తి - నౌపడ (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్వాసిత ప్రాంతం మూలపేటలో రెండు రోజులుగా చేపడుతున్న ఉపాధి పనులను పోర్టు అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన మూలపేట గ్రామస్తులు, ఉపాధి కార్మికులు పోర్టు వాహనాలను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. తాము గ్రామంలో ఉన్నంత వరకు ఉపాధి పనులు అడ్డుకునే హక్కు పోర్టు యాజమాన్యానికి లేదని తెలిపారు. గతంలో 81.09 ఎకరాల రెవెన్యూ భూములను ఎపి మార్టిటైమ్ బోర్డుకు కేటాయించారని, ఆ భూములు పోర్టు పరిధిలోకి వస్తాయని పోర్టు అధికారులు చెప్పడంతో వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోర్టు కోసం భూములు ఇచ్చాక మళ్లీ ఎందుకు పనులు చేస్తున్నారని పోర్టు అధికారులు ప్రశ్నించడంతో గ్రామస్తులు ఆగ్రహించారు. ప్రభుత్వం ఈ భూముల్లో ఉపాధి పనులకు నిధులు మంజూరు చేసిందని, పనులు నిలుపుదల చేయించడానికి మీరెవరంటూ గ్రామస్తులు పోర్టుకు వచ్చే పలు ఉద్యోగస్తుల వాహనాలను, రాళ్లు, మట్టి తరలిస్తున్న లారీలను నిలుపుదల చేశారు. సబ్ కలెక్టర్, తహశీల్దార్ వచ్చి ఎందుకు ఉపాధి పనులు చేయకూడదో వివరణ ఇవ్వాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఆందోళన విషయాన్ని ఎంపిడిఒ ఉమాసుందరి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందిస్తూ.. ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి రెండు రోజుల్లో ఉపాధి పనులు కల్పిస్తామని తెలపడంతో కార్మికులు ఆందోళన విరమించారు.



బంగారం @ రూ.75వేలు..!

- కొనడం కష్టమే..

న్యూఢిల్లీ : బంగారం ధర రాకెట్ కంటే వేగంగా పెరుగుతోంది. సామాన్యుడు కొనలేని స్థాయికి చేరింది. పది గ్రాముల బంగారం ధర పన్నులతో కలుపుకుని ఏకంగా రూ.75వేల మార్క్‌ను తాకింది. ఒక్క పూటలోనే వెయ్యి రూపాయలు పెరిగింది. వెండి గ్రాము ధర రూ.900కు ఎగిసింది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. శుక్రవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1,090 పెరిగి రూ.73,310కు చేరింది. 22 క్యారెట్ల ధర రూ.1,000 ఎగిసి రూ.67,200 వద్ద నమోదయ్యింది. దీనికి 3 శాతం జిఎస్‌టి అదనం. కిలో వెండిపై రూ.1,500 పెరిగి రూ.90,000గా నమోదయ్యింది. అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ పెరగడంతో ధరలు ఎగుస్తున్నాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు (32 గ్రాములు) బంగారం ధర 2,388 డాలర్ల వద్ద నమోదవుతోంది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఎప్పుడైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయొచ్చన్న వార్తలు పసిడికి మరింత డిమాండ్‌ను పెంచింది.

టిసిఎస్‌లో భారీగా తగ్గిన ఉద్యోగులు

- గతేడాది 13వేల మందికి కోత..!
- క్యూ4లో రూ.12,435 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 1,759 ఉద్యోగులు తగ్గారు. గడిచిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉద్యోగుల్లో 13,249 మంది మేర తగ్గారు. ఆ మొత్తం మంది మానేశారా..? లేకా తొలగించారా అనేది స్పష్టత లేదు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్య నికరంగా 22,600 పెరగడం విశేషం. తాజా గణాంకాల ప్రకారం మార్చి 31 నాటికి టిసిఎస్‌లో 6,01,546 మంది ఉద్యోగులున్నారు. మొత్తం సిబ్బందిలో 35.6 శాతం మహిళలు కాగా.. 152 దేశాలకు చెందినవారు ఉన్నారని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) ఎన్ గణపతి సుబ్రమణియన్ తెలిపారు. ఉద్యోగుల వలసల రేటు 12.5 శాతానికి తగ్గిందని టిసిఎస్ చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచిన వారికి రెండంకెల ఇంక్రిమెంట్ ఉంటుందని ఆయన వెల్లడించారు. గతేడాది కొత్త నియామకాలు 6,333కు తగ్గాయి. నాలుగో త్రైమాసికంలో కేవలం 821 మంది కొత్త ఉద్యోగులను మాత్రమే తీసుకుంది.

గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో టిసిఎస్ నికర లాభాలు 9 శాతం పెరిగి రూ.12,434 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది క్యూ4లో రూ.11,058 కోట్ల లాభాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో రూ.59,162 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.61,237 కోట్లకు చేరింది. తుది డివిడెండ్ కింద ప్రతీ షేర్‌పై రూ.28 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. గడిచిన త్రైమాసికంలో తమ కంపెనీ మెరుగైన ప్రగతిని కనబర్చిందని గణపతి సుబ్రమణియన్ అన్నారు. వర్ధమాన మార్కెట్ల వృద్ధి మరింత పటిష్టతను పెంచిందన్నారు. శుక్రవారం బిఎస్‌ఇలో టిసిఎస్ షేర్ విలువ 0.45 శాతం పెరిగి రూ.4,000.30 వద్ద ముగిసింది.

మార్చిలో 4.85 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ : ఈ ఏడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 4.85 శాతంగా నమోదయ్యిందని కేంద్ర గణంకాల శాఖ తెలిపింది. ఇంతక్రితం మాసం ఫిబ్రవరిలో 5.09 శాతంగా ఉందని పేర్కొంది. గడిచిన నెలలో పట్టణ సిపిఐ 4.14 శాతంగా, గ్రామీణ ద్రవ్యోల్బణం 5.45 శాతంగా నమోదయ్యింది. ఆహార ద్రవ్యోల్బణం 8.66 నుంచి 8.52 శాతానికి దిగి వచ్చింది. దేశంలో ద్రవ్యోల్బణం తగ్గుతున్నప్పటికీ.. ఇప్పటికీ నిర్దేశిత 4 శాతం ఎగువనే నమోదవుతోందని ఇటీవల ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. రెండేండ్ల క్రితం 2022 ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 7.8 శాతం గరిష్టానికి ఎగిసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాధారణ వర్షపాతం నమోదైతే రిటైల్ ద్రవ్యోల్బణం 4.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది.

సెన్సెక్స్ 800 పాయింట్ల పతనం



ముంబయి : అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ నష్టాలు చవి చూశాయి. ముఖ్యంగా అమెరికాలో అంచనాలు మించి ద్రవ్యోల్బణం నమోదయ్యిందనే వార్తలు సూచీల్లో ప్రతికూలతను పెంచాయి. ప్రస్తుత ఏడాదిలో మూడు సార్లు వడ్డీ రేట్లు తగ్గింపు ఉంటుందన్న ఆశలను ద్రవ్యోల్బణ గణాంకాలు నీరుగార్చాయి. అదే విధంగా పెరిగిన చమురు ధరలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈ పరిణామాలతో శుక్రవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ ఉదయం 74,890 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం ఒత్తిడిలోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో తుదకు 793 పాయింట్లు పతనమై 74,245 వద్ద ముగిసింది. నిఫ్టీ 234.40 పాయింట్ల నష్టంతో 22,519 పాయింట్లకు జారింది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, టిసిఎస్, నెస్లే ఇండియా మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి.

ఫిబ్రవరిలో ఐఐపి 5.7 శాతం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాదిలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి)5.7 శాతానికి పెరిగిందని గణంకాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇంతక్రితం జనవరిలో 3.8 శాతంగా చోటు చేసుకుంది. 2023 ఇదే ఫిబ్రవరిలో 6 శాతం వృద్ధి నమోదయ్యింది. 2023 అక్టోబర్‌లో రికార్డ్ స్థాయిలో 11.9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 2023-24 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో పారిశ్రామికోత్పత్తి సూచీ 5.9 శాతానికి చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 5.6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది.

ఎఐతో వారానికి మూడు పని దినాలే

- బిల్‌గేట్స్ అంచనా



న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఎఐ)తో మనుషుల పనులు సులభతరం అవుతాయని మైక్రోసాఫ్ట్ అధిపతి బిల్‌గేట్స్ అన్నారు. పని గంటలు కూడా తగ్గుతాయన్నారు. అధునాతన టెక్నాలజీతో వారానికి మూడు పనిదినాల విధానం అందుబాటులోకి రావొచ్చన్నారు. మైక్రోసాఫ్ట్ ఎఐ ప్రాజెక్టులకు సారథ్యం వహిస్తున్న బిల్‌గేట్స్ ఎఐతో సమూల మార్పులు రానున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రపంచంలో ఎఐ కీలక మార్పులకు దారితీయనుందన్నారు. దశాబ్దాలుగా అనుసరిస్తున్న వారానికి ఐదు పని దినాల పద్ధతికి ఎఐతో స్వస్తి పలికే అవకాశం ఉందన్నారు. వారానికి మూడు రోజులు మాత్రమే పనిచేసే సమాజంలోకి మనం మారితే అది ఆమోదయోగ్యమేనని అన్నారు. ఇక మరో ఐదేళ్లలో ఎఐ మానవ మేథస్సును అధిగమిస్తుందని ట్విట్టర్ అధిపతి ఎలన్ మస్క్ అంచనా వేశారు. వచ్చే ఏడాది నుంచే మానవుడి కంటే ఎఐ తెలివిగా వ్యవహరించడం ప్రారంభిస్తుందని ట్వీట్ చేశారు. కాగా.. మస్క్ అభిప్రాయంతో మెటా చీఫ్ ఎఐ సైంటిస్ట్ యాన్ లికున్ విభేదించారు. ఎఐ మానవుల కంటే తెలివి మీరబోదని విశ్లేషించారు.

HDFC BANK
We understand your world

రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ ప్యారెల్(వెస్ట్), ముంబయి-400013 మరియు దీని మరొక ఆఫీసు: రిటైల్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్: హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కంజుర్‌మార్గ్ (ఈస్ట్), ముంబయి-400042.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయాపు సమాచారం మరియు బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ స్వభావం/సెక్యూరిటీలపై ఓవర్‌డ్రాఫ్ట్‌ల రూపంలో రుణ సౌకర్యం పొందిన సెక్యూరిటీల గురించి దిగువ విధంగా చూపబడినవి.

లోన్ అగ్రిమెంట్ ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దిగువ పేర్కొన్న రుణ ఖాతా నెంబర్లు డెలింక్వెంట్ స్థితిలో ఉన్నాయి. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ నుంచి అనేక నోటీసులు పంపడం జరిగింది, చివరిగా దిగువ చూపబడిన తేదీల్లో సేల్ నోటీసు పంపబడింది. దిగువ పేర్కొన్న రుణ ఖాతాలకు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఇకపై ఎలాంటి నోటీసు జారీ చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించనున్నారు.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీతలు అశ్రద్ధచేసి విఫలమయ్యారు కాబట్టి లోన్ అగ్రిమెంట్ ప్రకారం రుణగ్రహీత బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన సెక్యూరిటీలను తమకు ఉన్నహక్కులను సద్వినియోగం చేసుకొని **20 ఏప్రిల్, 2024** తేదిన లేదా ఆ తరువాత బకాయిలను రాబట్టుకునే క్రమంలో విక్రయించనున్నారు. రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా ఏ క్షణంలోనైనా బ్యాంక్ వారు తనఖాపెట్టినసెక్యూరిటీల విలువ స్టాక్ మార్కెట్ అనుగుణంగా తగ్గినట్టయితే ఒక క్యాలెండర్ ఒకరోజు (1)లోపు సదరు సెక్యూరిటీలను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా విక్రయించే అధికారం బ్యాంక్ వారికి ఉంటుందని తెలియజేయనైనది.

తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత కూడా బ్యాంక్‌కు రావాల్సిన బకాయి మొత్తం సరిపోక పోయినట్టయితే మిగతా మొత్తాన్ని రుణగ్రహీత/లు బ్యాంక్‌కు చెల్లించాల్సి ఉంటుంది.

క్ర సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీతల పేరు	9 ఏప్రిల్, 2024 నాటికి బకాయి మొత్తం	అమ్మకపు నోటీసు తేదీ
1	XXXX0376	ఎం బి రాజేష్ కుమార్	41,889.54	12-Apr-24
2	XXXX7641	చైతన్య భారతి వక్కలగడ్డ	1,81,404.33	12-Apr-24

తేది: 13-04-2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

కాశ్మీరీ మైగ్రెంట్లు ఇక ఫామ్ ఎం పూర్తి చేయనక్కరలేదు

జమ్మూ : జమ్మూ కాశ్మీర్‌లోని జమ్మూ, ఉధంపూర్ జిల్లాల నుండి వలస వచ్చిన కాశ్మీరీ మైగ్రెంట్లు ఇకపై లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి 'ఫామ్ ఎం' పూర్తి చేయాల్సిన అవసరం లేదు. నిర్వాసితుల కోసం ప్రస్తుతమున్న ఓటింగ్ పథకానికి మార్పులు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గతంలో ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కాశ్మీర్ లోయ నుండి వలస వచ్చినవారు ఓటు వేయాలంటే తప్పనిసరిగా ఈ ఫామ్‌ను పూర్తి చేయాల్సి వచ్చేది. గురువారం జారీ ప్రకటించిన కొత్త ఏర్పాటు ప్రకారం, వారు నమోదు చేసుకున్న లేదా నివసిస్తున్న మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ స్టేషన్లలో వారు ఓటు వేయాల్సి వుంటుంది. ఢిల్లీలో, జమ్మూ లోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నవారు ఫామ్ ఎంను పూర్తి చేసే ప్రక్రియను కూడా కమిషన్ సవరించింది. గతంలో గెజిటెడ్ అధికారులు ధ్రువీకరించాల్సి వచ్చేది కానీ ఇప్పుడు స్వీయ ధ్రువీకరణను అనుమతించింది.

సరిహద్దు వివాదం పరిష్కారంలో సానుకూల పురోగతి : చైనా

బీజింగ్ : సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవడంలో భారత్–చైనా గొప్ప సానుకూల ప్రగతిని సాధించాయని చైనా విదేశాంగ శాఖ సీనియర్ అధికారి మావో నింగ్ తెలిపారు. బీజింగ్‌లో మీడియా సమావేశంలో శుక్రవారం ఒక ప్రశ్నకు సమాధానంగా 'సరిహద్దు వివాదం పరిష్కారానికి దౌత్య, సైనిక మార్గాల్లో చైనా, భారతలు చర్చలు కొనసాగిస్తున్నాయి. గొప్ప పురోగతిని సాధించాయని మీకు చెప్పగలను' అని అన్నారు. భారత్– చైనాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు రెండు దేశాల ప్రయోజనాలకు ఉపయోగపడతాయని తాము నమ్ముతున్నట్లు చెప్పారు. భారత్–చైనాల మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు కేవలం ఈ రెండు దేశాలకు మాత్రమే కాదు, ఈ ప్రాంతానికి, యావత్ ప్రపంచానికి కూడా ముఖ్యమైనవని నమ్ముతున్నట్లు చెప్పారు.

అమెరికా, జపాన్, దక్షిణ కొరియా సంయుక్త నావికా విన్యాసాలు

సియోల్ : తూర్పు చైనా సముద్ర జలాల్లో అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలు సంయుక్తంగా మూడు రోజుల పాటు నావికా విన్యాసాలు నిర్వహించాయి. అమెరికాకు చెందిన యుఎస్ఎస్ థియోడర్ రూజ్‌వెల్ట్ నేతృత్వంలో అమెరికా విమాన వాహక నౌకా బృందం ఈ విన్యాసాల్లో పాల్గొంది. మరోవైపు వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్, ఫిలిప్పీన్స్ నేతలతో మంతనాలు జరిపారు. ఈ ప్రాంతంలో చైనాను దెబ్బతీయడమే ఈ సంయుక్త సైనిక విన్యాసాల లక్ష్యం. ఏప్రిల్ 10 నుండి 12వరకు జరిగిన ఈ విన్యాసాల్లో దక్షిణ కొరియాకు చెందిన గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్, జపాన్ యుద్ధ నౌకలు పాల్గొన్నాయి. అమెరికన్ కమాండర్ రియర్ అడ్మిరల్ క్రిస్టోఫర్ అలెగ్జాండర్ ఈ విన్యాసాలపై మాట్లాడుతూ, సముద్ర గర్భంలో యుద్ధ విన్యాసాలను మూడు దేశాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. కమ్యూనికేషన్, డేటా షేరింగ్‌పై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు.

అమెరికా రక్షణ కంపెనీలపై చైనా ఆంక్షలు

బీజింగ్ : తైవాన్‌కు ఆయుధాల అమ్మకంలో ప్రమేయమున్నందుకు గాను అమెరికాకు చెందిన రెండు రక్షణ కంపెనీలపై చైనా ఆంక్షలు విధించింది. జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్, జనరల్ డైనమిక్స్ ల్యాండ్ సిస్టమ్స్ చైనాలో గల ఆస్తులను స్తంభింపజేసింది. కంపెనీల యాజమాన్యాలు దేశంలోకి ప్రవేశించడంపై నిషేధం విధించింది. జనరల్ డైనమిక్స్ కంపెనీ చైనాలో ఆరు గల్ఫ్‌స్ట్రీమ్, జెట్ ఏవియేషన్ సర్వీసులు నిర్వహిస్తోంది. ఈ రంగంలో తన సొంత ఉనికిని నిర్మించుకునేందుకు కంపెనీ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ విదేశీ ఏరోస్పేస్ సాంకేతికతపై బాగా ఆధారపడాల్సివుంటుంది. తైవాన్‌లో కాలం చెల్లిన సాయుధ ట్యాంక్ స్థానంలో అబ్రామ్స్ ట్యాంకు కొనుగోలు చేసేందుకు ఈ కంపెనీ తైవాన్‌కు సాయమందించింది. జనరల్ అటామిక్ అమెరికా మిలటరీ ఉపయోగించే ప్రిడేటర్, రీపర్ డ్రోన్లను ఉత్పత్తి చేస్తుంది. తైవాన్‌కు ఆయుధ సరఫరాల్లో ఈ కంపెనీ పాత్ర గురించి వివరాలను చైనా వెల్లడించలేదు. జాతీయ ఆంక్షలు విధించే అవకాశం వుందని చైనా చాలా కాలం క్రితమే హెచ్చరించింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాల అమ్మకాలు ఒకే చైనా సూత్రాన్ని ఉల్లంఘిస్తున్నాయని, చైనా–అమెరికా సంయుక్త డిక్లరేషన్ నిబంధనలను నీరు గారుస్తున్నాయని, చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

నిరుద్యోగ సమస్యే కీలకం

- ఎన్నికల్లో ఇదే ప్రధానాంశం
- 'సిఎస్‌డిఎస్–లోక్‌నీతి' సర్వేలో వెల్లడి
- గత ఐదేళ్లలో అవినీతి పెరిగిపోయిందన్న 55 శాతం మంది
- లోక్‌సభ ఎన్నికలు మోడీ సర్కారుకు కష్టమే
- రాజకీయ విశ్లేషకుల అంచనా



న్యూఢిల్లీ : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోని నిరుద్యోగుల నుంచి బిజెపికి గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కారు కేంద్రంలో ఏర్పడింది. పదేళ్లు పాలించినా మోడీ మాత్రం ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఫలితంగా దేశంలో ఏటా నిరుద్యోగం తారా స్థాయికి చేరింది. ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) వంటి అంతర్జాతీయ నివేదికలు ఇదే విషయాన్ని వెల్లడించాయి. సిఎస్‌డిఎస్–లోక్‌నీతి నిర్వహించిన సర్వేలోనూ నిరుద్యోగం అనే అంశమే కీలకమని తేలింది. ఈ సమస్యనే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికార బిజెపిని ఉక్కిరిబిక్కిరి చేయనున్నట్టు తెలుస్తున్నది. లోక్‌సభ ఎన్నికలకు నిరుద్యోగంతో పాటు ధరల పెరుగుదల, అభివృద్ధి అంశాలు కూడా పని చేయనున్నట్టు ప్రజల అభిప్రాయాలను బట్టి ఈ సర్వే వివరించింది. వీటిలో నిరుద్యోగం, ధరల పెరుగుదల కమలం పార్టీకి తలనొప్పులు తెచ్చిపెట్టగలవని విశ్లేషకులు చెప్తున్నారు. దేశంలో నిరుద్యోగ ఎపిసోడ్ తీవ్రమైంది. ఇది భారతదేశంలోని గణనీయమైన యువ జనాభాను ప్రభావితం చేస్తుందని ఇటీవల ఐఎల్‌ఓ నివేదిక వివరించిన విషయం విదితమే. 2022లో మొత్తం నిరుద్యోగ జనాభాలో యువత వాటా 82.9 శాతం అని కూడా పేర్కొన్నది. గత ఐదేళ్లతో పోలిస్తే ఉద్యోగాలు పొందడం చాలా కష్టంగా మారిందని దాదాపు ఐదింట మూడొంతుల మంది భావిస్తున్నారని అధ్యయనం కనుగొన్నది. కేవలం 12 శాతం మంది ఉద్యోగాలు పొందడం సులభమని చెప్పారు. గ్రామీణ ప్రజలు నిరుద్యోగం, ధరల పెరుగుదల గురించి ప్రస్తావించే అవకాశం ఎక్కువగా ఉన్నదని వివరించింది.

ఇక దేశంలో అభివృద్ధి విషయంలో మోడీ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ.. ప్రజల్లో ఆ భావన కనిపించటం లేదు. గత ఐదేళ్లలో 'ధనవంతుల కోసమే' అభివృద్ధి జరిగిందని 32 శాతం మంది ఓటర్లు భావిస్తున్నారని ప్రీ–పోల్ సర్వేలో తేలినట్టు సర్వే నివేదిక పేర్కొన్నది. కేవలం 8 శాతం మంది మాత్రమే దేశంలో అభివృద్ధిని, అయోధ్యలోని రామ మందిరాన్ని తమ స్వంత ప్రధాన అంశాలుగా చెప్పారని నివేదిక పేర్కొన్నది.

అవినీతి పెరిగిపోయింది

గత ఐదేళ్ల మోడీ పాలనలో అవినీతి పెరిగిపోయిందనే భావన మెజారిటీ ఓటర్లలో కనిపిస్తున్నది. ఈ సర్వేలో 55 శాతం మంది ఇదే అభిప్రాయాన్ని తెలిపినట్టు అధ్యయనం వివరించింది. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీపై రైతుల నిరసనలు వంటి అంశాలు ఈ సర్వేలో ప్రతిధ్వనించటం గమనార్హం. మొత్తమ్మీద, రాబోయే లోక్‌సభ ఎన్నికలు బిజెపి ఊహించుకున్నట్టుగా అంత సులువేమీ కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నిరుద్యోగులు, యువత, మైనారిటీలు, రైతులు, మహిళలు, దళితులు.. ఇలా ప్రతి ఒక్క వర్గమూ మోడీ సర్కారుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నదని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఒక నిశ్శబ్ద విప్లవం కానున్నదని వారు అంచనా వేస్తున్నారు.

కార్మికోద్యమ నేత నీలిమ మైత్రా కన్నుమూత

- సిఐటియు సంతాపం



నీలిమా మైత్రా (ఫైల్‌ఫోటో)

న్యూఢిల్లీ, అమరావతి బ్యూరో : కార్మికోద్యమ నేత, వర్కింగ్ వుమెన్, స్కీమ్ వర్కర్లు ముఖ్యంగా అంగన్‌వాడీ ఉద్యమ నిర్వాహకురాలు నీలిమ మైత్రా కోల్‌కతాలోని నర్సింగ్‌హోంలో శుక్రవారం కన్నుమూశారు. దీర్ఘకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆమె వయస్సు 92సంవత్సరాలు. ఆమెది ఆరు దశాబ్దాలకు పైగా సాగిన రాజకీయ జీవితం యువతగా వున్న సమయంలో ఉత్తర కోల్‌కతాలో మహిళా సంఘంలో పనిచేయడంతో మొదలైంది. ఆ తర్వాత రాష్ట్రంలో వామపక్ష ఉద్యమంలో ఆమె చురుగ్గా పాల్గొన్నారు. తనపై జరిగిన అన్ని రకాల దాడులను దీటుగా ఎదుర్కొన్నారు. పాలక పక్షం, రాజకీయ గూండాలు సాగించిన అర్ధ ఫాసిస్టు దాడులను కూడా ఎదుర్కొన్నారు. తదనంతరం ఆమె అంగన్‌వాడీ వర్కర్లను, హెల్పర్లను సంఘటితం చేయనారంభించారు. ఆ యూనియన్‌ను పశ్చిమ బెంగాల్‌లోనే సిఐటియుకు అనుబంధంగా గల అతిపెద్ద యూనియన్లలో ఒకటిగా రూపొందించడంలో ఆమె పాత్ర ఎనలేనిది. జాతీయ స్థాయిలో కూడా అంగన్‌వాడీలు, హెల్పర్లను సంఘటితం చేయడానికి ఆమె పాటుపడ్డారు. 1991లో అఖిల భారత అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమాఖ్య (ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్) ఏర్పాటులో చాలా కీలకంగా వ్యవహరించారు. ఆ సమాఖ్యకు ఆమె వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1998లో అధ్యక్షురాలయ్యారు. 2019 వరకు ఆమె ఆ పదవిలో కొనసాగారు. దేశంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘాల్లో అతిపెద్ద సంఘంగా ఎఐఎఫ్‌ఎడబ్ల్యుహెచ్‌ను అభివృద్ధిపరచడానికి ఆమె దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పర్యటించారు.

వయసు ఎంతలా మీదపడినా ఆమె చివరి వరకు చురుగ్గానే పనిచేశారు. చనిపోవడానికి కొన్ని వారాలు ముందు వరకు ఆమె యూనియన్ కార్యాలయానికి వస్తూ క్రియాశీలంగా కార్యకలాపాల్లో పాల్గొన్నారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, దేశంలో బీమా ఉద్యోగుల ఉద్యమ వ్యవస్థాపక నేతల్లో ఒకరైన సునీల్ మైత్రాను ఆమె వివాహం చేసుకున్నారు. వారి కుమారులు కూడా కార్మికోద్యమంలోని వారి వారి రంగాల్లో క్రియాశీలంగా పనిచేస్తున్నారు.

సిఐటియు సంతాపం

ప్రముఖ కార్మిక నేత, మహిళా ఉద్యమాలను అగ్ర భాగాన వుంటూ సమర్ధవంతంగా నడిపించిన కార్యదక్షురాలు నీలిమ మైత్ర మృతికి సిఐటియు తీవ్రంగా సంతాపాన్ని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసింది. ఉద్యమానికి ఆమె చేసిన విశేష సేవలకు గానూ ఘనంగా నివాళు లర్పించింది. ఆమె మృతితో దేశంలో కార్మికోద్యమం ముఖ్యంగా వర్కింగ్ వుమెన్ ఉద్యమం కోలుకోలేని నష్టాన్ని ఎదుర్కొంటుందని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ప్రకటనలో పేర్కొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ సంతాపం

నీలిమ మైత్రా మృతిపట్ల ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం ప్రకటించింది. ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 1990ల మధ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల ఉద్యమాన్ని నిర్మించడంలో ఆమె కీలకపాత్ర పోషించారని తెలిపారు. క్యాడర్ పట్ల ఎంతో ఆప్యాయతతో ఉండి, వారి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారని పేర్కొన్నారు. మైత్రా మృతిపట్ల యూనియన్ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి లలితమ్మ, పి రోజా మరో ప్రకటనలో సంతాపం తెలిపారు.

జమ్ముకాశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదా : ప్రధాని మోడీ

ఉదంపూర్ : జమ్ముకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎంతో సమయం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లోని ఉధంపూర్ పట్టణంలో జరిగిన బిజెపి ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడారు. జమ్ముకాశ్మీర్‌కు ఎప్పుడు రాష్ట్రహోదా ప్రకటిస్తారో, ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారనే విషయాన్ని మాత్రం మోడీ స్పష్టం చేయలేదు. జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలను 'మొఘల్ మనస్తత్వం' ఉన్న పార్టీలని వ్యాఖ్యానించారు. ఉధంపూర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ పోటీ చేస్తున్నారు.

రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం

భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని అన్నారు. శుక్రవారం రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎన్నికల ప్రచారంలో మోడీ పాల్గొన్నారు. అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎస్‌సిలు, ఎస్‌టిలపై వివక్ష చూపిందని, ఎమర్జెన్సీ విధించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూసిందని మోడీ ఆరోపించారు. ప్రస్తుతం కూడా కాంగ్రెస్ దేశవ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తోందని అన్నారు. బార్మర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపి తరుపున కేంద్ర సహాయ మంత్రి కైలాష్ చౌదరి బరిలో ఉన్నారు.

కార్పొరేట్, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా

పోరాటాలు ఉధృతం

ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శులు విజూ కృష్ణన్, బి వెంకట్

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ప్రపంచ వ్యాప్తంగా కార్పొరేట్, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శులు విజూ కృష్ణన్, బి వెంకట్ పిలుపునిచ్చారు. ఈ నెల 10న సెనెగల్ రాజధాని సాలెదాకర్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ వ్యవసాయాధారిత శ్రామిక యూనియన్ ఐదో మహాసభకు 85 దేశాల నుండి 125 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహాసభలో భారత్ నుండి రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధుల బృందం పాల్గొంది. యూనియన్ అంతర్జాతీయ కార్యదర్శి జనరల్ జూలియన్ హక్ నివేదికను ప్రవేశపెట్టారు. భారత్‌లో సాగిన చారిత్రాత్మక రైతాంగ పోరాటం ప్రపంచాన్నంతటినీ ఆకర్షించిందన్నారు. ఆహార భద్రత ప్రత్యామ్నాయ విధానాలకు భారీ సమీకరణగా ఈ ఉద్యమం సాగిందన్నారు. ఎఫ్ఎస్ఎమ్, డబ్ల్యుఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి పంపిస్ క్రీట్సిస్ తమ సందేశాన్ని అందించారు. ఈ మహాసభకు టియుఐ అధ్యక్షులు అలియు ఎన్‌డిఎ (సెనెగల్), విజూ కృష్ణన్ (ఇండియా), మొహ్మద్ యలియా (పాలస్తీనా) సహిద్ అబూబకర్ (ఈజిప్ట్), డు టీన్ డంగ్ (వియత్నాం) అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇండియా నుండి ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం



మహాసభలో మాట్లాడుతున్న బి వెంకట్, విజూ కృష్ణన్

జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడారు. ప్రపంచంలో లాగే తమ దేశంలో కూడా పాలకవర్గాల దన్నుతో కార్పొరేట్లు వ్యవసాయ రంగాన్ని తన గుప్పెట్లోకి లాక్కుంటున్నారని తెలిపారు. ఫలితంగా దేశంలో పేద ప్రజానీకానికి ఆహార భద్రత కొరవడుతుందన్నారు. శ్రమించి పండించిన రైతాంగానికి గిట్టుబాటు ధర హామీ లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనాలు నానాటికి తగ్గిపోతున్నాయన్నారు. దీనిపై దోపిడీ వ్యతిరేక శక్తుల పోరాటాలు దేశవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఇందుకు సంవత్సరం పైగా సాగిన చారిత్రాత్మక రైతు పోరాటం తార్కాణమన్నారు. ఇండియా ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలస్తీనాకు భారత్ ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. దశాబ్దాలుగా భారత్ ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచంలోనూ, తమ దేశంలోనూ కొన్ని శక్తులు ఇజ్రాయిల్, అమెరికాకు తొత్తుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మిక సంఘాలు విడివిడిగా స్వతంత్రంగా పనిచేస్తూనే, పరోపక్క ఐక్య పోరాటాలు సాగిస్తున్నాయన్నారు. ఫలితంగా ఈ సంఘాల్లో మూడు కోట్ల మందికిపైగా సభ్యులుగా చేరారని తెలిపారు. దేశంలో పోరాడే ప్రజల ఐక్యతను దెబ్బతీయడం కోసం దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. తమ దేశపు రాజ్యాంగం, లౌకికవాదాన్ని కాపాడుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న పోరాటాలకు భారతీయులు అండగా నిలుస్తున్నారని, రాబోయే కాలంలోనూ ఆ సంఘీభావ పోరాటాన్ని విస్తృతం చేస్తామని అన్నారు. ఈ మహాసభలో అఖిల భారత కిసాన్ సభ (అజయ్ భవన్) నేత రావుల వెంకయ్య, బికెఎంయు నేతలు విజయేంద్ర సింగ్ నిర్మల్, గుల్జార్ సింగ్ గోరియ ఎఐఎడబ్ల్యుయు నేత విక్రమ్ సింగ్ తదితరులతో కూడిన భారత బృందం పాల్గొంది.

సిబిఐ కస్టడీకి కవిత

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మూడు రోజుల పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీకి అనుమతినిస్తూ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు వెలువరించింది. ఈ నెల 14 వరకు సిబిఐ కస్టడీకి అప్పగించిన కోర్టు, 15న ఉదయం 10 గంటలకు తిరిగి కవితను కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. కవిత విచారణకు సహకరించనందున ఆమె నుంచి కీలక సమాధానాలు రాబట్టేందుకు ఐదు రోజుల సిబిఐ కస్టడీకి ఇవ్వాలని కోరగా... మూడు రోజుల కస్టడీకి అనుమతినిస్తున్నట్లు స్పష్టం చేసింది. సిబిఐ కస్టడీలో ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి ఏడు గంటల వరకు కుటుంబ సభ్యులను కలిసేందుకు కోర్టు అనుమతినిచ్చింది. అనంతరం కవితను ఢిల్లీలోని సిబిఐ ప్రధాన కార్యాలయానికి తరలించారు.

జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైల్లో ఉన్న కవితను గురువారం మధ్యాహ్నం 12:15 నిమిషాలకు సిబిఐ అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు కవితను రౌస్ ఎవెన్యూ సిబిఐ స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సిబిఐ తరపు సీనియర్ న్యాయవాది పంకజ్ కుమార్ వాదనలు వినిపిస్తూ... ఆప్ నేతలకు రూ.100 కోట్లను సమకూర్చడంతోపాటు... తమకు అనువుగా లిక్కర్ పాలసీని రూపొందించుకోవడంలో కవిత కీలక పాత్ర పోషించారన్నారు. తీహార్ జైల్లో కవితను ఈ నెల 6న సిబిఐ విచారించడం, సిబిఐ కవితను అరెస్ట్ చేయడంపై ఆమె తరపు న్యాయవాదులు విక్రమ్ చౌదరి వర్చువల్ మోడ్‌లో నితీష్ రాణా, మోహిత్ రావు కోర్టు హాల్‌లో అభ్యంతరం తెలిపారు. సిబిఐ రిమాండ్‌పై విచారణకు ముందు... కవిత విచారణ, అరెస్ట్‌పై తాము దాఖలు చేసిన రెండు పిటిషన్లపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. ఇందుకు అనుమతించిన స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా మధ్యాహ్నం 2 గంటలకు విచారణను వాయిదా వేశారు. అనంతరం 2 గంటలకు విచారణ ప్రారంభం కాగా, ప్రతివాది అయిన కవిత, ఆమె తరపు న్యాయవాదులైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సిబిఐ అక్రమంగా వ్యవహరించిందని విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. మరోవైపు సిబిఐ రిమాండ్ పై కూడా విచారణ ముగించిన స్పెషల్ జడ్జ్ తీర్పు రిజర్వ్ చేశారు. సాయంత్రం 4:10 నిమిషాలకు కవితను సిబిఐ కస్టడీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.

కేసే తప్పైతే... చెప్పేది ఏముంది : కవిత

లిక్కర్ కేసునే తప్పు అయితే... ఇంకా సిబిఐ గురించి పై చెప్పేది ఏముందని కవిత అన్నారు. కోర్టు హాల్ నుంచి బయటకు వస్తోన్న టైంలో ఆమె మీడియాతో ప్రశ్నలకు స్పందించారు. 'సిబిఐ మళ్లీ అవే ప్రశ్నలు అడుగుతుంది. కొత్తగా చెప్పేది ఏమీ లేదు. సిబిఐది వృథా ప్రయాస. సిబిఐ చేస్తోంది తప్పు.' అని అన్నారు.

నస్రత్ శరణార్థి శిబిరం, వెస్ట్ బ్యాంక్‌పై

ఇజ్రాయిల్ బాంబు దాడులు

- 31మంది మృతి

గాజా : గాజా శరణార్థుల శిబిరంపై ఇజ్రాయిల్ బాంబు దాడులకు పాల్పడింది. వెస్ట్ బ్యాంక్‌లోని పట్టణాలపైనా దాడులు జరిపింది. సెంట్రల్ గాజాలోని నస్రత్ శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం బాంబులు, శతఘ్నులతో విరుచుకుపడింది. గాజా నగరంలోని దరాజ్ ప్రాంతంలో గల ఇంటిపై జరిగిన దాడిలో మొత్తంగా 29మంది మరణించారని వార్తలందాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని టుబస్ ప్రాంతంలో జరిపిన దాడిలో ఇద్దరు పాలస్తీనియన్లు మరణించారు.

ఖాన్ యూనిస్‌లో పెను విధ్వంసం : డబ్ల్యుహెచ్‌ఒ

ఖాన్ యూనిస్ నగరం నుండి ఇజ్రాయిల్ బలగాలు వైదొలగిన నేపథ్యంలో అక్కడకు తిరిగి ప్రజలు వెళ్తుండడంతో చోటు చేసుకున్న విధ్వంసం తీరు తెన్నులు బయటి ప్రపంచానికి తెలుస్తున్నాయి. ఏ ఒక్కరూ ఊహించని రీతిలో అక్కడ పెను విధ్వంసం చోటుచేసుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. గాజాలో కరువు నెలకొందని ఐక్యరాజ్య సమితి ఇప్పటికి చాలా కాలం నుండి హెచ్చరిస్తూనే వస్తోంది. ఉత్తర గాజా క్షామం బారిన పడిందన్నది



ఇజ్రాయిల్ దాడిలో మరణించిన వ్యక్తిని తీసుకెళ్తున్న పాలస్తీనీయులు

వాస్తవమేనని యుఎస్ ఎయిడ్ చీఫ్ సమంతా పవర్ ప్రకటించారు. గాజా ఆకలి కేకలు గురించి బహిరంగంగా వెల్లడించిన మొదటి అమెరికా అధికారి ఆమె. ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందజేస్తున్నందుకు జర్మనీపై ఐదుగురు పాలస్తీనియన్లు కేసు దాఖలు చేశారని పాలస్తీనియన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్‌జిఒ తెలిపింది. జర్మనీ ప్రభుత్వం జారీ చేసిన ఎగుమతి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని వారు ఆ ఫిర్యాదులో కోరారు.

పర్యాటకుల పెంపునకు భారత్‌లో రోడ్ షోలు !

- మాల్దీవుల పర్యాటక సంస్థ ఆలోచన

న్యూఢిల్లీ : భారత్, మాల్దీవుల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో మాల్దీవుల్లో పర్యటించే భారత పర్యాటకుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఈ తరుణంలో పరిస్థితులను చక్కదిద్దేందుకు మాల్దీవులకు చెందిన పర్యాటక సంస్థ ముందుకొచ్చింది. భారత పర్యాటకులను ఆకర్షించేందుకు భారతదేశ నగరాల వ్యాప్తంగా రోడ్ షోలను నిర్వహించనున్నట్లు మాల్దీవులకు చెందిన ప్రధాన పర్యాటక సంస్థ ప్రకటించింది. లక్షదీవుల్లో పర్యటిస్తూ ప్రధాని మోడీ మాల్దీవులతో లక్షద్వీప్‌ను పోల్చారు. అక్కడకువెళ్ళే పర్యాటకులు ఈ ప్రాంతాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఆ వెంటనే మాల్దీవులు అధ్యక్షుడు, మంత్రులు, పలువురు ఉన్నతాధికారులు మోడీపై పలు వ్యాఖ్యలు చేశారు. దీంతో మాల్దీవులను పూర్తిగా బహిష్కరించే కార్యక్రమం సాగింది. ఈ నేపథ్యంలో మాల్దీవ్స్ అసోసియేషన్ ఆఫ్ ట్రావెల్ ఏజెంట్స్ అంట్ టూర్ ఆపరేటర్స్ (ఎంఎటిఎటిఒ) ఈ నెల 8న మాలెలో భారత హై కమిషనర్‌తో చర్చలు జరిపింది. రాబోయే మాసాల్లో మాల్దీవులకు మీడియా ట్రిప్‌లకు కూడా అవకాశం కల్పించనున్నట్లు తెలిపింది. భారత్‌వ్యాప్తంగా ప్రముఖ పర్యాటక సంస్థలతో, పరిశ్రమలతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ చొప్పాల గురునాథం (అప్లికెంట్) & శ్రీ చొప్పాల అజయ్,** తండ్రి : చొప్పాల గురునాథం (హామీదారు), డి.నెం. 5–136, సైకిల్ షాపు సెంటర్, అంతర్వేది, రాజోలు, సఖినేటిపల్లి, సఖినేటిపల్లి మండలం, తూర్పు గోదావరి వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 31,90,002.72/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష తొంభై వేల రెండు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 05-05-2023** న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేది. 10-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 31,90,002.72/-** (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష తొంభై వేల రెండు రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్–ఎ : ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, కంచికచర్ల గ్రామం & గ్రామ పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 503/1 వద్ద 371.388 చ॥గ॥ల వస్తీర్ణంలోని ఆస్తి నందు గల అవిభక్త మరియు పేర్కొనబడని వాటా.
ఐటమ్ నెం. 1 : తూర్పు : 2వ ఐటమ్ ఆస్తి – 95.6 అ॥, **దక్షిణం :** రాజ వీధి – 33.00 అ॥, **పడమర :** పుల్లగూర తిరుపతమ్మ గారి ఆస్తి – 95.6 అ॥, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య గారి ఆస్తి – 37.00 అ॥.
ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, కంచికచర్ల గ్రామం & గ్రామ పంచాయితీ ఏరియా వద్ద గల ఆల్ఫా టవర్స్ అపార్ట్‌మెంట్స్ నందు రెండవ అంతస్తులో కామన్ ఏరియాతో కలిపి ప్లింత్ ఏరియా 1050 చ॥అ॥ల విస్తీర్ణంతో ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్–3 (203)కి చెందిన నివాస ఫ్లాట్.
ఐటమ్ నెం. 2 : తూర్పు : బుడ్డి ప్రకాశరావు, పుల్లగూర నాగేశ్వరరావు తదితరులకు చెందిన ఆస్తి – 9.6 అ॥, **దక్షిణం :** రాజ వీధి – 31.6 అ॥, **పడమర :** 1వ ఐటమ్ ఆస్తి – 86.0 అ॥, **ఉత్తరం :** పుల్లగూర లక్ష్మయ్య తదితరుల ఆస్తి – 30.6 అ॥.
షెడ్యూల్ – బి : ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, కంచికచర్ల గ్రామం & గ్రామ పంచాయితీ ఏరియా వద్ద గల ఆల్ఫా టవర్స్ అపార్ట్‌మెంట్స్ నందు రెండవ అంతస్తులో కామన్ ఏరియాతో కలిపి ప్లింత్ ఏరియా 1050 చ॥అ॥ల విస్తీర్ణంతో ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్–3 (203)కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 202, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 10-04-2024 — **అధీకృత అధికారి,**
స్థలం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కంచికచర్ల బ్రాంచి : కంచికచర్ల, NTR జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంచికచర్ల బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారము లతో **ఋణగ్రహీత : 1) శ్రీ బండ్ల వెంకట నరసయ్య,** తండ్రి : కోటేశ్వరరావు, డి.నెం. 3–62/ఎ, గొట్టిముక్కల గ్రామం, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా – 521180, ఎపి. **2) శ్రీమతి బండ్ల లక్ష్మి ప్రసన్న,** భర్త : వెంకట నరసయ్య బండ్ల, డి.నెం. 3–62/ఎ, గొట్టిముక్కల గ్రామం, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా – 521180, ఎపి. **3) శ్రీ శ్రీనివాసరావు ఆలోకం (హౌసింగ్‌లోన్ కో–అబ్లిగెంట్)** తండ్రి : దశరధరామయ్య, డి.నెం. 4–44, మెయిన్ రోడ్డు, గొట్టిముక్కల గ్రామం, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా, ఎపి. – 521180 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 24,04,223.64/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల నాలుగు వేల రెండు వందల ఇరవై మూడు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే)** + ది. 26-11-2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఇతర ఖర్చులు, నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 02-12-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 06-04-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 24,04,223.64/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల నాలుగు వేల రెండు వందల ఇరవై మూడు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటిసు జారిచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

కంచికచర్ల మండలం, గొట్టిముక్కల గ్రామం, నరసింహపాలెం రోడ్డు, వాటర్ ట్యాంక్ ఎదురుగా, డోర్ నెం. 2–129, ఆర్.ఎస్.నెం. 78/2 వద్ద 145.20 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస ఇల్లు అందలి గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** అలోకం కృష్ణారావు గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.

తేది : 06-04-2024 — **సం/– అధీకృత అధికారి,**
స్థలం : కంచికచర్ల — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

అమ్మకం నోటీసు

రూల్ 8 (6) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002

టూ,
1) శ్రీ దినకర్ మల్లాప్రగడ (ఋణగ్రహీత), 2) శ్రీమతి మల్లాప్రగడ శివ దుర్గా భవానీ (సహా ఋణగ్రహీత), చిరునామా : ఫ్లాట్ నెం. ఎస్–1, రెండవ అంతస్తు, ఓం సాయి రెసిడెన్సీ, నేతాజీనగర్, గొల్లపూడి, విజయవాడ.
మీ లోని 1వ & 2వ వారు ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి హౌసింగ్ లోన్ పొందినారు. మీలోని నెం. 1వ వారు సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. **ది. 29-10-2023 నాటికి ఎన్.పి.ఎ.** అనగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. కావున నిబంధనలు అనుసరించి **ది. 01-11-2023 తేదీన డిమాండు నోటీసు** జారీచేయడమైనది.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు :

కృష్ణా జిల్లా, విజయవాడ, ఇబ్రహీంపట్నం మండలం, గొల్లపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం. 561 వద్ద మొత్తం విస్తీర్ణం 159 చ॥గ॥లలో అవిభక్త వాటా 15 చ॥గ॥లలో ప్లింత్ ఏరియా 500 చ॥అ॥లు, కామన్ ఏరియా 150 చ॥గ॥లు మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 30 చ॥అ॥లతో ఓం సాయి రెసిడెన్సీ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్–1కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 29, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 20, **దక్షిణం :** ఇతరులకు చెందిన ఆస్తి.

సదరు మొత్తం బ్యాంక్‌కు చెల్లించడంలో విఫలమైనారు. కావున బ్యాంక్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) రూల్ 8 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూలు 2002 ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగినది.

బ్యాంక్ వారు దిగువ ఆస్తిని అమ్మి తమకు రావలసిన మొత్తం **ది. 01-11-2023 నాటికి రూ. 23,34,521/-** మరియు సదరు మొత్తముపై వడ్డీ, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా రాబట్టుకొనెదరు. స్వాధీనత నోటీసును రిజిస్టర్ పోస్టు ద్వారా ఋణగ్రహీతల చివరి చిరునామాకు పంపడం జరిగినది. నోటీసు ధృవీకరించబడలేదు. కావున ఈ పత్రిక ప్రకటన ప్రచురించబడుతుంది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8 (6) క్రింది ఇదే చివరి నోటీసుగా పరిగణించబడుతుంది. ఈ నోటీసు తేది నుండి 30 రోజుల వ్యవధిలో మొత్తం బకాయిని చెల్లించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో విఫలమైనచో, దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క నిబంధనల ప్రకారం బకాయిని తిరిగి రాబట్టుకొనుటకు వేలం తేదిని నిర్ణయించడం, వేలం నోటీసును ప్రచురించడం మరియు స్థిరమైన సురక్షిత ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

తేది : 12-04-2024 — **సం/– అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ — **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**